


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 19 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 59

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం బహుళ పక్షం అమావాస్య తె.6.23, జ్యేష్ఠ రా.10.51, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.32 నుంచి 9.16 వరకు తిరిగి మ.12.12 నుంచి 12.56 వరకు

## వీబీ జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ
# ఆమోదం


6 లో

'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొస్తున్న 'వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్' బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనల మధ్యే వీబీ జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం లభించింది. ఆమోద సమయంలో వెల్‌లోకి వచ్చిన విపక్ష సభ్యులు బిల్లు ప్రతులు చించి విసిరేశారు. బిల్లు ఆమోదం తర్వాత సభ శుక్రవారానికి వాయిదా పడింది.

- ఉపాధి పేరును మార్చటం తగదు
- ప్రతులను చించేసిన విపక్షాలు
- ఆమోద సమయంలో వెల్‌లోకి వచ్చి గందరగోళం
- ఉపాధి హామీ పథకంలో అనేక లోపాలు సరిదిద్దామన్న సర్కారు
- మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని విపక్షం ప్రతిన

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

- వరుసగా నాలుగో రోజూ నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్
- ఐటీ షేర్లు లాభపడినా ఇతర రంగాల షేర్లకు నిరాశ
- అమెరికా ఎఫ్‌డీఏ దెబ్బతో కుప్పకూలిన సన్ ఫార్మా షేరు
- అంతర్జాతీయ పరిణామాలపై మదుపరుల దృష్టి


5 లో

## భారత్ ఆర్థికంగా
# పురోగమిస్తోంది

- ఒమన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం
- భారత్ - ఒమన్ వ్యాపార సదస్సులో ప్రధాని మోడీ
- ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో సరదాగా గడిపిన ప్రధాని
- ప్రధానికి ఒమెన్ అత్యున్నత పురస్కారం


6 లో

ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇది దేశ ప్రజలకు,భవిష్యత్తుకు పెద్ద సానుకూల సంకేతం అని ఆయన అన్నారు. ఒమన్ పర్యటనలో భారతీయ విద్యార్థులకు ప్రసంగిస్తున్న సందర్భంలో మోడీ ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు. మస్కట్‌లోని మైత్రి పర్వ్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విభిన్న సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో కూడా, భారత్ ఈ వేగవంతమైన అభివృద్ధిని సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న మైత్రి సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని కూడా ఆయన తెలిపారు.

## విద్యుత్ రంగం కీలకంగా మారింది

- ఎన్డీఏ 11 ఏళ్లుగా విద్యుత్ కోసం ప్రత్యేక చొరవ చూపుతుంది
- పలు రాష్ట్రాల్లో విద్యుత్ సంక్షోభంలో కూరుకుపోయింది
- పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ పునరాలోచించాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

విద్యుత్ రంగం చాలా కీలకంగా మారిందని, మనిషి మనుగడకు, వ్యవస్థల మనుగడకు విద్యుత్ చాలా కీలకమైనది. విద్యుత్ ఓ ప్రాథమిక అవసరంగా మారిందనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ రంగానికి తగ్గట్లుగానే డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది.


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# అద్భుత ఫలితాలు

- ఇవి మా రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు
- విపక్షాలు ఇకనైనా అహంకారం తగ్గించుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌దే పైచేయి అని వ్యాఖ్య
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు, స్పీకర్ నిర్ణయంపై తాము స్పందించమని వెల్లడి


2 లో

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఈ ఫలితాలు మా రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ రెండు కూటమిగా కలిసి పోటీ చేశాయని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని, పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఆర్‌బీఐ గవర్నర్ భేటీ

### ప్రభుత్వ ఆర్థిక విధానాలను ప్రశంసించిన సంజయ్ మల్హోత్రా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆర్‌బీఐ బోర్డ్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా ఆయన కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు.


7 లో

## ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట


2 లో

### రూ. 15,000 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానిదేనని స్పష్టీకరణ

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా సాగుతున్న భూ వివాదానికి తెరదించుతూ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది.

## అంతా ఇంతే!




సారు ఇన్నాళ్లకు వాస్తవం తెలుసుకున్నారు !

## ప్రజా సమస్యలను
# పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలు
- నూతన సర్పంచ్, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు
- కలిసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించడం శుభపరిణామమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులకు నా పక్షాన, ముఖ్యమంత్రి పక్షాన , పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు.


2 లో

## నేడు సీఈసీ
# రాష్ట్రానికి రాక

- 20న శ్రీశైలం వెళ్లనున్న జ్ఞానేష్ కుమార్
- పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం సందర్శన
- 21న రవీంద్రభారతిలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్లతో సమావేశం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేడు డిసెంబర్ 19న హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు.


7 లో

## ఓబీసీలకు న్యాయం
# చేయాలి

- ఓబీసీ విద్యార్థుల రూ.5 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.27,500 ఫీజు
- అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.55,000 ఫీజు
- ఇది సామాజిక, ఆర్థిక ప్రతికూలత రెండింటికీ నిశ్చయాత్మక చర్యను తెలియజేస్తుంది
- పార్లమెంటులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య


7 లో

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలు

● ఇవి మా రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ● విపక్షాలు ఇకనైనా అహంకారం తగ్గించుకోవాలి
● సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ ● 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌దే పైచేయి అని వ్యాఖ్య
● పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు... స్పీకర్ నిర్ణయంపై తాము స్పందించమని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఈ ఫలితాలు మా రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ రెండు కూటమిగా కలిసి పోటీ చేశాయని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని, పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రజాపాలనకు రెండేళ్ల సంబరాలు జరుపుకుంటున్నాం. అదే సమయంలో సర్పంచ్ ఎన్నికల్లో అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. ప్రజలు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆశీర్వదించారు. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లోనూ మాకే మద్దతు తెలిపారు. అంటే అర్బన్ తెలంగాణతో పాటు రూరల్ తెలంగాణలో ప్రజలు మాకు అండగా నిలిచారని ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయని భవిష్యత్ లో మరింత భాధ్యతతో పని చేస్తామన్నారు.

87 నియోజకవర్గాల్లో మాదే పైచేయి :

సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై వివిధ రకాల విశ్లేషణలు జరుగుతున్నాయని సీఎం అన్నారు. మొత్తం 12,702 సర్పంచ్ స్థానాల్లో 7,527 స్థానాల్లో కాంగ్రెస్, 808 స్థానాల్లో కాంగ్రెస్ రెబల్స్ గెలిచారని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా కలిసి 4224 స్థానాలు గెలుచుకున్నాయన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రెబల్స్ తో కలిపి 66 శాతం కాంగ్రెస్ గెలుచుకుంటే బీఆర్ఎస్, బీజేపీ కలిపి 33 శాతం స్థానాలు గెలుచుకున్నాయన్నారు. కాంగ్రెస్ గెలిచిన అసెంబ్లీ స్థానాలతో పాటు మరో 21 నియోజకవర్గాల్లో ప్రజలు మావైపు నిలిచారన్నారు. 87 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మెజార్టీ సాధించిందన్నారు. బీఆర్ఎస్ 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధిస్తే, ముథోల్ నియోజవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచిందన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం అని చెప్పారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నామన్నారు. 94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 3511 పంచాయతీలు, బీజేపీ 710 పంచాయతీలు గెలిచిందన్నారు.

మూసీ కంటే ఆయన కడుపులోనే విషం ఎక్కువ

సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నరేగా పేరు మార్చడమే కాకుండా విధానాలు మార్చి పేదలకు ఈ పథకం అందకుండా చేయాలని కక్ష, కుట్ర కేంద్ర ప్రభుత్వంలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కోర్టు చీవాట్లు పెట్టినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసుల విషయంలో మారకపోవడం కళ్లతో చూస్తున్నామన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారన్నారు. భవిష్యత్ లో ఇంకా బాధ్యతతో, మరింత బలంగా పని చేస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నవారికి అధికారం కోల్పోయినా అహంకారం తగ్గలేదని మండిపడ్డారు. ఇంకొకాయన కడుపు నిండా విషయం పెట్టుకుని మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. మూసీలోని కాలుష్యం కంటే కడుపులోనే ఎక్కువ విషం ఉందని ఇకనైనా ఇప్పటికైనా అహంకారం, అసూయ దగ్గించుకోవాలని ప్రతిపక్షాలను హెచ్చరించారు. ప్రజాతీర్పును గౌరవించి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలన్నారు. బరితెగించి వ్యవహరిస్తామంటే ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2029లోనూ కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు.

స్పీకర్ నిర్ణయంపై మేం స్పందించం...

" అసెంబ్లీ స్పీకర్ నిర్ణయంపై తాము స్పందించం.. ఎవరికైనా స్పీకర్ నిర్ణయం నచ్చకపోతే కోర్టులు ఉన్నాయి..శుభ్రంగా అక్కడికి వెళ్లి తేల్చుకోవచ్చు " అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతలు తప్పుబడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. స్పీకర్ నిర్ణయంపై తాము స్పందించం.. ఎవరికైనా స్పీకర్ నిర్ణయం నచ్చకపోతే కోర్టులు ఉన్నాయి.. సుబ్బరంగా అక్కడికి వెళ్లి తేల్చుకోవచ్చు అని అన్నారు. బీఆర్ఎస్‌కు 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని స్వయంగా హరీష్ రావే చెప్పారని గుర్తుచేశారు. అందుకు తగ్గట్టుగా సభలో సమయం ఇవ్వాలని కోరారు.. సభలో సభ్యుల సంఖ్యపై స్పీకర్ బులిటెన్ విడుదల చేస్తారు.. అప్పుడు అభ్యంతరం చెప్పని బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఆ పార్టీ అధినేత కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరు.. గజ్వేల్ ప్రజలు కూడా ఆయన మీద పెట్టుకున్న ఆశ వదులుకున్నారు.. అధినేతలు ఉన్న పార్టీలో క్రమశిక్షణగా ఉంటాయి.. నాయకుడు లేని పార్టీలు అలాగే ఉంటాయని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజాస్వామ్యబద్దంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిపక్షాల మీద కక్షసాధింపు చర్యలు మా ప్రభుత్వం చేయలేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రజలు స్వేచ్ఛగా పోటీ చేసి ఓట్లు అడిగారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

'మెస్సీ ఈవెంట్‌తో ప్రభుత్వానికి సంబంధం లేదు. పూర్తిగా ప్రయివేట్ కార్యక్రమం. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తో మ్యాచ్ ఆడేందుకు సీఎం రేవంత్ రెడ్డి మనవడితో కలిసి మైదానంలో వచ్చిన విషయం తెలిసిందే. సరదాగా మనవడిని మెస్సీతో ఆడించారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు తీవ్రంగా రియాక్ట్ అయ్యాయి. గతంలో కేసీఆర్ మనవడిపై రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారని.. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి చేసిందేంటని ప్రశ్నల వర్షం కురిపించాయి. తాజాగా ఈ టాపిక్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గురువారం మీడియాతో సమావేశంలో వివరణ ఇచ్చారు.

'మెస్సీ ఈవెంట్‌తో ప్రభుత్వానికి సంబంధం లేదు. పూర్తిగా ప్రయివేట్ కార్యక్రమం. మెస్సీ ఈవెంట్‌కు తాను కూడా గెస్ట్‌గా మాత్రమే వెళ్లాను. సింగరేణి యాజమాన్యం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చింది. ఫుట్‌బాల్ ఆడించడానికి మాత్రమే మనవడితో వెళ్లాను. మేం పబ్బులు, గబ్బుల చుట్టూ వారసులను తిప్పలేదు. కొందరిలో అధికారం పోయినా.. ఇంకా అహంకారం తగ్గలేదు. మూసీలో కాలుష్యం కంటే ఒకాయన మాటల్లో విషం ఎక్కువైంది' అని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా అసూయ, అహంకారం తగ్గించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 66 శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ కూటమికి కేవలం 33 శాతమే దక్కాయని.. ఇకనైనా మారాలని రెండు పార్టీల నేతలకు హితవు పలికారు.

# విద్యుత్ రంగం కీలకంగా మారింది

● ప్రపంచవ్యాప్తంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతుంది ● ఎన్డీఏ 11 ఏళ్లుగా విద్యుత్ కోసం ప్రత్యేక చొరవ చూపుతుంది
● పలు రాష్ట్రాల్లో విద్యుత్ సంక్షోభంలో కూరుకుపోయింది ● పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ పునరాలోచించాలి
● కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యుత్ రంగం చాలా కీలకంగా మారిందని,మనిషి మనుగడకు, వ్యవస్థల మనుగడకు విద్యుత్ చాలా కీలకమైనది. విద్యుత్ ఓ ప్రాథమిక అవసరంగా మారిందనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ రంగానికి తగ్గట్లుగానే డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పవర్ జనరేషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరాపై సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో విద్యుదుత్పత్తిలో 74% బొగ్గు రంగం ద్వారా (థర్మల్ పవర్) జరుగుతోందన్నారు. మరెంత డిమాండ్ పెరిగినా.. తగ్గట్లుగా బొగ్గు అందజేసేందుకు మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో, ఏపీలో పారిశ్రామిక, గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కొరత ఉన్న విషయం మనకు తెలుసు. మోదీ నాయకత్వంలో ఈ సమస్యల్లేకుండా కేంద్రం అన్ని రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తోందన్నారు.

వన్ నేషన్, వన్ గ్రిడ్ పేరుతో.. దేశంలో ఎక్కడ విద్యుదుత్పత్తి జరిగినా.. ఇతర రాష్ట్రాలకు దీన్ని సరఫరా చేసే విధంగా పనిచేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్ మెంట్ స్కీమ్ ను కేంద్రం ప్రవేశపెట్టిందని, తెలంగాణలోనూ విద్యుత్ సరఫరాకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5,15,000 ఇండ్లకు ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద కరెంట్ అందిస్తున్నాం. ఉజాల పథకం కింద.. గృహ వినియోగదారులకు 28 లక్షల ఎల్ ఈడీ బల్బులను కేంద్రం అందించిందన్నారు. 3,14,000 ఎల్‌ఈడీ ట్యూబ్ లైట్లు ఇచ్చాం అని తెలిపారు.

నేషనల్ స్ట్రీట్ లైట్ ప్రోగ్రాం లో భాగంగా.. తెలంగాణకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించిందన్నారు. ఎన్టిపిసి ఆధ్వర్యంలో తెలంగాణలో 4000 మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలు 1600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.11వేల కోట్ల ను కేంద్రం వెచ్చించింది. ఇవి ప్రజలకు సేవలందిస్తున్నాయి.

మరో 2,400 మెగావాట్లకు పనులు జరుగుతున్నాయన్నారు. ప్రహ్లాద్ జోషితో మాట్లాడి పీఎం కుసుమ్ కింద.. తెలంగాణకు 20 లక్షల పంప్ సెట్లను అందించాం అని తెలిపారు. తెలంగాణలో మొదటిసారి 100 మెగావాట్ల ఫ్లోటింగ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుచేసాం అని హామీ ఇచ్చారు. 176 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు కూడా త్వరలోనే పూర్తిచేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రానికి అన్నిరకాలుగా.. విద్యుత్ సంబంధిత అంశంలో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో విద్యుదుత్పత్తి సంస్థలు, విద్యుత్ పంపిణీ సంస్థలు.. ఇవాళ నష్టాల ఊబిలో కూరుకుపోవడం దురదృష్టకరం అని అన్నారు. వేలకోట్ల రూపాయల అప్పుల భారం ఈ విద్యుత్ సంస్థలు మోయలేక వాటి నడ్డి విరుగుతోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. విద్యుత్ సంస్థల దయనీయ పరిస్థితి గురించి ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. వివిధ విద్యుత్ విభాగాలు, డిస్కంలు చెల్లించాల్సిన అప్పు.. 30వేల కోట్లకు పైగా ఉందని వారు చెప్పారు. కానీ ఇవాళ ఒక్క.. సింగరేణి సంస్థకే.. దాదాపు 47వేల కోట్ల రూపాయలు.. విద్యుత్ సంస్థలు బాకీ పడ్డాయి. రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు.. ఆర్థికంగా సాధించిన అప్పుల ప్రగతి చాలా అద్భుతంగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది.. ఇదే సమయంలో.. విద్యుదుత్పత్తి సంస్థల అప్పులు కూడా పెరుగుతున్నాయి. అనేక సమస్యల్లో తెలంగాణ విద్యుత్ రంగం ఉంది. రాష్ట్రంలో మౌలిక వసతులను మెరుగుపరచాలి. ఒక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలి. ఉపాధిహామీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తూ.. ప్రజలకు ఉపయోగ పడకుండా చేస్తున్నాయి. కాబట్టి.. సమర్థవంతంగా ఈ పథకం అమలు చేయాలనేది కేంద్రం ఆలోచన.

పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ నిర్ణయంపై... టీవీల ముందు, ప్రజల ముందు కొందరు ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేశారు. ఇన్ని ఆధారాలున్నా.. వారు పార్టీ మారలేదని స్పీకర్ గారు చెప్పడం విచారకరం. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీలు.. ఏ విధంగా నిబంధనలను నీరుగారుస్తున్నాయో కనబడుతోంది. నాడు కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన వారికి బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. ఇవాళ కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. ఈ రెండు పార్టీలు చట్టాన్ని అపహాస్యం చేస్తున్నాయి. రాహుల్ గాంధీ.. రాజ్యాంగాన్ని చేతులో పట్టుకుని తిరగడం కాదు.. తెలంగాణలో. ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానం చేస్తున్నారో చూసి చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగాన్ని తెలంగాణలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత రాహుల్ గాంధీ తీసుకోవాలి.రెండు నాల్కల ధోరణితో రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారు. స్పీకర్ తన నిర్ణయంపై పునరాలోచన చేయాలి. ఫిరాయింపుల చట్టం ప్రకారం స్పీకర్ గారు నిర్ణయం తీసుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గతంలో కంటే మెరుగైన ఫలితాలను సాధించింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో సహజంగానే.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

● కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలు ● నూతన సర్పంచ్, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు
● కలిసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించడం శుభపరిణామమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. నూతనంగా గెలిచిన సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులకు నా పక్షాన , ముఖ్యమంత్రి పక్షాన , పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 173 సర్పంచ్ లు ఉంటే.. సైదాపూర్ మండలంలో 2 గ్రామాలకు ఎన్నికలు కాలేవు. మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయి. 171 సర్పంచ్ లకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ సొంతగా 108 మంది గెలిచారు..11 మంది ఇండిపెండెంట్ లు కాంగ్రెస్ లోకి వస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు 119 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు అవుతున్నారు. బీఆర్ఎస్ 40 , బీజేపీ 10 , సీపీఐ 2 గ్రామ పంచాయతీ లు గెలిచాయి. సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి తో విజయం సాధించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వదించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, రైతు భరోసా,రైతు రుణమాఫీ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉద్యోగాల భర్తీ ఇలా ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో 80 శాతం కి పైగా పోలింగ్ జరిగిన గ్రామాలకు అభినందనలు. ఈ మధ్య జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల్లో సినీ యాక్టర్లు ,మొత్తం అధికార యంత్రంగా కదిలిన అక్కడ ఇంత పోలింగ్ కాలేకపోయింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం తో ఓటింగ్ పెద్ద ఎత్తున తరలించారు. గ్రామాల్లో వృద్ధులు ఓటు వేస్తేనే ఉన్నట్టు లేకపోతే లేనట్టు అనే విధంగా వ్యవహరించారు.. అందుకే పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య,వైద్యం,ఉపాధి కల్పన , వ్యవసాయం , టూరిజం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ప్రజలు ప్రజా సమస్యల పై వచ్చిన స్థానిక సర్పంచ్ లు మీ స్థాయిలో పరిష్కారం చేసే విధంగా ఉండాలి. హుస్నాబాద్ మండలంలో 17 గ్రామ పంచాయతీ లు ఉంటే 13 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ,ఇద్దరు ఇండిపెండెంట్ లు గెలిచారు.. వారు కాంగ్రెస్ లోనే ఉన్నారు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు గెలిచింది.. బీఆర్ఎస్ రెండు స్థానాలు గెలిచింది. అక్కన్న పేట మండలంలో 38 గ్రామ పంచాయతీ లకు 27 కాంగ్రెస్ పార్టీ గెలిచింది.. ఇద్దరు ఇండిపెండెంట్ లు మొత్తం కాంగ్రెస్ 29, , బీఆర్ఎస్ 7, బీజేపీ 1 గెలిచింది. కోహెడ లో 27 గ్రామ పంచాయతీ లకు లో 17 కాంగ్రెస్ పార్టీ గెలిచింది ఒకరు ఇండిపెండెంట్ కలుపుకొని కాంగ్రెస్ 18 గెలిచింది బీఆర్ఎస్ 5, బీజేపీ 4 గెలిచింది. చిగురు మామిడి లో 17 గ్రామ పంచాయతీ లకు 7 కాంగ్రెస్ పార్టీ ఒకటి ఇండిపెండెంట్ గెలిచింది.. 8 బీఆర్ఎస్, ఒకటి బీజేపీ గెలిచింది. సైదాపూర్ మండలంలో 27 గ్రామ పంచాయతీ లకు లో 19 కాంగ్రెస్ పార్టీ గెలిచింది.. 7 బీఆర్ఎస్, ఒకటి బీజేపీ గెలిచింది. భీమదేవరపల్లి లో 25 సర్పంచ్ లకు 15 కాంగ్రెస్ పార్టీ ముగ్గురు ఇండిపెండెంట్ గెలిచారు.. మొత్తం 18 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కాగా 4 బీఆర్ఎస్,3 బీజేపీ గెలిచింది. ఎలుకతుర్తి లో 20 గ్రామ పంచాయతీ లు ఉంటే 10 కాంగ్రెస్ ఇద్దరు ఇండిపెండెంట్ లు గెలవగా కాంగ్రెస్ 12 కాగా.. 7 బీఆర్ఎస్, ఒకటి సీపీఐ గెలిచింది.. గెలిచిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు ,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు. నియోజకవర్గం ను అన్ని గ్రామాలను అభివృధి చేస్తాం.. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని మంత్రి పొన్నం తెలిపారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి



## పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గలీజుగా రాజకీయం

ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిప్పులు..

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

రైతుబంధు రాక అల్లాడుతున్నరు..

తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.




# తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట..

రూ. 15,000 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానిదేనని స్పష్టీకరణ




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా సాగుతున్న భూ వివాదానికి తెరదించుతూ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం సమీపంలోని సాహెబ్ నగర్ పరిధిలో ఉన్న సుమారు 102 ఎకరాల విలువైన భూమి ప్రభుత్వానిదేనని.. అది అటవీ ప్రాంతమేనని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ భూమి విలువ దాదాపు రూ. 15,000 కోట్లు ఉంటుందని అంచనా.

ఈ భూమి తమదేనంటూ నిజాం, సాలార్‌జంగ్, మీరాలం వారసులమని చెప్పుకునే సుమారు 260 మందికి పైగా వ్యక్తులు గతంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో ఈ వివాదంపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టిల ధర్మాసనం తాజాగా తుది తీర్పును వెలువరించింది.

సాహెబ్ నగర్‌లోని ఆ 102 ఎకరాల భూమిపై ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి యాజమాన్య హక్కులు లేవని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఇది పూర్తిగా అటవీ భూమి అని.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికే పూర్తి అధికారాలు ఉంటాయని స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ, ప్రభుత్వ వాదనతో ఏకీభవించింది. ఈ తీర్పుతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతం కాకుండా దక్కినట్లయింది. అంతేకాకుండా.. ఈ తీర్పు వెలువడిన ఎనిమిది వారాల్లోపు సదరు 102 ఎకరాల భూమిని రిజర్వ్ ఫారెస్ట్ గా నోటిఫై చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత, దానికి సంబంధించిన కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి సమర్పించాలని కూడా సూచించింది. రెండు దశాబ్దాల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత అటవీ భూములను కాపాడుకోవడంలో తెలంగాణ సర్కార్ విజయం సాధించినట్లయింది.

## పల్లె ప్రజలు సీఎం దిమ్మతిరిగే తీర్పు నిచ్చారు

● పంచాయతీ పోరుపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు
● వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రేవంత్‌కు మైండ్ బ్లాక్ కావడం ఖాయం ● అందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డికి దిమ్మ తిరిగేలా తెలంగాణ పల్లె ప్రజలు తీర్పునిచ్చారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం అన్నారు. మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను సత్కరించి, అభినందించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఇది మామూలు విజయం కాదని, ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్‌లు 80 నుంచి 90 శాతం గెలుస్తారని.. కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచులను గెలిచిందని.. అంటే ఇది దేనికి సంకేతం? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకవైపు రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగిండని.. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ జిల్లా జిల్లాలు తిరిగినా కూడా జనం బండకేసి కొట్టారన్నారు. గుద్దుడు గుద్దుతే 4వేల సర్పంచులను బీఆర్ఎస్ గెలిచిందన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రేవంత్‌కు మైండ్ బ్లాక్..

సింబల్ లేని సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గూబ గుయ్యిమనిపిచ్చిండ్రని, రేపు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌కు మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడని.. 90 శాతం గెలవాల్సిన అధికార పార్టీ 50శాతం లోపే పరిమితమైందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అని మోసం చేసిండని, రైతుబంధు అని మోసం, రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు, రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినవని.. దళిత బంధు బంద్ అయ్యిందని.. కేసీఆర్ కిట్టు బంద్ అయ్యిందన్నారు. చెరువుల్లో చాపలు వేస్తలేరని, గొర్రెల పంపిణీ పథకం బంద్ అయ్యిందన్నారు. ఆడోళ్ళకి ఫ్రీ బస్ అని మొగవాళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నాడు రేవంత్ రెడ్డి అని.. కేసీఆర్ ఉన్నప్పుడు వడ్లమ్మడానికి ఎప్పుడైనా తిప్పలు అయిందా? యూరియా కావాలంటే తిప్పలు అయినాయా ? అన్న హరీశ్‌రావు.. మళ్లీ కేసీఆర్ సార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గెలుపు అనేది మన బాధ్యతను పెంచుతుందని.. ఊర్లో ఉండి కష్టపడి పని చేసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, బాధ్యతను నిలబెట్టుకోవాలని కొత్త సర్పంచులకు పిలుపునిచ్చారు.

శిక్షణ కార్యక్రమం పెట్టుకుందాం..

సర్పంచుల అధికారాలపై శిక్షణా కార్యక్రమం పెట్టుకుందామని, ఓడిన వాళ్లు నిరాశ చెందొద్దని, భవిష్యత్తు ఉంటుందన్నారు. గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలని, రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు పోలింగ్ బూత్ దగ్గర కూర్చొని వంగి వంగి దండాలు పెట్టి ఓట్లు అడిగిండ్రని, యూరియా దొరికనప్పుడు ఎందుకు కుర్చీ వేసుకుని కూర్చోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ ప్రశ్నించారు. పగలు రాత్రి రైతులు లైన్లో నిల్చోని యూరియా కోసం తిప్పలు పడ్డప్పుడు.. గురుకులాల్లో పురుగులన్నం మాకొద్దని రోడ్లపై ధర్నా చేసినప్పుడు.. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొననప్పుడు కుర్చీ వేసుకొని కూసోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ హరీశ్‌రావు నిలదీశారు. అక్క చెల్లెలకు మహాలక్ష్మి కింద రూ.60వేలు రేవంత్ బాకీపడ్డాడని.. సీఎం ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చొని వసూలు చేయాల్సింది పోయి కుర్చీలు వేసుకొని కూర్చుని ఓట్లు అడుగుతారా? అంటూ విమర్శించారు.

తెలివైనోళ్లు కాబట్టే.. కాంగ్రెస్‌ను బండకేసి కొట్టారు..

ప్రజలు తెలివైనోళ్లని.. అందుకే కాంగ్రెస్‌ను బండకేసి కొట్టి.. బీఆర్ఎస్‌ను గెలిపించారన్నారు.



# హౌసింగ్ బోర్డు బంపర్ ఆఫర్

● గచ్చిబౌలిలో సింగిల్ బెడ్ రూం ఎల్ఐజీ ఫ్లాట్స్ ● వరంగల్, ఖమ్మంలోనూ అందుబాటులోని ధరల్లో ఫ్లాట్లు
● అల్పాదాయ వర్గాలకు నూతన సంవత్సర కానుక ● మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ● దరఖాస్తులకు ఆఖరు తేదీ జనవరి 3




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చడంలో తనదైన ముద్ర వేసుకున్న హౌసింగ్ బోర్డు ప్రత్యేకంగా ఎల్ఐజీ వర్గాల (లోయర్ ఇన్ కం గ్రూప్) కోసం ఫ్లాట్లను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లోని మొత్తం 339 ఫ్లాట్లను అందుబాటులోని ధరలతో ఎక్కడ ఉన్నవి అలానే అన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నది. అల్పాదాయ వర్గాల ప్రజలకు మంచి వసతులతో కూడిన సొంత ఇంటి వసతిని కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఇప్పటికే అనేక కుటుంబాలు నివసిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ – అపార్ట్ మెంట్‌లలోని ఫ్లాట్లను ఆ వర్గాలకు చెందిన వారికే కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నామని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఇవన్నీ కూడా అభివృద్ధి చెందిన, అత్యధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోని ఫ్లాట్లే అని బహిరంగ మార్కెట్ కంటే చాలా తక్కువ ధరలతో విక్రయిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన అపార్ట్ మెంట్ లలోని ఈ ఫ్లాట్లను ప్రత్యేకించి అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న లక్ష్యంతో ఏడాదికి ఆరు లక్షల రూపాయల (నెలకు రూ.50 వేలు ) ఆదాయం ఉన్న వారికే వీటిని కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి లోని 111 ఫ్లాట్లు, వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని అపార్ట్ మెంట్ లో 102 నూ, ఖమ్మంలో శ్రీరామ్ హిల్స్ వద్ద 126 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతూ దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకమైన విధానంలో లాటరీ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. ఫ్లాట్ల విస్తీర్ణం 450 చదరపు అడుగుల నుంచి 650 చదరపు అడుగుల వరకు ఉన్నదనీ, గచ్చి బౌలి ప్రాంతంలోని ఫ్లాట్ల ధర రూ.26 లక్షల నుంచి గరిష్టంగా 36.20 లక్షల వరకు మాత్రమే ఉన్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఖమ్మం, వరంగల్ లో రూ.19 –21.50 లక్షలకు, ఖమ్మంలో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ ప్రాంతాల్లోని ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లోనూ, మీ సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చును. గచ్చిబౌలి ప్రాంతం ఫ్లాట్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ జనవరి 6 వ తేదీన, వరంగల్ లోని ఫ్లాట్ల కేటాయింపు జనవరి 8న, ఖమ్మం ఫ్లాట్ల లాటరీ జనవరి 10 వ తేదీన నిర్వహిస్తారు. ఈ విక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ కూడా హౌసింగ్ బోర్డు వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

## ఫోన్ పే ద్వారా లంచం

● రూ. 9 వేలు ఫోన్ ఫే ద్వారా లంచం పుచ్చుకున్నాడు
● ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్ భీమన్న

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లగ్జరీ లైఫ్ పై మోజు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు అది కూడా ఈజీగా సంపాదించాలన్న ఆశతో లంచాలకు పడగలెత్తుతున్నారు కొందరు ప్రభుత్వ అధికారులు. వేలు, లక్షల్లో లంచాలు పుచ్చుకుంటున్నారు. లంచం ఇవ్వడం, పుచ్చుకోవడం నేరం అని అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వ అధికారులే లంచాలు తీసుకుంటుండడంతో పలువురు మండిపడుతున్నారు.

లంచగొండి అధికారులపై ఏసీబీ ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ లంచాలకు మాత్రం అడ్డుకట్టపడడం లేదు. తాజాగా నిర్మల్ జిల్లా బైంసాలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు సీనియర్ అసిస్టెంట్ భీమన్న. రూ. 9 వేలు ఫోన్ ఫే ద్వారా లంచం పుచ్చుకున్నాడు బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ జీ.భీమన్న. జిపిఎఫ్, సరెండర్ లీవ్, ఎఫ్‌టిఏ బిల్లులను సిద్ధం చేసినందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ గుర్తించింది. ఫోన్ పే ద్వారా రూ. 9,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరించగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని విస్తరిస్తాం

● బీసీ ఉద్యమాన్ని విస్తరించేందుకు గ్రామాల్లో పర్యటనలో "మాస్"
● రాష్ట్ర పర్యటనతో బీసీ ఉద్యమం బలోపేతం
● మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు
● కటకం నర్సింగ్ రావు రాష్ట్ర కమిటీ సభ్యులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన చేపట్టి మరింత పటిష్టం చేయడానికి మన ఆలోచన సాధన సమితి కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. బుధవారం రాష్ట్ర పర్యటనలో భాగంగా పలు జిల్లాల్లో పర్యటించారు. బుధవారం సిద్దిపేట గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ బీసీ కులాల్లో పుట్టిన మహనీయుల గ్రామాలలో పర్యటిస్తూ వారి చరిత్ర, త్యాగలను, పోరాటాలను, నేటి బీసీ యువతరాలకు అందించాలి అనే ఉదేశ్యంతో వారి యొక్క సొంత గ్రామాలలో ఆ మహనీయుల జన్మదిన , వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గంగపుత్ర, (చేపలు పట్టే వృత్తి) కులం లో పుట్టిన గొప్ప చరిత్ర కలిగిన మహనీయులు, సందిరీ బాలయ్య గారి గ్రామంలో, వారి ప్రబల్యం, గంగపుత్ర సంఘాలు, ఉన్న సిద్దిపేట, చిన్నకోడూర్, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్, నియోజకవర్గంలలో, నేడు మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు , గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పర్యటించి, జనవరి 4, ఆదివారం మధ్యాహ్నం 1:00గంటలకు, నిర్వహిచబోయే గంగపుత్ర కుల ముద్దు బిడ్డ సందిరి బాలయ్య జయంతిని, వేములవాడ లో ఘనంగా నిర్వహించడం కోసం ఆ నియోజకవర్గం లలో ఉన్న బీసీ కులసంఘాలను, బీసీ మేధావులు, విద్యావేత్తలను గంగపుత్ర కులసంఘాల నాయకులను చైతన్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో మంగీలపల్లి శంకర్, శ్రీకాంత్,ప్రభు రాజ్, పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేస్తాం



● గతంలో బిజెపి నగరాలకే పరిమితమై ఉండేది నేడు గ్రామస్థాయిలో విస్తరిస్తోంది ● ఉచిత బియ్యం పథకానికి కేంద్రం సహకారం అందిస్తుంది
● రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే గ్రామ ప్రాంతాల్లో నిధులు మంజూరు చేయాలి ● రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి పార్టీని విస్తరించేలా.. ఈ విజయాలు బలమైన, స్థిరమైన పునాదిని ఏర్పాటు చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన బీజేపీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు రాష్ట్రశాఖ తరపున శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. భువనగిరి జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లుగా గెలుపొందిన బీజేపీ ప్రజాప్రతినిధులను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఘనంగా సత్కరించారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల్లో భువనగిరి జిల్లాలో గెలిచిన బీజేపీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సత్కార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచుల విజయం బీజేపీ కార్యకర్తల కష్టానికి, వారి నాయకత్వానికి మరియు గ్రామీణాభివృద్ధి పట్ల మోదీ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచే బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, 'వికసిత్ భారత్' లక్ష్యసాధనకు అనుగుణంగా. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని చోట్ల పోటీ చేయలేకపోయినా, పోటీ చేసిన చోట్ల బీజేపీకి మంచి ఫలితాలు వచ్చాయనీ, కొన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకుల బెదిరింపులు, ఒత్తిడులు ఎదురైనా, ప్రజలు ధైర్యంగా బీజేపీకి మద్దతుగా నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి మంది సర్పంచులు, 1200 మంది ఉపసర్పంచులు, 10,000 మందికి పైగా వార్డు మెంబర్లు బీజేపీ తరపున గెలుపొందారన్నారు.

గతంలో బీజేపీ నగరాలకే పరిమితమైన పార్టీ అని విమర్శించినవారికి, గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న ఈ విజయాలే గట్టి సమాధానం.2019లో బీజేపీ 163 స్థానాల్లో గెలిచింది. ఇప్పుడు "పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు" పోటీ చేసి సుమారు వెయ్యి స్థానాల్లో సర్పంచులను గెలిపించుకుంది. ఈ విజయాలు బీజేపీ కార్యకర్తల అంకితభావానికి, వారి నాయకత్వానికి మరియు గ్రామీణాభివృద్ధి పట్ల మోదీ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. గ్రామస్థాయి నుంచే బీజేపీ సంస్థ మరింత బలోపేతం అవుతోంది. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని ప్రతి ఇంటి దాకా తీసుకెళ్లేందుకు ఈ గెలుపులు బలమైన పునాదిని వేస్తాయన్నారు.రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా గ్రామాల్లో బిజెపి బలపడుతుంది.

2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందనే పూర్తి విశ్వాసం ఉంది.రాష్ట్రంలో గతంలో అధికార పార్టీ అధికార దుర్వినియోగం, డబ్బు, పోలీసు ఒత్తిళ్లతో నామినేషన్లు వేయనివ్వకుండా చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 8 వేల సర్పంచుల నుంచి 2 వేల వరకు సంఖ్య పడిపోవడం, ఆ పార్టీ గ్రాఫ్ మరింత దిగజారిందనడానికి నిదర్శనం అని ఆయన అన్నారు.గ్రామీణాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యంతో పనిచేస్తున్నది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, ఆయుష్మాన్ భారత్, హర్ ఘర్ నల్, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, ఇలా అనేక పథకాల ద్వారా పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తోందన్నారు. ఉచిత బియ్యం, ధాన్యం కొనుగోలుతో పాటు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తోంది. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరం. రానున్న కాలంలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

## జీఎస్టీ సంస్కరణలను ఆర్థిక వ్యవస్థకు ఉపయోగపడతాయి

బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్రావు అన్నారు. గురువారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డా. వకుళాభరణం కృష్ణమోహనరావు భారతీయ జనతా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్‌ను గురువారం న్యూఢిల్లీ దీన్‌దయాళ్ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహనరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణమోహనరావు రచించిన 'సామాజిక న్యాయం–ఆర్థిక సమానత్వం–అభివృద్ధి దిశగా జీఎస్టీ సంస్కరణలు' అనే పుస్తకాన్ని నితిన్ నబిన్‌కు అందజేశారు. ఈ గ్రంథాన్ని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో తీసుకువచ్చిన నిర్మాణాత్మక మార్పులు, 'ఒక దేశం%–%ఒక మార్కెట్' భావన ద్వారా సాధించిన జాతీయ సమగ్రత, అలాగే పేదలు, మధ్యతరగతి కుటుంబాలు సహా అన్ని వర్గాలకు అందుతున్న ప్రయోజనాలను ఈ పుస్తకం విశ్లేషిస్తుందని డా. వకుళాభరణం వివరించారు. పుస్తక రచనకు దోహదపడిన పరిశోధనా నేపథ్యం, సామాజిక న్యాయం%–%ఆర్థిక సమానత్వం మధ్య ఉన్న అనుబంధం, ప్రజా విధానాల రూపకల్పనలో జీఎస్టీ పాత్రపై నితిన్ నబిన్‌కు వివరంగా తెలియజేశారు. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని డా. వకుళాభరణం కృష్ణమోహనరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకం కూలీల పనిదినాలు, వేతనాల పెంపు

పథకం పేరు మార్పు - ఉపాధి హామీ పథకంలో కీలక మార్పులు చేసిన కేంద్రం

హైదరాబాద్ అమరావతి : గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో పాటు పనిదినాలను మార్చుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఉన్న 100 రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచింది. 25 రోజులు పనిదినాలు పెంచడంతో వాతావరణ ప్రతికూలతలు, వర్షాకాలం మినహాయిస్తే ఏడాది పొడవునా స్థానికంగా పనులు ఉండనున్నాయి.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు : ప్రస్తుతమున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రం 'వీబీ–జీ రాంజీ'గా మార్చింది. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో ఇక ఈ పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. గత ప్రభుత్వం రాగాస్ పేరుతో సొంత సాఫ్ట్‌వేర్ను రూపొందించి ఉపాధి పనులను చేయించింది. దీంట్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లుగా గుర్తించిన కేంద్రం 2022లో దేశ వ్యాప్తంగా ఒకే సాఫ్ట్‌వేర్ ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్) కిందకు తీసుకువచ్చింది. తద్వారా ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వాలు యథాతథంగా వాటినే అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుతం ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు రూ.307లను చెల్లిస్తున్నారు. పనిదినాలు పెంచడంతో కూలీ రేటు తగ్గిస్తారా అని పలుచోట్ల కూలీలు చర్చించుకుంటున్నారు. అయితే కూలీ రేటును నిర్ణయించే అంశం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేస్తారా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

అదనంగా రూ.64.65 కోట్ల ప్రయోజనం : ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించే వీలుంది. తాజాగా పథకం పేరు మార్పుతో పాటు అదనంగా 25 పనిదినాలను కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ జాబ్ కార్డులు కలిగిన 7,09,872 కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ఒక్క కుటుంబం 100 రోజులు పని చేస్తే వారికి రూ.30,700 కూలీ రానుంది. 25 రోజులు అదనంగా పనులు కల్పించడం ద్వారా మరో రూ.7,675 వరకు లబ్ధి చేకూరనుంది. ఈ విధంగా చూస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 7,09,872 కుటుంబాలకు అదనంగా రూ.64.65 కోట్ల లబ్ధి కలుగనుంది.

అసలేంటీ ఉపాధి హామీ పథకం : గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి, స్థానికంగా ప్రజలకు ఉపాధి కల్పించి, ఆర్థిక భరోసా కల్పించే విధంగా సుమారు 17 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామీణ స్థాయిలో ప్రజలకు పనులు కల్పించడంతో పాటు కూలీలకు సకాలంలో వేతనాలు అందించడం ఆర్థికంగా ఎదిగేవిధంగా ఉపాధిహామీ పథకం ఎంతగానో తోడ్పడుతోంది. గ్రామాల్లో శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డు,



నర్సరీల పెంపకం, మూగజీవాలకు షెడ్ల నిర్మాణం తదితర పనులన్నీ ఈ పథకం ద్వారా అమలు చేస్తున్నారు. ఈ పథకం దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలు అవుతోంది.

వలసలను నిరోధించేలా : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంతో ఎంతో మంది లబ్ధి పొందారు. దీనివల్ల వలసలు కొంతవరకు తగ్గుముఖం పట్టాయి. కరోనా సమయంలో సొంతగ్రామాలకు తిరిగివచ్చిన వలసకూలీలకు సైతం పొట్టకూటి కోసం ఈ పథకం ప్రధాన ఆధారంగా మారింది. అనుకున్న లక్ష్యం మేరకు జిల్లాల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్దేశించిన పనిదినాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

# ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్

● గ్రామపంచాయతీ ఎన్నికలు కనువిప్పు కలిగించాయి ● రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి విస్తరిస్తుంది
● ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి ● బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్గ్గారంటీలను అటకెక్కిచ్చిందని, గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగించాయని బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సర్పంచుల ఎన్నికలు మూడు విడతలుగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో నిర్మల్ జిల్లాలో అత్యధికంగా సర్పంచులను గెలిపించి భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచిన నిర్మల్ జిల్లా ప్రజానికానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. యావత్ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి పెద్ద ఎత్తున వ్యక్తమవుతోందన్నారు.చాలా చోట్ల త్రిముఖ పోటీ కనిపించింది. అయినప్పటికీ, ప్రజలు స్పష్టంగా బీజేపీకి మద్దతుగా నిలిచారు. ప్రత్యేకంగా నిర్మల్ నియోజకవర్గంలో, మూడు విడతల పోలింగ్‌లో 128 గ్రామ పంచాయతీలకు గాను దాదాపు 80 గ్రామ సర్పంచులను బీజేపీకి మద్దతుగా గెలిపించిన నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, ముధోల్ నియోజకవర్గంలో నిన్న పూర్తయిన ఎన్నికల్లో 178 గ్రామ



పంచాయతీలకు గాను 98 గ్రామ పంచాయతీల్లో బీజేపీకి అనుకూలంగా ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫలితాలు ప్రజలు కాంగ్రెస్ పాలనను తిరస్కరిస్తూ, భారతీయ జనతా పార్టీపై ప్రజా విశ్వాసం పెరిగిందనడానికి స్పష్టమైన సంకేతాలే. అదేవిధంగా, ఖానాపూర్ నియోజకవర్గంలో కూడా నిర్మల్ జిల్లాకు చెందిన నాలుగు మండలాల్లో బీజేపీకి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 36 గ్రామ సర్పంచులను బీజేపీ మద్దతుతో గెలిపించారన్నారు..మొత్తంగా చూస్తే, నిర్మల్ జిల్లాలో 213 మంది గ్రామ సర్పంచులను భారతీయ జనతా పార్టీ మద్దతుతో ప్రజలు గెలిపించారన్నారు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన అవినీతిలో మునిగిపోయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై, ఆరు గ్యారంటీలు, 420 హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా గాడి తప్పించిందన్నారు.సింబల్స్ లేవని, అధికారం ఉందని చెప్పి గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం సరికాదని హెచ్చరించారు. బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని అత్యధిక సర్పంచులు వార్డు సభ్యులను గెలిపించుకున్నందుకు సన్మానించారు.

# హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణకు 14 కోట్లు విడుదల చేయాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పోచంపల్లి హ్యాండ్‌లూమ్ పార్క్ పునరుద్ధరణకు రూ.14 కోట్లు విడుదల చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఎంపీ చామల, కేంద్ర జవళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, డా. బీనా మహాదేవన్,, హ్యాండ్లూమ్స్ కమిషనర్ ని కలిసి, యాదాద్రి జిల్లా పోచంపల్లిలోని పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణకు అవసరమైన రూ.14.00 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

పోచంపల్లి ఇకాట్ హ్యాండ్లూమ్ అభివృద్ధి పథకం కింద ఈ నిధులు అవసరమని ఎంపీ పేర్కొన్నారు. గతంలో బ్యాంకుల నుండి తీసుకున్న పిఎండి రుణాల బకాయిల కారణంగా ఈ హ్యాండ్లూమ్ పార్క్ నిర్వీర్యమై వేలానికి




వెళ్లిందని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ పార్క్‌ను కొనుగోలు చేసి, సంప్రదాయ నేసవృత్తిదారుల జీవనోపాధిని కాపాడుతూ హ్యాండ్లూమ్ కార్యకలాపాలను పునరుజ్జీవింపజేయడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ మరియు అప్పారెల్ ఎగుమతి పార్కుల కమిషనర్ గారు, గ్రేటర్ నోయిడా లోని ఎన్‌హెచ్‌డిసి మేనేజింగ్ డైరెక్టర్ కు అధికారికంగా లేఖ రాసి, భారత ప్రభుత్వం జవళి మంత్రిత్వ శాఖ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని కోరినట్లు ఎంపీ తెలిపారు. ఈ నిధులు విడుదలైతే హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరించబడటంతో పాటు స్థానిక నేసవృత్తి దారులకు ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం భారతదేశపు విలువైన హ్యాండ్లూమ్ వారసత్వ పరిరక్షణకు దోహదపడుతుందని ఎంపీ తెలిపారు.

AU SMALL FINANCE BANK (A SCHEDULED COMMERCIAL BANK)

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000672553, చిట్యాల దావీదు, చిట్యాల జ్యోతి | 08-Jul-25 Rs. 9,32,591/- 08-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 13-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: సర్వే నెం. 72, 73 మరియు 74లో, ఇంటి నెం. 3-5/12/6 గల, 130.00 చదరపు గజాలేదా 108.69 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 826.8 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి పైకప్పు ఇల్లు మరియు ఖాళీ స్థలం, వంగలపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ, చిల్పూర్ మండలం, జనగాం జిల్లాలో, జనగాం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఘన్‌పూర్ (స్టేషన్) సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉంది. దీనికి తూర్పున: చిట్యాల ఫ్రాంకా ప్లాట్, పడమర: పున్నంచందర్ ఇల్లు, ఉత్తరం: మునిగాల మమత ఇల్లు, దక్షిణం: పెద్దపెండ్యాలకు వెళ్లే రహదారి సరిహద్దుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 23660001875924, తాటికాయల హైమ, తాటికాయల శ్రీనివాస్ | 11-Jun-25 Rs. 5,98,840/- 04-జూన్-25 నాటికి ఐదు లక్షల తొంబై ఎనిమిది వేల ఎనిమిది వందలనలభై రూపాయలు మాత్రమే | 13-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: నెం. 5-48/1 (అసెస్‌మెంట్ నెం. 820) గల, 119.88 చదరపు గజాలేదా 100.24 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 287.5 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్ భవనం, మల్లాకపల్లి రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ, ధర్మసాగర్ మండలం, హనుమకొండ జిల్లాలో, వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు భీమదేవరపల్లి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉంది. దీనికి తూర్పున: తాటికాయల ప్రభాకర్ ఇల్లు, పడమర: మేడరి రేణుక ఇల్లు, ఉత్తరం: బోనిపల్లి మోని ఇల్లు, దక్షిణం: తాటికాయల శైలు మరియు 6-00 అడుగుల దారి సరిహద్దుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 23660000362747 & 23660002405033, వీరంపల్లి ఏలియ, వీరంపల్లి కృష్ణవేణి | 15-May-25 Rs. 8,82,662/- 15-మే-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై రెండువేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఇంటి నెం. 5-42 గల స్థిరాస్తి, నిర్మించిన ఆర్.సి.సి పైకప్పు విస్తీర్ణం 1288-00 చదరపు అడుగు, మొత్తం విస్తీర్ణం 200-00 చదరపు గజా, లింగుపల్లి గ్రామకంతం పరిధిలో, లింగుపల్లి గ్రామ శివారు, లింగుపల్లి గ్రామ పంచాయతీ, కోయిలకొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. (టి.ఎస్.) తూర్పు: 3%0‹ సెరి, పడమర: ప్రభుత్వ పాఠశాల, ఉత్తరం: బండయ్య ఇల్లు, దక్షిణం: ఖాళీ స్థలం & తిరుమల పల్లి రోడ్డు | | |
| (Loan A/C No.) 23660000867417, అక్కరపు దామోదర్, అక్కరపు రాణి | 28-Nov-24 Rs. 9,15,546/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల పదిహేను వేల ఐదు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: పెద్దపెండ్యాల రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ, ధర్మసాగర్ మండలం, హనుమకొండ జిల్లా మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధిలో ఉన్న, 221.66 చదరపు గజాలేదా 185.31 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 797.40 చదరపు అడుగుల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో, నెం.11-75 గల ఆర్‌సిసి పైకప్పు ఇల్లు మరియు ఖాళీ స్థలం. తూర్పు: ఆర్. దేవయ్య ఇల్లు, పడమర: ఎ. లక్ష్మీనారాయణ ఇల్లు, ఉత్తరం: ప్రభుత్వ పాఠశాల సొంత ప్రహరీ గోడ, దక్షిణం: 12-00 అడుగుల దారి | | |
| (Loan A/C No.) 22660001213003, పొతెదాన్ సతీష్ కుమార్, విజయ లక్ష్మీ పొతేదార్ | 24-Sep-24 Rs. 6,94,432/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల తొంబై నాలుగు వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలం, నాంచర్ల గ్రామ పరిధిలో ఉన్న, నెం. 7-7/19 గల 68-00 చదరపు గజాల ఆర్‌సిసి పైకప్పు ఇ. తూర్పు: దాత యొక్క ఖాళీ స్థలం, పడమర: దాత యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: శ్రీ పి. అంజనేయుఇల్లు, దక్షిణం: జి.పి 12-0 రోడ్డు | | |
| (Loan A/C No.) 23630000060795, కుడలి యాదయ్య, కుడలి రాజేశ్వరి | 22-Aug-25 Rs. 8,41,170/- 20-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ఇరుగంటిపల్లి గ్రామంలోని నివాస జోన్‌లో ఉన్న, ప్లాన్ ప్రకారం మొత్తం 125.33 చదరపు గజాలు = 104.78 చదరపు మీటర్ల విస్తీర్ణం, 200.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి పైకప్పుతో ఉన్న జి.పి డోర్ నెం. 1-1/93 గల నివాస గృహం. మరియు పైన పేర్కొన్న ఆస్తికి సరిహద్దు: తూర్పు: కుడాలి శంకర్ ఇల్లు, పడమర: కె. ఎల్లయ్య ప్లాట్, ఉత్తరం: సి.సి రోడ్డు, దక్షిణం: కుడాలి కోటయ్య ఇల్లు | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 18/12/2025 సం/-
స్థలం : తెలంగాణ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# 'భారత్ -ఇథియోపియా' మైత్రి కొత్త చరిత్ర

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియా పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ మైత్రీ బంధంలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రక పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడం అత్యంత కీలకమైన పరిణామంగా నిలిచింది. ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా చేరుకున్న ప్రధానికి ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీ ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మోదీకి ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారమైన గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియాను ప్రదానం చేయడం భారత్‌కు దక్కిన గౌరవంగా భావించవచ్చు. ఈ పురస్కారాన్ని మోదీ భారత దేశంలోని నూట నలభై కోట్ల మంది ప్రజలకు అంకితం చేశారు.

ఈ పర్యటనలో భాగంగా భారత్ మరియు ఇథియోపియా మధ్య మొత్తం ఎనిమిది కీలక ఒప్పందాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా కస్టమ్స్ విషయాల్లో పరస్పర పరిపాలనా సహకారం అందించుకోవడం, ఇథియోపియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో అత్యాధునిక డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడం, మరియు ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళాల శిక్షణలో పరస్పర సహకారం వంటివి ఉన్నాయి. ఆర్థిక పరంగా చూస్తే, జి20 నిబంధనల ప్రకారం ఇథియోపియా అప్పుల పునర్వ్యవస్థీకరణకు భారత్ మద్దతు తెలిపింది. విద్యారంగంలో భాగంగా ఇథియోపియా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను రెట్టింపు చేయడం మరియు కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్య రంగంలో అడిస్ అబాబాలోని మహాత్మా గాంధీ ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంచడానికి, ముఖ్యంగా తల్లీబిడ్డల సంరక్షణ విభాగాలను బలోపేతం చేయడానికి భారత్ ముందుకు వచ్చింది.

ఇథియోపియా పార్లమెంటు ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సుమారు యాభై సార్లకు పైగా కరతాళ ధ్వనులతో మార్మోగిన ఈ ప్రసంగంలో ఆయన ఇరు దేశాల మధ్య ఉన్న పురాతన నాగరికత సంబంధాలను గుర్తు చేశారు. ఇథియోపియాను సింహాల భూమిగా అభివర్ణిస్తూ, తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయమని, అందుకే ఇక్కడ తనకు సొంతింట్లో ఉన్న అనుభూతి కలుగుతోందని భావోద్వేగంగా మాట్లాడారు. భారత జాతీయ గేయం వందేమాతరం మరియు ఇథియోపియా జాతీయ గీతం రెండూ మాతృభూమిని తల్లిగా గౌరవిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇథియోపియా అభివృద్ధిలో భారతీయ ఉపాధ్యాయులు పోషించిన పాత్రను ఆయన కొనియాడారు.

ఈ పర్యటన భారత్‌కు వ్యూహాత్మక పరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా ఒక కీలకమైన శక్తిగా ఎదగడమే కాకుండా, ఇటీవల బ్రిక్స్ కూటమిలో కూడా చేరింది. గ్లోబల్ సౌత్ అంటే అభివృద్ధి చెందుతున్న దేశాల గళాన్ని ప్రపంచ వేదికలపై వినిపించడంలో భారత్, ఇథియోపియా కలిసి పనిచేయడం వల్ల అంతర్జాతీయంగా మన పరపతి పెరుగుతుంది. ముఖ్యంగా ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం ఇథియోపియాలో ఉండటం వల్ల, ఆ ఖండంలోని మిగిలిన దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఈ పర్యటన ఒక వారధిలా పనిచేస్తుంది. పెట్టుబడులు, వాణిజ్యం, మరియు సాంకేతిక రంగాలలో సహకారం పెరగడం వల్ల ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మేలు జరుగుతుంది.

ఈ పర్యటనలో కుదిరిన ఎనిమిది కీలక ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ఇరు దేశాల ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువచ్చేలా రూపొందించబడ్డాయి. కస్టమ్స్ రంగంలో కుదిరిన ఒప్పందం ద్వారా అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు పారదర్శకమైన వాణిజ్యానికి మార్గం సుగమం అవుతుంది. ఇథియోపియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో భారత్ నిర్మించనున్న డేటా సెంటర్ ఆ దేశ డిజిటల్ పునాదిని బలోపేతం చేస్తుంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళాల శిక్షణలో భారత్ అందించే సహకారం ప్రపంచ శాంతి స్థాపనలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను చాటిచెబుతోంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, జి20 నిబంధనల ప్రకారం ఇథియోపియా అప్పుల పునర్వ్యవస్థీకరణకు భారత్ మద్దతు తెలపడం ఒక పెద్దన్నగా మన బాధ్యతను నిరూపించింది.

విద్య మరియు సాంకేతిక రంగాలలో భారత్ తన అనుభవాన్ని ఇథియోపియాకు పంచనుంది. ఐటిఈసి కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధస్సు వంటి అత్యాధునిక అంశాలలో శిక్షణ ఇవ్వడం వల్ల ఆ దేశ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే స్కాలర్‌షిప్‌లను రెట్టింపు చేయడం ద్వారా మరింత మంది ఇథియోపియా విద్యార్థులు భారత్‌లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుంది. ఆరోగ్య రంగంలో మహాత్మా గాంధీ ఆసుపత్రికి భారత్ అందించే సాంకేతిక సాయం ఆ దేశంలో శిశు మరణాల రేటును తగ్గించడానికి మరియు గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించడానికి తోడ్పడుతుంది. ఈ ఒప్పందాలన్నీ ఇథియోపియా సామాజిక అభివృద్ధిలో భారత్‌ను ఒక నమ్మకమైన భాగస్వామిగా నిలబెట్టాయి.

ప్రధాని మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలు ఇరు దేశాల మధ్య ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని స్పష్టం చేశాయి. సింహాల భూమిగా ఇథియోపియాను కొనియాడుతూనే, భారత జాతీయ గేయం వందేమాతరానికి మరియు ఇథియోపియా జాతీయ గీతానికి మధ్య ఉన్న పోలికను ఆయన వివరించారు. రెండు దేశాల ప్రజలు తమ మాతృభూమిని తల్లిగా ఆరాధించడం వారి సంస్కృతీ సంప్రదాయాలలోని గొప్పతనాన్ని తెలియజేస్తుంది. గతంలో ఇథియోపియా విముక్తి కోసం భారత సైనికులు ప్రాణాలర్పించిన విషయాన్ని మరియు భారతీయ ఉపాధ్యాయులు అక్కడి తరాల భవిష్యత్తును తీర్చిదిద్దిన తీరును ఆయన గుర్తు చేస్తూ, ఈ బంధం నిన్న మొన్నటిది కాదని వేల ఏళ్ల నాటిదని చాటిచెప్పారు.

భారతదేశానికి ఈ పర్యటన వ్యూహాత్మకంగా చాలా అవసరం. ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా ఒక కీలకమైన దేశం కావడంతో పాటు, ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం అక్కడే ఉండటం వల్ల మొత్తం ఖండంతో మన సంబంధాలు మెరుగుపడతాయి. భారతీయ కంపెనీలు ఇప్పటికే ఇథియోపియాలో సుమారు ఐదు బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి, దీని ద్వారా దాదాపు డెబ్బై ఐదు వేల మందికి పైగా స్థానికులకు ఉపాధి లభిస్తోంది. ఇప్పుడు కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్యం వల్ల ఇంధన వనరులు, గనుల తవ్వకం మరియు స్వచ్ఛమైన ఇంధనం వంటి రంగాల్లో భారతీయ పెట్టుబడులకు మరింత అవకాశం దక్కుతుంది. గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధి కోసం భారత్ చేస్తున్న పోరాటంలో ఇథియోపియా తోడుగా ఉండటం అంతర్జాతీయ స్థాయిలో మన వాణిని మరింత బలంగా వినిపించడానికి సహకరిస్తుంది.

ఈ చారిత్రక పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అడిస్ అబాబాలోని ప్రసిద్ధ అద్వా విజయ స్మారకాన్ని మరియు మ్యూజియాన్ని సందర్శించడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పందొమ్మిదవ శతాబ్దంలో విదేశీ దురాక్రమణదారులను ఎదిరించి ఇథియోపియా సాధించిన అద్భుత విజయానికి ప్రతీక అయిన ఈ ప్రదేశంలో మోదీ అమరవీరులకు నివాళులర్పించారు. మ్యూజియంలో ప్రదర్శించిన చారిత్రక వస్తువులు, అప్పటి యుద్ధ తంత్రాలు మరియు వీరుల త్యాగాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అద్వా విజయం కేవలం ఇథియోపియాకే కాదు, వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడిన అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటం మరియు ఇథియోపియా స్వేచ్ఛా పోరాటం మధ్య ఉన్న సారూప్యతలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీ స్వయంగా కారు నడుపుతూ మోదీని విమానాశ్రయం నుండి హోటల్‌కు తీసుకువెళ్లడం. దారి పొడవునా పర్యటన ప్రణాళికలో లేని సైన్స్ మ్యూజియం మరియు ఫ్రెండ్‌షిప్ పార్క్‌ను కూడా ఆయన మోదీకి చూపించారు. ఈ అరుదైన మరియు గౌరవప్రదమైన చర్య ఇద్దరు నాయకుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహాన్ని మరియు రెండు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది. భారతీయ సంస్కృతి పట్ల గౌరవంతో ఇథియోపియాలో మోదీకి లభించిన ఈ ఘనస్వాగతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా 'ఏక్ పెడ్ మా కే నామ్' అనే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఇథియోపియా పార్లమెంటు ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ప్రకృతిని రక్షించడం మరియు మన మూలాలను గౌరవించడం అనే సందేశాన్ని ఆయన ఆఫ్రికా గడ్డపై నుండి ప్రపంచానికి చాటిచెప్పారు. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణే కాకుండా, ఇరు దేశాల మధ్య మైత్రి చిరకాలం పచ్చగా వర్ధిల్లాలని కోరుకునే ఒక చిహ్నంగా నిలిచింది. ఈ పర్యటన ముగింపులో ప్రధాని మోదీ ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్‌ను 2026లో భారత్ నిర్వహించనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు మరియు బ్రిక్స్ సదస్సుకు ఆహ్వానించారు.

మొత్తానికి, మోదీ ఇథియోపియా పర్యటన రక్షణ, సాంకేతికత, ఆరోగ్యం మరియు విద్య వంటి కీలక రంగాలలో భారత్ యొక్క ప్రభావాన్ని మరింత పెంచింది. ఆఫ్రికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా ఉన్న ఇథియోపియాతో ఈ వ్యూహాత్మక బంధం, రాబోయే దశాబ్దాల్లో భారత్‌ను ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా నిలబెట్టడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ పర్యటన ద్వారా అటు ఆర్థికంగా, ఇటు రాజకీయంగా రెండు దేశాలకు గొప్ప ప్రయోజనాలు చేకూరుతాయని నిశ్చయంగా చెప్పవచ్చు.

# ప్రపంచ వేదికపై ఒంటరవుతున్న అగ్రరాజ్యం



- దశాబ్దాలుగా అగ్రరాజ్యంగా వెలుగొందిన అమెరికా
- నేడు అనిశ్చిత, అగమ్య గోచరంగా మారిన వైనం
- ఉన్మాద ధోరణితో వ్యవహరిస్తోందని అభిప్రాయపడుతున్న విశ్లేషకులు
- పపంచవ్యాప్తంగా ఉన్న సైనిక స్థావరాల ద్వారా ఇతరులను భయపెడుతోంది
- భవిష్యత్తు పరిణామాలు- మార్పు ఆవశ్యకత ఉందంటున్న రాజకీయ నిపుణులు


తేజస్విని
హైదరాబాద్


ప్రస్తుత ప్రపంచ రాజకీయచిత్రాన్ని పరిశీలిస్తే, గత కొన్ని దశాబ్దాలుగా అగ్రరాజ్యంగా వెలుగొందుతున్న అమెరికా ఇప్పుడు ఒక అనిశ్చిత మరియు ఆందోళనకరమైన మార్గంలో ప్రయాణిస్తోంది. అంతర్జాతీయ సంబంధాలలో హుందాతనాన్ని కోల్పోయి, కేవలం మొండితనం, అహంకారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతోంది. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా అనుసరిస్తున్న విధానాలు ఆ దేశ భవిష్యత్తును మాత్రమే కాకుండా, మొత్తం ప్రపంచం యొక్క ఆర్థిక మరియు రక్షణ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి.అభివృద్ధి చెందుతున్న దేశాలను కలుపుకుని పోవాల్సింది పోయి, వాటిపై ఆంక్షలు విధిస్తూ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవాలని చూడటం అమెరికా చేస్తున్న అతిపెద్ద పొరపాటుగా కనిపిస్తోంది. ఈ ధోరణి వల్ల అంతర్జాతీయ వేదికలపై అమెరికా తనకున్న విశ్వసనీయతను కోల్పోతోంది. ఒకప్పుడు ప్రపంచానికి మార్గదర్శిగా ఉన్న దేశం, ఇప్పుడు తన సొంత ప్రయోజనాల కోసం ఏ స్థాయికైనా దిగజారడం ఆందోళన కలిగిస్తోంది.

**జెఫ్రీ సాక్స్ , జాన్‌మీర్షెమర్ విశ్లేషణలు:**

ఈ పరిణామాలపై ప్రపంచ ప్రఖ్యాత మేధావులు మరియు విశ్లేషకులు తమ గళాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ జెఫ్రీ సాక్స్ అమెరికా విదేశీ విధానాలను విశ్లేషిస్తూ, అమెరికా ఇప్పుడు ఒక రకమైన ఉన్మాద ధోరణితో వ్యవహరిస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైనిక స్థావరాల ద్వారా ఇతరులను భయపెట్టాలని చూడటం అమెరికా బలహీనతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అమెరికా తన సైనిక శక్తిని ప్రదర్శించడం ద్వారా ప్రపంచాన్ని శాసించాలనుకోవడం ఇప్పుడు పని చేయదని ఆయన హెచ్చరించారు.

అలాగే సుప్రసిద్ధ అంతర్జాతీయ రాజకీయ నిపుణుడు జాన్ మీర్షెమర్ మాట్లాడుతూ, అమెరికా తన తప్పుడు అంచనాలతో ఉక్రెయిన్ వంటి దేశాలను సంక్షోభంలోకి నెట్టడమే కాకుండా, చైనాతో అనవసరమైన వైరాన్ని పెంచుకుంటోందని విశ్లేషించారు. అమెరికా విదేశీ విధానం పూర్తిగా విఫలమైందని, ఇది కేవలం ఆ దేశానికే కాకుండా ప్రపంచ మొత్తానికి ప్రమాదకరమని ఆయన వివరించారు. ఈ ఇద్దరు మేధావుల విశ్లేషణలు అమెరికా ప్రస్తుతం ఎదుర్కొంటున్న నైతిక మరియు రాజకీయ పతనానికి అద్దం పడుతున్నాయి.

**సైనిక స్థావరాల విస్తరణ,ఆర్థిక భారం:**

జెఫ్రీ సాక్స్ వివరించిన ప్రకారం, అమెరికా ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఎనిమిది వందల యాభై సైనిక స్థావరాలను కలిగి ఉండటం వెనుక ఉన్న అసలు కారణం ఆధిపత్యం తప్ప మరొకటి కాదు. ఈ సైనిక స్థావరాల నిర్వహణ కోసం అమెరికా చేస్తున్న భారీ ఖర్చు ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దివాలా తీయిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను పక్కన పెట్టి, కేవలం యుద్ధ తంత్రాల కోసం నిధులను మళ్లించడం విచారకరం.ఈ సైనిక విస్తరణ వల్ల ప్రపంచంలోని ఇతర దేశాలలో అభద్రతా భావం పెరుగుతోంది. అమెరికా తన భద్రత పేరుతో ఇతర దేశాల సరిహద్దుల్లో సైనిక కార్యకలాపాలు నిర్వహించడం వల్ల అనవసరమైన ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. ఈ వ్యూహం దీర్ఘకాలంలో అమెరికాకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఏకం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**సిలికాన్‌వ్యాలీ పతనం -చైనాఆధిపత్యం:**

గతంలో అమెరికా ప్రపంచానికే సాంకేతిక గురువుగా ఉండేది, కానీ నేడు చైనా అన్ని రంగాల్లో ముఖ్యంగా కృత్రిమ మేధస్సు మరియు ఆధునిక పరికరాల తయారీలో అమెరికాను అధిగమిస్తోంది. సిలికాన్ వ్యాలీ వంటి సాంకేతిక కేంద్రాలపై చైనా సాధిస్తున్న ఆధిక్యం అమెరికాకు మింగుడుపడటం లేదని జెఫ్రీ సాక్స్ పేర్కొన్నారు. చైనాతో ఆరోగ్యకరమైన పోటీని ఇవ్వలేక, అమెరికా అసంబద్ధమైన ఆంక్షలు విధిస్తూ వారిని అడ్డుకోవాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. చైనా సాధిస్తున్న సాంకేతిక విప్లవం ముందు అమెరికా యొక్క పాత పద్ధతులు పని చేయడం లేదు. సిలికాన్ వ్యాలీ ఆధిపత్యం ముగుస్తోందన్న భయంతో అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశానికే చేటు తెస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. కేవలం ఆంక్షల ద్వారా ఒక దేశ ప్రగతిని ఆపలేమని, అమెరికా తన పద్ధతిని మార్చుకోవాలని వారు సూచిస్తున్నారు.

**భవిష్యత్తు పరిణామాలు- మార్పు ఆవశ్యకత:**

అమెరికా ఇప్పుడు ఒక బహుళ ధృవ ప్రపంచంలో జీవిస్తోందన్న నిజాన్ని అంగీకరించలేకపోతోందని ఈ మేధావులు భావిస్తున్నారు. తామే సర్వాధికారులమని అనుకోవడం అమెరికా భ్రమ అని, ఇతర దేశాలతో కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని జెఫ్రీ సాక్స్ హితవు పలికారు. ప్రపంచం ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా అమెరికా తన విదేశీ విధానాలను సవరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అమెరికా తన అహంకారాన్ని వీడి, సహకార ధోరణితో వ్యవహరించకపోతే రాబోయే రోజుల్లో ఆ దేశం మరింత పతనం కాక తప్పదని వారు ఘాటుగా విమర్శించారు. అంతర్జాతీయ చట్టాలను గౌరవిస్తూ, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని మన్నించినప్పుడే అమెరికాకు పూర్వ వైభవం లభిస్తుంది. ఈ మేధావుల విశ్లేషణలు అమెరికా నాయకత్వానికి ఒక హెచ్చరిక లాంటివి అని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**తైవాన్‌విషయంలో అమెరికా జోక్యం:**

ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన అంశం తైవాన్. భౌగోళికంగా తైవాన్ అమెరికాకు వేల మైళ్ల దూరంలో ఉండగా, చైనాకు అత్యంత సమీపంలో ఉంది. జెఫ్రీ సాక్స్ మరియు జాన్ మీర్షెమర్ వంటి విశ్లేషకులు చెబుతున్నట్లుగా, తైవాన్ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవడం అనేది ఒక ప్రమాదకరమైన జూదం. చైనా తన "ఒకే చైనా" విధానంలో భాగంగా తైవాన్ను తన దేశంలో అంతర్భాగంగా పరిగణిస్తుంది. చైనా సైనిక శక్తి, ముఖ్యంగా నావికాదళం మరియు క్షిపణి వ్యవస్థలు ఇప్పుడు తైవాన్ జలసంధిని పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకోగల స్థితిలో ఉన్నాయి.అమెరికా తైవాన్కు ఆయుధాలు సరఫరా చేస్తూ ప్రోత్సహిస్తున్నప్పటికీ, వాస్తవానికి యుద్ధం సంభవిస్తే చైనాను అడ్డుకోవడం అమెరికాకు దాదాపు అసాధ్యం. చైనాకు ఉన్న భౌగోళిక సామీప్యత వల్ల వారు నిమిషాల వ్యవధిలో తైవాన్ను చుట్టుముట్టగలరు. అమెరికా తన నౌకాదళాన్ని అక్కడికి పంపేలోపే చైనా తన పట్టును బిగించే అవకాశం ఉంది. సిలికాన్ వ్యాలీకి కీలకమైన సెమీకండక్టర్ల తయారీలో తైవాన్ అగ్రస్థానంలో ఉన్నందున, చైనా దీనిని నియంత్రణలోకి తీసుకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే భయంతోనే వాషింగ్టన్ అక్కడ ఉద్రిక్తతలను పెంచుతోంది.

**భారత్ పట్ల అమెరికా నమ్మకద్రోహం:**

చారిత్రక పరిణామాలను గమనిస్తే, అమెరికా తన స్వార్థం కోసం మిత్రదేశాలను ఎలా వాడుకుని వదిలేస్తుందో అర్థమవుతుంది. ఇరాన్ విషయంలో భారత్కు అమెరికా పెద్ద షాక్ ఇచ్చింది. భారత్ ఇరాన్ నుండి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్న సమయంలో, ఏకపక్షంగా ఆంక్షలు విధించి భారత్ను ఇబ్బందుల్లోకి నెట్టింది. చాబహార్ ఓడరేవు వంటి వ్యూహాత్మక ప్రాజెక్టుల విషయంలో కూడా అమెరికా వైఖరి భారత్కు ఆటంకంగా మారింది. ఒకవైపు భారత్ను వ్యూహాత్మక భాగస్వామి అని పిలుస్తూనే, మరోవైపు భారత ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం అమెరికా నైజం.

ఆఫ్ఘనిస్తాన్ విషయంలో అమెరికా చేసిన పని మరింత దారుణం. దశాబ్దాల పాటు అక్కడ ఉండి, చివరకు భారత్కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, తాలిబన్లతో రహస్య ఒప్పందం చేసుకుని అమెరికా సైన్యం పారిపోయింది. దీనివల్ల ఆ ప్రాంతంలో భారత్ నిర్మించిన మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయి. ఆఫ్ఘనిస్తాన్ గడ్డను భారత్కు వ్యతిరేకంగా వాడుకోకుండా చూడటంలో అమెరికా పూర్తిగా విఫలమై, బాధ్యతారాహిత్యంగా వెనక్కి తగ్గింది. ఇది అమెరికా యొక్క "అవసరానికి వాడుకునే" ధోరణిని స్పష్టం చేస్తోంది.

**భారత దౌత్య పరిణతి -ప్రతీకారేచ్ఛ లేని విధానం:**

అమెరికా ఎన్నిసార్లు వెన్నుపోటు పొడిచినా, భారతదేశం ఎన్నడూ ప్రతీకార చర్యలకు దిగలేదు. భారత్ ఎల్లప్పుడూ ఒక సమతుల్య దేశంగా వ్యవహరిస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినప్పటికీ, భారత్ తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చింది. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తూనే, అమెరికాతో కూడా సత్సంబంధాలను కొనసాగించడం భారత్ యొక్క దౌత్య విజయానికి నిదర్శనం. అమెరికా అనాలోచితంగా ప్రవర్తిస్తున్నప్పటికీ, భారత్ మాత్రం శాంతియుత సహజీవనాన్నే కోరుకుంటోంది.

భారత్ ఇప్పుడు కేవలం ఒక దేశంపై ఆధారపడకుండా తన వాణిజ్యాన్ని మరియు భాగస్వామ్యాలను విస్తరించుకుంటోంది. ఆఫ్రికా దేశాలు, మధ్యప్రాచ్యం మరియు ఆగ్నేయ ఆసియా దేశాలతో కొత్త ఒప్పందాలు చేసుకుంటూ ఎగుమతులను పెంచుకుంటోంది. అమెరికా తన మిత్రదేశాలను శత్రువులుగా మార్చుకుంటున్న తరుణంలో, భారత్ మాత్రం అందరితో స్నేహంగా ఉంటూ గ్లోబల్ సౌత్ నాయకుడిగా ఎదుగుతోంది. ప్రతీకారం కంటే ప్రగతి ముఖ్యమని నమ్మే భారతదేశ వైఖరి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు -భారత్ పురోగతి:

ప్రస్తుతం అమెరికా తన అహంకార పూరిత నిర్ణయాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకతను మూటగట్టుకుంటోంది. కానీ భారత్ మాత్రం తన ఆర్థిక పునాదులను పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. అమెరికా విధిస్తున్న ఆంక్షలను తట్టుకుంటూనే, డిజిటల్ చెల్లింపులు మరియు స్వదేశీ తయారీ వంటి కార్యక్రమాల ద్వారా స్వావలంబన సాధిస్తోంది. ఇతర దేశాలు డాలర్ పై ఆధారపడటం తగ్గించాలని చూస్తున్న తరుణంలో, రూపాయిలో వాణిజ్యం చేయడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అవుతున్నాయి.అమెరికా తన పాతకాలపు ఆధిపత్య ధోరణిని వదలకపోతే, రాబోయే రోజుల్లో ఆ దేశం తన మిత్రులందరినీ కోల్పోయే ప్రమాదం ఉంది. భారత్ వంటి స్థిరమైన దేశాలు ఇప్పుడు ప్రపంచ క్రమాన్ని శాసించే స్థాయికి చేరుకున్నాయి. అమెరికా తన తప్పులను సరిదిద్దుకోకుండా, ఇంకా యుద్ధ తంత్రాలతోనే ప్రపంచాన్ని నడపాలని చూస్తే, అది ఆ దేశ పతనానికి ఆరంభం అవుతుంది. భారతదేశం మాత్రం తన సంయమనం మరియు సమతుల్య విధానంతో ప్రపంచ శాంతికి వెన్నెముకగా నిలుస్తోంది.

**అమెరికా కొత్త శత్రుత్వాలు -ఆత్మరక్షణలో మిత్రదేశాలు:**

ఇటీవలి కాలంలో అమెరికా తన అహంకారపూరిత నిర్ణయాల వల్ల ప్రపంచవ్యాప్తంగా కొత్త శత్రువులను కొనితెచ్చుకుంటోంది. కేవలం రష్యా, చైనాలే కాకుండా, గతంలో తనకు అత్యంత సన్నిహితంగా ఉన్న దేశాలతో కూడా అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. తన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి ఇతర దేశాల వాణిజ్యంపై ఆంక్షలు విధించడం, అంతర్జాతీయ ఒప్పందాల నుండి ఏకపక్షంగా తప్పుకోవడం వంటి చర్యల వల్ల అమెరికా పట్ల నమ్మకం సన్నగిల్లుతోంది. ముఖ్యంగా ఐరోపా దేశాలు కూడా ఇప్పుడు అమెరికా రక్షణ కవచంపై కాకుండా, తమ స్వంత రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం ప్రారంభించాయి.

డొనాల్డ్ ట్రంప్ వంటి నాయకులు అనుసరిస్తున్న "అమెరికా ఫస్ట్" విధానం వాస్తవానికి "అమెరికా అలోన్" (అమెరికా ఒంటరి) గా మారుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. మిత్రదేశాల ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం తన లాభం కోసమే పనిచేసే దేశంగా అమెరికా ముద్ర వేయించుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు అమెరికాకు ప్రత్యామ్నాయంగా ఇతర కూటములను వెతుక్కుంటున్నాయి. దీనివల్ల దశాబ్దాలుగా ఉన్న అమెరికా ఆధిపత్యం ఇప్పుడు బీటలు వారుతోంది. అమెరికా మరియు ఇతర పాశ్చాత్య దేశాల నుండి ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా, భారతదేశం తన స్వతంత్ర విదేశీ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం సమయంలో రష్యా నుండి చమురు కొనవద్దని అమెరికా హెచ్చరించినప్పటికీ, భారత్ తన ప్రజల ప్రయోజనాల కోసం రష్యా తోనే వాణిజ్యం కొనసాగించింది. అదే సమయంలో అమెరికాతో కూడా సాంకేతిక మరియు రక్షణ రంగాల్లో తన భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకుంది. ఇది భారత దౌత్య నైపుణ్యానికి ఒక నిదర్శనం.భారత్ ఇప్పుడు కేవలం కొన్ని దేశాలపై ఆధారపడకుండా, తన ఎగుమతులు మరియు దిగుమతుల కోసం ప్రపంచవ్యాప్తంగా కొత్త భాగస్వాములను వెతుక్కుంటోంది. ఆగ్నేయ ఆసియా దేశాలు, ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్య దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని చూస్తున్నా, భారత్ మాత్రం తన అభివృద్ధి పథంలో దూసుకుపోతూ, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.

**భారతదేశం సంయమన,సమతుల్య విధానం:**

చరిత్రలో అమెరికా భారత్ను అనేకసార్లు వెన్నుపోటు పొడిచినా, భారత్ ఎప్పుడూ ప్రతీకార చర్యలకు దిగలేదు. 1971 యుద్ధం సమయంలో పాకిస్తాన్కు మద్దతుగా నౌకాదళాన్ని పంపడం నుండి, ఇరాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ విషయాల్లో భారత్ను ఇబ్బందుల్లోకి నెట్టడం వరకు అమెరికా ఎన్నో తప్పులు చేసింది. అయినప్పటికీ, భారత్ ఒక బాధ్యతాయుతమైన దేశంగా వ్యవహరిస్తూ, ద్వేషం కంటే దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తోంది. ఇది భారత దేశం యొక్క సంస్కృతి మరియు గొప్పతనాన్ని చాటిచెబుతోంది.భారత్ ఏ దేశానికీ బానిసగా ఉండదు మరియు ఎవరికీ శత్రువుగా మారదు అనే సందేశాన్ని ప్రపంచానికి స్పష్టంగా పంపింది. ప్రతీకారం తీర్చుకోవడం వల్ల దేశ ప్రగతి కుంటుపడుతుందని భావించే భారత్, తన శక్తిని కేవలం అభివృద్ధిపైనే కేంద్రీకరిస్తోంది. అమెరికా వంటి దేశాలు విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్న తరుణంలో, భారత్ తన సంయమనంతో ప్రపంచ శాంతిని కాపాడే శక్తిగా ఎదుగుతోంది. ఈ సమతుల్య వైఖరే నేడు ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేస్తోంది. ప్రస్తుతం ప్రపంచం ఒక కీలక మార్పు దశలో ఉంది. అమెరికా తన పాత పద్ధతులను మార్చుకోకపోతే, అది ఆ దేశ పతనానికి దారితీస్తుంది. జెఫ్రీ సాక్స్ మరియు జాన్ మీర్షెమర్ వంటి మేధావులు హెచ్చరిస్తున్నట్లుగా, సైనిక శక్తితో ప్రపంచాన్ని శాసించే రోజులు పోయాయి. ఇప్పుడు ఆర్థిక సహకారం మరియు సాంకేతిక భాగస్వామ్యం మాత్రమే దేశాలను ఏకం చేయగలవు. భారతదేశం ఈ సత్యాన్ని గ్రహించి, అందరినీ కలుపుకుని పోయే దిశగా అడుగులు వేస్తోంది.తైవాన్ సంక్షోభం అయినా, ఆఫ్ఘనిస్తాన్ వైఫల్యం అయినా.. అమెరికా చేస్తున్న పొరపాట్లు భారతదేశానికి ఒక పాఠంలా మారాయి. స్వయం సమృద్ధి సాధించడం మరియు సొంత కాళ్లపై నిలబడటం ఎంత ముఖ్యమో భారత్ అర్థం చేసుకుంది. అందుకే నేడు రక్షణ రంగం నుండి అంతరిక్ష రంగం వరకు భారత్ సాధిస్తున్న విజయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాయి. అమెరికా విచక్షణారహితంగా వ్యవహరిస్తున్నా, భారత్ మాత్రం ఒక నిలకడైన శక్తిగా ఉద్భవించి,ప్రపంచానికి ఆశాకిరణంగా మారుతోంది.

అమెరికా ప్రస్తుతం అనుసరిస్తున్న మొండి వైఖరి మరియు ఏకపక్ష నిర్ణయాల వల్ల ఆ దేశం ప్రపంచ వేదికపై క్రమంగా ఒంటరి దేశంగా మారుతోంది. ఒకప్పుడు మిత్రదేశాలను కలుపుకొని పోయిన అమెరికా, నేడు తన స్వార్థం కోసం అంతర్జాతీయ ఒప్పందాలను కాలరాస్తూ, నమ్మకమైన భాగస్వాములను కూడా దూరం చేసుకుంటోంది. జెఫ్రీ సాక్స్ మరియు జాన్ మీర్షెమర్ వంటి మేధావులు హెచ్చరిస్తున్నట్లుగా, సైనిక బలంతో ప్రపంచాన్ని శాసించాలనుకోవడం ఇప్పుడు పనికిరాదు. అంతర్జాతీయ దక్షిణ దేశాలు మరియు భారత్ వంటి వర్ధమాన శక్తులు ఇప్పుడు అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, తమకంటూ ఒక స్వతంత్ర మార్గాన్ని నిర్మించుకుంటున్నాయి. అమెరికా తన అహంకారాన్ని వీడి, మారుతున్న ప్రపంచ క్రమాన్ని అంగీకరించి సహకార ధోరణితో వ్యవహరించకపోతే, భవిష్యత్తులో ఆ దేశం అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక ప్రభావం లేని ఒంటరి ద్వీపంలా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# పల్లె వర్సెస్ పట్టణం?!


ఫిరోజ్ ఖాన్
9640466464


తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఒక క్లిష్టమైన మలుపు వద్ద నిలిచి ఉంది, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ఓటర్లు ఇచ్చిన తీర్పు అధికార పార్టీకి మింగుడు పడటం లేదని, అందుకే ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలను వాయిదా వేసేందుకు కుట్ర జరుగుతోందని ప్రతిపక్షాలు గట్టిగా విమర్శిస్తున్నాయి. గెలిచిన సర్పంచులు డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయబోతుండగా, వెంటనే వెలువ డాల్సిన డిసెంబర్ 25 నాటి ఎంపిటీసీ షెడ్యూల్‌ను పక్కన పెట్టి మున్సిపల్ ఎన్నికల వైపు ప్రభుత్వం మొగ్గు చూపడం గమనార్హం. పల్లెల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు 126 మున్సిపాలిటీల్లో ఎన్నికలను ముందుగా నిర్వహించి, పట్టణ ఓటర్లను మేనేజ్ చేయవచ్చనే అంచనాతో సర్కార్ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ "పల్లె వర్సెస్ పట్టణం" వ్యూహం ప్రభుత్వ అభద్రతా భావానికి నిదర్శన మని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి తప్పించుకోవడానికే ఇటువంటి ఎత్తుగడలు వేస్తున్నా రని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.

**రైతు సంక్షేమం..** గ్రామీణ తెలంగాణలో ప్రభుత్వంపై వ్యతిరేకత రావడానికి ప్రధాన కారణం రైతులకు ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారడమేనని ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందకపోవడం, రుణమాఫీ ప్రక్రియలో అనేక సాంకేతిక సాకులు చూపి లక్షలాది మంది రైతులను అనర్హులుగా ప్రకటించడం పల్లెల్లో ఆగ్రహానికి దారితీసింది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ రైతు రోషన్ సదాశివు కేవలం ఒక లక్ష రూపాయల అప్పుతో మొదలై, అది 74 లక్షలకు చేరడంతో తన కిడ్నీని 8 లక్షలకు అమ్ముకున్న ఉదంతం ఇక్కడ చర్చనీయాంశమవుతోంది. పల్లె ఓటరు తమను నిలదీస్తాడనే భయంతోనే ప్రభుత్వం ఎంపిటీసీ ఎన్నికలను పక్కన పెట్టి పట్టణాల వైపు దృష్టి సారిస్తోందని, ఇది రైతన్నను మోసం చేయడమేనని బిఆర్ఎస్ మరియు బిజెపి నేతలు ధ్వజమెత్తుతున్నారు. కేవలం హైదరాబాద్ చుట్టుపక్కల మెరుపులు మెరిపిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను విస్మరించడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఇక్కడి రైతుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు హెచ్చరిస్తున్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ల సలహాలు లేకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం పంటల మార్పిడి గురించి మాట్లాడటం, రైతులకు భరోసా కల్పించడంలో వైఫల్యం చెందడం పల్లెల్లో ప్రభుత్వ గ్రాఫ్‌ను గణనీయంగా తగ్గించేశాయి.

**నిధుల మళ్లింపు ఆరోపణలు..** భారతదేశ రాజ్యాంగం కల్పించిన స్థానిక స్వపరిపాలన హక్కులను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, గ్రామాలకు అందాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను దారి మళ్లిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఐదంచెల పాలనా వ్యవస్థలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే చేరాలనే నిబంధన ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ నిధులు అందక సర్పంచులు అప్పులపాలవుతున్నారు. మరోవైపు 20 శాతం మండల పరిషత్‌లకు, 10 శాతం జిల్లా పరిషతలకు అందాల్సిన వాటాను కూడా ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయడం లేదని, స్థానిక ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం చేయడం వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ఇది పల్లె ప్రజల్లో తీవ్ర అసహనానికి దారితీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలు మరియు కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం, పట్టణాల్లో భారీ ప్రాజెక్టుల పేరుతో కాలయాపన చేస్తోందని, ఇది ప్రాంతీయ వివక్షను పెంచడమేనని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామాల అభివృద్ధి జరగాలన్న లక్ష్యం కాగితాలకే పరిమితమైందని, స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని వారు వాదిస్తున్నారు.

**ప్రచార ఆర్భాటాలు..** రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని చెబుతూనే, ప్రచార ఆర్భాటాల కోసం సుమారు 100 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందని ప్రతిపక్షాలు ఘాటుగా విమర్శిస్తున్నాయి. అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ పర్యటన కోసం సింగరేణి సంస్థ నుండి 10 కోట్లు, ఎంసిహెచ్ఆర్డి లో ప్రత్యేక కోర్టు కోసం 5 కోట్లు మళ్లించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల భవనాలు కూలిపోతున్నా, ఆసుపత్రుల్లో మందులు లేకపోయినా పట్టించుకోని ప్రభుత్వం, కేవలం బ్రాండింగ్ పేరుతో ఇటువంటి ఆడంబరాలకు ప్రాధాన్యత ఇవ్వడం దారుణమని వారు మండిపడుతున్నారు. మెస్సీ విడుదల చేసిన వీడియోలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆడిన దృశ్యాలు లేకపోవడం, కేవలం ఫోటోల కోసమే కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును ధారపోశారనడానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. పట్టణాల్లో ఇటువంటి మెరుపులు మెరిపించి ఓట్లు రాబట్టుకోవాలనే వ్యూహం పల్లె ప్రజలను అవమానించడమేనని, ప్రజల పన్నుల సొమ్ముకు జవాబుదారీతనం లేకపోవడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి పరాకాష్ట అని ప్రతిపక్ష నేతలు నిలదీస్తున్నారు.

**బీసీ రిజర్వేషన్ల వివాదం..** బీసీ కుల గణన మరియు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పట్ల కూడా ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు 50 శాతం లోపు నిబంధనల పేరుతో కాలయాపన చేయడం వెనుక బీసీ ఓట్లు చేజారిపోతాయనే భయం దాగి ఉందని వారు విమర్శిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎంపిటీసీ మరియు జెడ్పిటీసీ ఎన్నికల్లో గట్టి గుణపాఠం తప్పదని భావించే ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల సాకుతో తప్పించుకుంటోందని ఆరోపణలు వస్తున్నాయి. సామాజిక న్యాయం గురించి మాట్లాడే నాయకులు క్షేత్రస్థాయిలో అధికారాల బదలాయింపుకు వచ్చేసరికి వెనకడుగు వేయడం వారి ద్వంద్వ విధానాలకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, వారిని కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవాలని చూడటం సమంజసం కాదని, రాబోయే ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష నేతలు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల అంతిమ తీర్పు..** మొత్తానికి "పల్లె వర్సెస్ పట్టణం" అనే సమీకరణం ద్వారా తెలంగాణ రాజకీయాలను రెండుగా చీల్చాలని ప్రభుత్వం చూస్తోందని, ఇది అభివృద్ధికి ఎంతమాత్రం మంచిది కాదని ప్రతిపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. పల్లెల్లో వైఫల్యాలను పట్టణాల్లో ప్రచారాలతో



కప్పిపుచ్చలేరని, ఓటరు ప్రతి అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని వారు హెచ్చరిస్తున్నారు. స్థానిక ఎన్నికలను నిర్ణీత సమయంలో నిర్వహించకుండా, తమకు అనుకూలమైన చోట మాత్రమే ముందుగా జరపాలని చూడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై సర్కారుకు ఉన్న అపనమ్మకాన్ని సూచిస్తోంది. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా, కేవలం అధికారాన్ని కాపాడుకోవడం కోసమే వ్యూహాలు పన్నుతున్నారని, ఇది అంతిమంగా ప్రభుత్వ పతనానికే దారితీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పల్లె ఓటర్లు ఇప్పటికే తమ నిరసనను వ్యక్తం చేశారని, ఇప్పుడు పట్టణ ఓటర్లు కూడా వాస్తవాలను గ్రహించి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ప్రతిపక్షాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఏ ప్రభుత్వం కూడా ప్రజల ప్రాథమిక సమస్యలను విస్మరించి చిరకాలం అధికారంలో ఉండలేదని, రాబోయే తీర్పు ఈ విషయాన్ని మరోసారి నిరూపిస్తుందని వారు స్పష్టం చేస్తున్నారు.

## లోకాయుక్తను విజయవాడలోనే ఏర్పాటుచెయ్యాలి

అమరావతిని రాష్ట్రరాజధానిగా చెయ్యటంలో ముఖ్యఉద్దేశం రాష్ట్రానికి మధ్యలో ఉంటుందని. అలాగె అన్నిముఖ్యకార్యాలయాలు కూడా అమరావతిలోనే ఏర్పాటుచెయ్యాలి కదా !ఇపుడు లోకాయుక్తను కర్నూల్ లో ఏర్పటుచేస్తామని ప్రకటించటం రెండునాల్కల ధోరణికాదా !జగన్మోహనరెడ్డి మూడురాజధానులు అన్నదానానికి , ఇపుడు ఈప్రభుత్వం ముఖ్యమైన కార్యాలయాన్ని కుర్నూలులో ఏర్పాటుచెయ్యటానికి తేడాఏమికనిపించటంలేదు.
కర్నూలు కు రైలుసౌకర్యంలేదు.శ్రీకాకుళం , విశాఖనుండి కర్నూలు వెళ్ళాలంటే రెండురోజులముందుగా తయారుకావాలి.
పిర్యాదుదారులకు చాలా కష్టము.కావాలనుకుంటే కర్నూలులో లొకాయుక్త బ్రాంచి ఏర్పాటుచెయ్యవచ్చుకదా
మరి ప్రభుత్వం లోకాయుక్తను కర్నూలు లోపెట్టడం రాష్ట్రప్రజలను హింసించటమే !
అసలు ఇంతవరకు నూతన లోకాయుక్తను నియమించలేదు .%=×% చీఫ్ కమిషనర్ ను నియమించలేదు .
ఈకార్యాలయంలో కమిషనర్లు ఎలాపనిచేస్తున్నారో , ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినే నాధుడేలేదు.చట్టాన్ని కమిషనర్లే దుర్వినియోగపరుస్తున్నారు.అందుకుదాహరణ నిన్న ఒక కమిషనర్ మీద హైకోర్టు నాన్ బెయిలబుల్ వారెంటుఇచ్చింది.
ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రులు బాబాలకుసన్మానాలూ , అద్యాత్మికం , గుళ్లను ఉద్దరించటం , సనాతనం అంటు ఉపన్యాసాలు ఇస్తున్నారుతప్ప ఇలాంటివిషయాలను గాలికి ఒదిలేసినట్లుంది.


నాళ్లవెంకట సుబ్బయ్య 92906 17819

# బిజినెస్

## జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ సరికొత్త హెక్టర్



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఆల్-న్యూ ఎంజీ హెక్టర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఎస్‌యువి విభాగంలో బోల్డ్ డిజైన్, సాటిలేని సౌకర్యం, మార్గదర్శక సాంకేతికతతో డైనమిక్ డ్రైవింగ్ అనుభవంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేస్తుంది. ఈ ఆల్-న్యూ హెక్టర్ అద్భుతమైన లక్షణాలను కలిగి ఉంది, సరికొత్త ఫ్రంట్, రియర్ బంపర్ డిజైన్, కొత్త గ్రిల్ డిజైన్, విస్తృతమైన అల్లాయ్ వీల్స్ తో ఆకట్టుకుంటుంది. ఈ మోడల్ బయటి భాగం, సెలాడాన్ బ్లూ, పెర్ల్ వైట్ అనే రెండు కొత్త రంగులతో అందిస్తుంది. అంతేకాకుండా ఇంటీరియర్స్ 5-సీటర్ ట్రిమ్‌లో డ్యూయల్ టోన్ ఐస్ గ్రే థీమ్‌ను కలిగి ఉన్నాయి. 6 మరియు 7-సీటర్ ట్రిమ్‌లకు డ్యూయల్ టోన్ అర్బన్ టాన్ థీమ్ కలిగి ఉన్నాయి. ఇది మరింత ప్రీమియంగా ప్రతీ ఒక్కరినీ ఆహ్వానించే క్యాబిన్ ను సృష్టిస్తుంది. ఆల్-న్యూ ఎంజీ హెక్టర్ (శ్రేణి రూ 11.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది

## భారత శస్త్రచికిత్స రోబోట్ ఎఫ్‌డిఏ దాఖలు చారిత్రక ఘట్టం మైలురాయి



భారతదేశానికి చెందిన శస్త్రచికిత్స రోబోటిక్స్ సంస్థ ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ తమ దేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్రా శస్త్ర రోబోట్ వ్యవస్థకు అమెరికా నియంత్రణ సంస్థ ఎఫ్‌డిఏకు అనుమతి దరఖాస్తు సమర్పించడం ద్వారా కీలక ముందడుగు వేసింది. ఈ వ్యవస్థ సాధారణ, మూత్ర, పేగు, స్త్రీరోగ మరియు గుండె శస్త్రచికిత్సలకు అనువుగా రూపకల్పన చేయబడింది. తక్కువ ఖర్చుతో అధునాతన సాంకేతికతను అందించడం లక్ష్యంగా ఈ రోబోట్ ఇప్పటికే అనేక దేశాల్లో వేలాది శస్త్రచికిత్సల్లో విజయవంతంగా ఉపయోగించబడింది. ఈ ప్రయత్నం భారత వైద్య సాంకేతిక రంగానికి గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే మైలురాయిగా నిలుస్తోంది.

## ఓబెన్ ఎలక్ట్రిక్ ప్రీ సిరీస్ పెట్టుబడి సమీకరణ విజయగాథ



భారతదేశానికి చెందిన ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీ సంస్థ ఓబెన్ ఎలక్ట్రిక్ ప్రీ సిరీస్ పెట్టుబడి దశలో ఎనభై ఐదు కోట్ల రూపాయలను సమీకరించి తదుపరి వృద్ధి దశలోకి ప్రవేశించింది. ఈ పెట్టుబడితో దేశవ్యాప్తంగా విక్రయ కేంద్రాల విస్తరణ, కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, తయారీ సామర్థ్యాల పెంపుపై దృష్టి సారిస్తోంది. సంస్థ ఆర్థిక క్రమశిక్షణతో రెండు వేల ఇరవై ఆరు నాటికి వంద కోట్ల రూపాయల ఆదాయం, ఖర్చుల సమతుల్యత సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ సాంకేతికత, సమగ్ర తయారీ విధానం, వినియోగదారుల విశ్వాసంతో ఓబెన్ ఎలక్ట్రిక్ భారత ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలో కీలక స్థానం దక్కించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

## భారత విద్యార్థులకు గ్రేట్ స్కాలర్‌షిప్‌ల ప్రకటన



భారతీయ విద్యార్థుల కోసం రెండు వేల ఇరవై ఆరు-ఇరవై ఏడు విద్యా సంవత్సరానికి గ్రేట్ స్కాలర్‌షిప్‌లను బ్రిటిష్ కౌన్సిల్ ప్రకటించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్య కొనసాగించాలనుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు దేశవ్యాప్తంగా పన్నెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. వ్యాపార నిర్వహణ, ఆర్థిక శాస్త్రం, న్యాయం, విజ్ఞాన సాంకేతిక రంగాలు, మానవీయ శాస్త్రాలు, కళలు, సంగీతం మరియు నృత్యం వంటి విభిన్న విభాగాల్లో ఈ అవకాశాలు కల్పించబడుతున్నాయి. ప్రతి స్కాలర్‌షిప్ ద్వారా ఒక సంవత్సరం ట్యూషన్ ఫీజుకు గణనీయమైన ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ కార్యక్రమం భారతదేశం%-%యుకె మధ్య విద్యా మరియు సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి విద్య, నైపుణ్యాలు మరియు వృత్తి అవకాశాలు పొందేందుకు దోహదపడుతుంది.

## భారత ఊపిరితిత్తుల క్యాన్సర్ స్వరూప మార్పు



భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ రూపం గణనీయంగా మారుతోంది, అడెనోకార్సినోమా అనే రకం అత్యంత సాధారణంగా మారింది. ఒకప్పుడు పొగతాగిన వృద్ధ పురుషులకే పరిమితమైన వ్యాధిగా భావించిన ఈ క్యాన్సర్, ఇప్పుడు పొగతాగని మహిళలు మరియు యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తోంది. గాలి కాలుష్యం, వాహనాలు మరియు పరిశ్రమల నుంచి వెలువడే హానికర కణాలు, అలాగే భారతీయులలో ఎక్కువగా కనిపించే కొన్ని జన్యు మార్పులు ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ఈ క్యాన్సర్ నిశ్శబ్దంగా ఎదగడం వల్ల లక్షణాలు ఆలస్యంగా కనిపించి, చాలా సందర్భాల్లో చివరి దశలోనే గుర్తించబడుతోంది. అయితే ఆధునిక లక్ష్యిత చికిత్సలతో ఇప్పుడు ఇది పూర్తిగా నిరాశాజనక వ్యాధిగా కాకుండా నియంత్రించగలిగే స్థితిగా మారుతోంది. అందువల్ల పొగతాగని వారిలో కూడా శ్వాస సంబంధిత సమస్యలు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరం.

## సంవత్సరాంత వేడుకలకు కేఎఫ్సీ ప్రత్యేక విందు

సంవత్సరాంత వేడుకలను మరింత రుచికరంగా మార్చేందుకు కేఎఫ్సీ ప్రత్యేక ఎపిక్ విందును తీసుకొచ్చింది. ఈ ఆఫర్‌లో హాట్ అండ్ క్రిస్పీ చికెన్, ఎముకలేని చికెన్ స్ట్రిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, రుచికరమైన డిప్‌లు మరియు శీతల పానీయం వంటి అభిమాన వంటకాలు కుటుంబం, స్నేహితులతో కలిసి ఆస్వాదించేందుకు అందుబాటులో ఉన్నాయి. కేవలం ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయల నుంచి ప్రారంభమయ్యే ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో భోజనశాల మరియు టేక్ అవే సౌకర్యాలతో జనవరి నాలుగో తేదీ వరకు మాత్రమే లభిస్తుంది. ఈ ప్రత్యేక విందుతో సంవత్సరం చివరి ఆనందాన్ని మరింత ఘనంగా జరుపుకోవచ్చని కేఎఫ్సీ తెలిపింది.




## నాలుగోరోజూ నీరసమే.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత లాభపడ్డాయి. ఆఖర్లో మళ్లీ అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుని స్వల్ప నష్టాలు పరిమితమయ్యాయి. ఫైనాన్షియల్, టెక్నాలజీ, మెటల్ అనుబంధ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా.. ఆటో, మీడియా, ఫార్మా అండ్ కెమికల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

సెన్సెక్స్ ఉదయం 84,518.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,559.65) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,238.43 - 84,780.19 మధ్య కదలాడింది. చివరికి 77.84 పాయింట్ల నష్టంతో 84,481.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కేవలం 3 పాయింట్లు నష్టపోయి 26,815.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.26గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్,



హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 59.82 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,325 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

నిన్నటి మార్కెట్ నాలుగో రోజూ భారీ ఉద్యమం లేకుండా ఫ్లాట్‌గా ముగిసింది. సెన్సెక్స్ మరియు నిఫ్టీ సూచీలు ఉదయం నష్టాలతో ప్రారంభమయ్యాయి, కానీ తర్వాత మధ్యాహ్నంలో కొంత లాభం గమనించబడింది. కానీ చివరలో, అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు మళ్లీ స్వల్ప నష్టాల వద్ద నిలిచాయి. సెన్సెక్స్ 84,481.81 వద్ద 77.84 పాయింట్ల నష్టంతో ముగిసింది, నిఫ్టీ కేవలం 3 పాయింట్ల నష్టంతో 26,815.55 వద్ద నిలిచింది.

ఫైనాన్షియల్, టెక్నాలజీ మరియు మెటల్ రంగాలలోని షేర్లలో కొంత లాభం కనిపించినప్పటికీ, ఆటో, మీడియా, ఫార్మా మరియు కెమికల్ రంగాలలోని షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. సెన్సెక్స్‌లో టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్ మరియు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలతో ముగిశాయి, కానీ సన్‌ఫార్మా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్ మరియు ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో నిలిచాయి.అంతర్జాతీయంగా, బ్రెంట్ క్రూడ్ 59.82 డాలర్ల వద్ద కొనసాగుతున్నది, అలాగే బంగారం ఔన్సు 4,325 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ స్థిరంగా ఉంది. ఈ వాణిజ్య పరిణామాలు ఇండియాలోని స్టాక్ మార్కెట్ పై మిశ్రమ ప్రభావాన్ని చూపించాయి, ఫలితంగా సూచీలు పెద్దగా కదలకుండా, స్వల్ప నష్టాలలోనే ముగిశాయి.

## క్రోమాటిక్ డిసెంబర్ సేల్ లో అద్భుత ఆఫర్లు

డిసెంబర్ 15 నుండి జనవరి 4 వరకు క్రోమాటిక్ డిసెంబర్ సేల్ అన్ని క్రోమా స్టోర్లలో జరుగుతుంది. ఈ సేల్ ద్వారా వినియోగదారులు తమ ఇల్లు, ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి అవకాశం పొందుతున్నారు.

స్మార్ట్‌ఫోన్లలో ఐఫోన్ 16, ఐఫోన్ 15, సామ్‌సంగ్ %ూ%25 అల్ట్రా, వివో వి60 వంటి డివైసులు ప్రత్యేక ధరలలో అందుబాటులో ఉన్నాయి. ఈ ఆఫర్లతో ఇంషూరెన్స్ మరియు ఈఎంఐ సౌకర్యాలు కూడా ఉన్నాయి, దీని ద్వారా వినియోగదారులు తక్కువ బడ్జెట్‌లో కొనుగోలు చేయవచ్చు.ల్యాప్‌టాప్‌లు, టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్లు వంటి పరికరాల పై ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయి. మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4, 75" సామ్‌సంగ్ స్మార్ట్ టీవీ, వోల్టాస్ ఇన్వర్టర్ ఏసీ వంటి పెద్ద మోడల్స్ కూడా ప్రత్యేక ధరల్లో లభిస్తున్నాయి.

ఈ సేల్‌లో బ్యాంక్ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్ లతో వినియోగదారులు అధిక విలువైన కొనుగోళ్లు చేయవచ్చు. సేల్‌లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన బ్రాండ్లు, కేటగిరీలు మాత్రమే ఈ ఆఫర్లలో ఉంటాయి. స్టాక్ అందుబాటులో ఉన్నంత కాలం ఈ ఆఫర్లు కొనసాగుతాయి.

ఈ సేల్ ద్వారా వినియోగదారులు తమ ఇంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కొత్తగా మార్చుకోవడానికి, ఫెస్టివల్ సమయంలో వాయిదా పెట్టిన కొనుగోళ్లను పూర్తి చేసుకోవడానికి అవకాశం పొందుతున్నారు. ఇది 2025 చివరికి జీవనశైలి ను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి చక్కటి అవకాశం.క్రోమా ప్రతీ కస్టమర్ కోసం విలువ ఆధారిత, సౌకర్యవంతమైన ఆఫర్లు ఇవ్వడంలో విశ్వసనీయత కలిగిన రిటైల్ బ్రాండ్ గా కొనసాగుతుంది. క్రోమ్టాస్టిక్ డిసెంబర్ సాల్ వినియోగదారులకు ఒకే చోట అన్ని పెద్ద మరియు చిన్న ఎలక్ట్రానిక్ పరికరాల పై అత్యుత్తమ డీల్స్ అందిస్తుంది.




## తెలంగాణ 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక స్థితి



బ్రిక్‌వర్క్ రేటింగ్స్ ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 2025 నుండి 2034 మధ్య సంవత్సరానికి సుమారు 12-13 శాతం వృద్ధి రేటుతో ఉండనుందని అంచనా వేస్తోంది. పరిశ్రమలు, సేవల రంగం, మౌలిక వసతులలో పెట్టుబడులు రాష్ట్ర వృద్ధికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఎఫ్వై25లో రాష్ట్ర వాస్తవ జీడీపీ వృద్ధి 8.1% రికార్డ్ చేయబడింది, ఇది దేశీ సగటు 6.5% కంటే ఎక్కువ. ఎఫ్వై26లో రాష్ట్రంలో ధరల స్థిరత్వం కొనసాగింది, లాంటి ఆహార ధరల తగ్గింపు, జీఎస్టీ రేట్ల తగ్గింపు, సరఫరా పరిస్థితులు దీనికి కారణమని రేటింగ్ సంస్థ తెలిపింది.

రాష్ట్రంలో సేవల రంగం ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతోంది, రాష్ట్ర జీఎస్వీఎలో దాదాపు రెండు-మూడు భాగాలు సేవల రంగం నుంచి వస్తున్నాయి. ప్రభుత్వ నేతృత్వంలో మౌలిక వసతులు, ఐటీ, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలలో పెట్టుబడులు వృద్ధిని నిర్ధారిస్తున్నాయి. యువ, నైపుణ్య కలిగిన శ్రామిక శక్తి మరియు తక్కువ రుణాల వలన ఆర్థిక వాతావరణం రాష్ట్రానికి దీర్ఘకాలిక మరియు సుస్థిర వృద్ధికి దోహదపడుతోంది.

భారతదేశంలో క్రెడిట్ రేటింగ్ పరిస్థితి కూడా మెరుగ్గా ఉంది, హెచ్1ఎఫ్వై26లో అప్‌గ్రేడ్లు డౌన్‌గ్రేడ్లను మించినాయి. మౌలిక వసతుల రంగం అత్యంత శక్తివంతమైన వృద్ధి చూపుతోంది, అయితే ఎగుమతి ఆధారిత రంగాలు అమెరికా-భారత వియాపార ఒప్పందం ఆలస్యం కారణంగా కొంత ప్రభావం పొందాయి. ఇన్విట్‌లు రూపంలో కొత్త పెట్టుబడి మార్గాలు రోడ్, పవర్, ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల ఖర్చులను తగ్గించాయి.

కంపెనీల క్రెడిట్ రేటింగ్‌లో అప్‌గ్రేడ్లకు కారణాలు: ప్రభుత్వ పెట్టుబడులు, దృఢమైన దేశీయ డిమాండ్, ఆరోగ్యవంతమైన కార్పొరేట్ బెలెన్స్‌షీట్లు. డౌన్‌గ్రేడ్లకు కారణాలు: అమెరికా టారిఫ్‌లు, గ్లోబల్ డిమాండ్ తగ్గుదల, వనరుల ధరల పెరుగుదల. ఆర్బిఐ రేటు తగ్గింపు మరియు దృఢమైన లిక్విడిటీ పరిస్థితులు సానుకూల క్రెడిట్ భావనకు తోడ్పడుతున్నాయి, అయితే భౌగోళిక మరియు అంతర్జాతీయ సవాళ్లను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## భవిష్యత్తు నైపుణ్యాల కోసం ఎన్ఎస్ఈ అకాడమీ-హెచ్‌సిఎల్‌టెక్ భాగస్వామ్యం

ఎన్ఎస్ఈ అకాడమీ, భారత జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆధీన సంస్థ, హెచ్‌సిఎల్‌టెక్ తో భాగస్వామ్యం చేసుకుని భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అందించే సర్టిఫికేట్ కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమాలు టెక్నాలజీ, ఫైనాన్స్ మరియు ఫిన్‌టెక్ రంగాల్లోని విద్యార్థులు మరియు ప్రొఫెషనల్‌లను డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సిద్ధం చేయడం లక్ష్యంగా రూపొందించబడ్డాయి. కార్యక్రమాలు భారత్, మధ్య ప్రాచ్య మరియు దక్షిణ ఆసియా ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి.

భాగస్వామ్యం ద్వారా, సంస్థలు, విశ్వవిద్యాలయాలు భవిష్యత్తుకు సిద్ధమైన వర్క్‌ఫోర్స్ ను సృష్టించగలుగుతాయి. ఎన్ఎస్ఈ అకాడమీ యొక్క ఫైనాన్స్ మరియు ఫిన్‌టెక్ నైపుణ్యాలు హెచ్‌సిఎల్‌టెక్ యొక్క డిజిటల్ పరిష్కార సామర్థ్యాలతో కలిపి, ఏఐ, డేటా, సైబర్‌సెక్యూరిటీ, క్యాపిటల్ మార్కెట్స్, రిస్క్ మేనేజ్మెంట్ వంటి కోర్సులను అందిస్తుంది. కెరీర్ షేపర్ా ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్‌లు ప్రత్యక్ష అనుభవాన్ని పొందతారు.

భవిష్యత్తులో, భాగస్వామ్యం ద్వారా వివిధ నైపుణ్యాలపై ప్రొఫెషనల్ క్రెడెన్షియల్ ప్రోగ్రాములు ప్రారంభించబడతాయి. యూనివర్సిటీలు మరియు కార్పొరేట్లు ఈ కోర్సులు మరియు మాడ్యూల్స్ ను తమ విద్యా లేదా ఎల్%డ%డి కార్యక్రమాల్లో చేర్చుకోవచ్చు. ప్రత్యేకంగా బిఎఫ్ఎస్ఐ

బిఎఫ్ఎస్ఐ రంగంలో ఏఐ ఆధారిత మార్పులు, ఇన్నోవేషన్ కు సంబంధించిన ప్రోగ్రాములు కూడా అందుబాటులో ఉంటాయి.

ఈ భాగస్వామ్యం ఎన్ఎస్ఈ అకాడమీ యొక్క ఫైనాన్స్ మార్కెట్ నైపుణ్యాలు మరియు హెచ్‌సిఎల్‌టెక్ యొక్క టెక్నాలజీ నిపుణతలను కలిపి విద్యార్థులు, ప్రొఫెషనల్‌లను భవిష్యత్తు పనికి సిద్ధం చేస్తుంది.ఎన్ఎస్ఈ అకాడమీ, బిఎఫ్ఎస్ఐ

బిఎఫ్ఎస్ఐ మరియు ఫిన్‌టెక్ రంగాల్లో పరిశ్రమ-నిబంధిత నైపుణ్యాలను అందిస్తూ, యువతలో ఆర్థిక సాక్షరతను పెంపొందించడానికి ప్రత్యేకంగా పనిచేస్తుంది.



## ఐటీసీ హోటల్స్ స్టోరీఐ జవాయి-గిర్ ప్రాంతాల్లో విస్తరణ



ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ తమ బొటీక్గా బ్రాండ్ "స్టోరీఐ"ను భారతదేశంలో ప్రముఖ వన్యప్రాణి ప్రాంతాలలో విస్తరిస్తున్న ప్రకటించింది. జవాయి, రంథంబోర్, ధారి గిర్ మరియు ససాన్ గిర్ లో స్టోరీఐ రిట్రీట్లు ప్రారంభమవుతాయి. ఈ విస్తరణ ద్వారా ప్రకృతి కేంద్రిత, అనుభవాత్మక అతిథ్యాన్ని అందిస్తూ, భారత వన్యప్రాణి పర్యాటక రంగానికి నూతన రూపం ఇవ్వడమే లక్ష్యం.

జవాయి లో 15 గెస్ట్‌రూములు మరియు ప్రీమియం టెంట్స్ తో స్టోరీఐ ఆసరా ఏర్పాటు చేయబడింది. అల్లెలోఅవునుపర్ట్స్ చూడవచ్చు, పక్షులు, రాకీ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాంతం మెంత్తం సంవత్సరమూ ఆకర్షణీయంగా ఉంటుంది. రంథంబోర్ లో 40-కీ బొటీక్గా రిట్రీట్ వన్యప్రాణుల, ముఖ్యంగా రాయల్ బెంగాల్ టైగర్ కి సమీపంలో ఏర్పాటు అవుతుంది.

ససాన్ గిర్ లో 26 గెస్ట్‌రూములు గల స్టోరీఐ వన్యప్రాణి సాంక్షనరీలో, మామిడి తోటల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. ధారి గిర్ లో 60 విశాలమైన గెస్ట్‌రూములతో సహజ వన్యప్రాణి పరిసరాల్లో శాంతియుత, విశ్రాంతి యుక్త వసతి ఇవ్వబడుతుంది. ప్రతి రిట్రీట్ స్థానిక జీవవైవిధ్యం, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబిస్తుంది.స్టోరీఐ బ్రాండ్ 2022 నుండి వేగంగా విస్తరిస్తోంది, 21 ఆస్తులు, 1000ం కీలు (ఆపరేటింగ్ మరియు పైప్‌లైన్) ఉన్నాయి. ప్రతి స్టోరీఐ గెస్ట్‌కి ఒక ప్రత్యేక కథను చెబుతూ, సాంస్కృతిక, సామాజిక మరియు ప్రకృతిపరిసరాల అనుభవాన్ని అందిస్తుంది. ఐటీసీ హోటల్స్ ఈ విస్తరణతో పర్యాటక అనుభవాలను పునర్ నిర్వచిస్తూ, ప్రకృతి మరియు స్థానిక సమాజాలకు మౌలిక కట్టుబాటును చూపుతోంది.

## గ్రోవ్ మల్టీక్యాప్ ఫండ్ బెన్చ్‌మార్క్‌ను అధిగమించింది

గ్రోవ్ మల్టీక్యాప్ ఫండ్ డిసెంబర్ 2024 లో ప్రారంభమై ఒక సంవత్సరంలోనే మల్టీక్యాప్ కేటగిరీ లో సార్వత్రికంగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఫండ్, మార్కెట్ లో ఉన్న తేడాల, లాభాల పునరుద్ధరణలో అసమానత, గ్లోబల్ అనిశ్చితత వంటి పరిస్థితుల మధ్య కూడా బెన్చ్‌మార్క్‌ను అధిగమించింది. మొదటి సంవత్సరం ముగిసినప్పుడు ఈ ఫండ్ 8.01% రాబడిని అందించింది, దీని బెన్చ్‌మార్క్ నిఫ్టీ 500 మల్టీక్యాప్ 50-25-25 ఇండెక్స్ కంటే ఎక్కువ. సమస్యాత్మక మార్కెట్ పరిస్థితుల్లో, హెడ్‌లైన్ ఈక్విటీ ఇండెక్సులు సన్నివేశాలుగా వినయపూర్వకమైన రాబడులు చూపించాయి. నిఫ్టీ 50 4.83% పెరిగినప్పటికీ,నిఫ్టీ 500 కేవలం 0.93% మాత్రమే పెరిగింది. మధ్య మరియు చిన్న క్యాప్ కంపెనీలలో పరిస్థితి మరింత నెమ్మదిగా ఉంది, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 0.45% మాత్రమే పెరిగింది,నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 10.99% తగ్గింది. ఈ నేపథ్యంలో గ్రోవ్ ఫండ్ తన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది.

ఫండ్ పోర్ట్‌ఫోలియో ప్రత్యేకత, భారత ఆర్థిక వ్యవస్థలో కొన్ని స్థిరమైన నిర్మాణాత్మక థీమ్‌లు నుండి లాభపడేలా నిర్మించబడింది. ఈ థీమ్‌లు లో ప్రీమియమైజేషన్, మూలధన వ్యయం మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్షియలైజేషన్ ప్రధానంగా ఉన్నాయి. ఫండ్ ఆటోమొబైల్, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బ్యాంకులు, ఇన్సూరెన్స్ మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో పెట్టుబడులు చేసింది.

రెండవ సంవత్సరంలో, గ్రోవ్ మల్టీక్యాప్ ఫండ్ వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్లలో ఉన్న ఉన్నత నాణ్యత అవకాశాలను గుర్తించి, దీర్ఘకాలిక భారత ఆర్థిక వృద్ధిలో భాగం అవుతుంది. ఫండ్ నిర్వాహకులు మిస్టర్ అనుపమ్ తివారీ మరియు మిస్టర్ సప్తర్షి చటర్జీ, విలువ గురించి స్పృహ ఉన్న మరియు డిసిప్లిన్డ్ పెట్టుబడి విధానాన్ని కొనసాగిస్తున్నారు, తద్వారా పెట్టుబడిదారులకు స్థిరమైన లాభాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు.

### హిందూజా కుటుంబం జ్ఞాపకార్థం ప్రార్థన సమావేశం నిర్వహించింది



డిసెంబర్ 2025లో ముంబైలో గోపీచంద్ పి. హిందూజా స్మృతికి ఒక ప్రార్థన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత పారిశ్రామిక నాయకులు, రాజకీయ రంగంలోని ప్రతినిధులు, దౌత్యవర్గ సభ్యులు, ప్రముఖ సినిమా వ్యక్తులు పాల్గొన్నారు. పరమార్థ నికేతన్ యొక్క చిదానంద సరస్వతి మరియు ఇతర మిత్రులు, సన్నిహితులు ఆయన బహుముఖ వ్యక్తిత్వాన్ని స్మరించారు. అనురాధ పౌడ్వాల్, నితిన్ ముకేష్, మోహిత్ లాల్వాని వంటి ప్రసిద్ధ గాయకులు జిపి హిందూజా ఇష్టమైన భజనాలు మరియు ఆయన స్నేహితుడు, సినీ మహానటి రాజ్ కపూర్ కు సంబంధించిన పాటలను ప్రదర్శించారు.భజనాలతో పాటు ఆయన జీవిత విశేషాలను, ముఖ్యమైన ఘట్టాలను గుర్తుచేసే చిన్న వీడియో ప్రదర్శనలు కూడా జరిగాయి.పూజా మరియు ధ్యాన కార్యక్రమాలు కుటుంబ సభ్యులు, మిత్రులు కలిసి నిర్వహించారు.చిదానంద సరస్వతి వంటి ఆధ్యాత్మిక నేతలు, ఆయన విలువలు, సద్గుణాలు, సమాజంలో చేసిన ప్రతిష్టాత్మక సేవలను వివరించారు.కుటుంబ సభ్యులు, యువత, భవిష్యత్ వ్యాపార నాయకులు కోసం ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు.

## హైదరాబాద్‌లో డెలివరీ ఆన్‌డిమాండ్ సేవ ప్రారంభం




భారతదేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ డెలివరీ, హైదరాబాద్ నగరంలో డెలివరీ డైరెక్ట్ యాప్ ద్వారా ఆన్‌డిమాండ్ ఇంట్రాసిటీ షిప్పింగ్ సేవలను ప్రారంభించింది. ఈ సేవ ద్వారా బుకింగ్ చేసిన పదిహేను నిమిషాల్లోపే పికప్ సౌకర్యం లభించనుంది. చిన్న వ్యాపారాలు, ప్రత్యక్ష వినియోగదారుల బ్రాండ్‌లు మరియు స్థానికంగా వేగవంతమైన సరుకు రవాణా అవసరమైన వారికి ఇది ఎంతో ఉపయోగకరం. రియల్ టైమ్ ట్రాకింగ్, నగరమంతటా విస్తరించిన నెట్‌వర్క్, చిన్న పార్శిళ్లకు ద్విచక్ర వాహనాలు నుంచి పెద్ద సరుకుల కోసం మూడు, నాలుగు చక్రాల వాహనాల ఎంపికలు ఈ సేవ ప్రత్యేకతలు. ఈ ప్రారంభంతో డెలివరీ సంస్థ తన నగరాంతర్గత సేవలను మరింత విస్తరించి, పెరుగుతున్న వినియోగదారుల అవసరాలను సమర్థంగా తీర్చే దిశగా ముందడుగు వేసింది.

## పండుగల్లో ఫ్లిప్‌కార్ట్ సరఫరా శృంఖల శక్తి




రెండువేల ఇరవై ఐదు పండుగ కాలంలో ఫ్లిప్‌కార్ట్ తన బలమైన సరఫరా శృంఖల ద్వారా దేశవ్యాప్తంగా విశేష విజయాలు సాధించింది. అధిక సాంకేతికత ఆధారిత వ్యవస్థలతో వేగవంతమైన డెలివరీలు నిర్వహిస్తూ, రోజుకు లక్షలాది ఆర్డర్లను సమర్థంగా పూర్తి చేసింది. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్డర్లు అధికంగా ఉండటం భారతదేశం అంతటా డిజిటల్ కొనుగోళ్ల విస్తరణను చూపిస్తుంది. ఈ కాలంలో నాలుగు లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలను సృష్టించి, మహిళలు మరియు విభిన్న వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించింది. ఆధునిక సాంకేతికత, నైపుణ్య శిక్షణ, సమగ్ర ఉపాధి విధానాలతో ఫ్లిప్‌కార్ట్ పండుగల ఆనందాన్ని కోట్లాది కుటుంబాలకు చేరవేసింది.

## హైదరాబాద్‌లో ఆటా 2.0 నృత్య ఆడిషన్లు

తెలుగు టెలివిజన్‌లో నృత్య ప్రతిభకు వేదికగా నిలిచిన ఆటా కార్యక్రమం కొత్త సీజన్‌తో తిరిగి రానుంది. జీ తెలుగు నిర్వహిస్తున్న ఆటా 2.0 కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆడిషన్లు జరుగుతుండగా, హైదరాబాద్‌లో డిసెంబర్ ఇరవై ఒకటో తేదీన ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అమీర్‌పేట్‌లోని శ్రీ సారథి స్టూడియోలో ఘనంగా ఎంపికలు నిర్వహించనున్నారు. పద్దెనిమిది నుంచి అరవై సంవత్సరాల వయస్సు గల నృత్యాభిమానులు ఇందులో పాల్గొనవచ్చు. ప్రత్యక్షంగా హాజరుకాలేని వారు వాట్సాప్ ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్‌లో నృత్య వీడియోలు పంపించి నమోదు చేసుకోవచ్చు. తమ నృత్య ప్రతిభను ప్రదర్శించి ప్రతిష్టాత్మక వేదికపై నిలిచే అరుదైన అవకాశాన్ని జీ తెలుగు ఈ కార్యక్రమం ద్వారా అందిస్తోంది.




## మాయ ఫిల్మ్ అంతర్జాతీయ ఘన విజయాన్ని సాధించింది



హైదరాబాద్: అనర్పూర్ణ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ఫిల్మ్ మాయ అనేక జాతీయ, అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో అధికారిక ఎంపికలు, సెమీఫైనల్ గుర్తింపులు మరియు అవార్డులు పొందుతూ కళాశాల మరియు చిత్రసిబ్బందికి గర్వకారణమైంది. స్వర్ణ రేఖా ప్రభు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కలల ద్వారా వ్యక్తిగత భావోద్వేగాలను, సృజనాత్మక ధైర్యాన్ని, సమూహ సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. అసోసియేట్ మరియు అసిస్టెంట్ దర్శకులు, సినిమాటోగ్రాఫర్, ఎడిటర్, సౌండ్ డిజైనర్, ప్రొడక్షన్ డిజైనర్, వివిఎఫ్‌ఎక్స్ మరియు పోస్టర్ డిజైనర్ల సహకారంతో మాయ సృష్టించబడింది. అనర్పూర్ణ కళాశాల డైరెక్టర్ అమల అక్కినేని తెలిపినట్లుగా, విద్యార్థుల క్రియేటివ్ సామర్థ్యం, శ్రద్ధ మరియు అద్భుతమైన కథల సృష్టికి స్వేచ్ఛను ప్రోత్సహించడం ఈ విజయానికి మూల కారణం. మాయ 44వ విజిఐకె ఇంటర్నేషనల్ స్టూడెంట్ ఫిల్మ్ ఫెస్టివల్, క్వాలా లంపూర్ అంతర్జాతీయ చలనచిత్ర అవార్డులు, చెన్నై అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం, ఇండియా అంతర్జాతీయ స్టార్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు వంటి ప్రతిష్టాత్మక ఫెస్టివల్స్‌లో గుర్తింపు పొందింది.

## పరిశుభ్ర ప్రకృతి కోసం పెద్ద పులుల సంరక్షణ



న్యూఢిల్లీ: పీడబ్ల్యూసీ ఇండియా మరియు ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్స్ అలయన్స్ ప్రపంచంలోని ఏడు పెద్ద పులుల జాతులను - పులి, సింహం, చిరుత పులి, స్నో లియోపర్డ్, చీతా, ప్యూమా మరియు జాగ్వార్ రక్షించడానికి 2025 నుండి సహకారం ప్రారంభించాయని ప్రకటించారు. ఈ భాగస్వామ్యం ద్వారా వన్యప్రాణుల సంరక్షణా వ్యూహాలను రూపొందించడం, స్థానిక సమాజాలను శక్తివంతం చేయడం, అవగాహన పెంచడం, ఫీల్డ్ ప్రోగ్రామ్‌లకు మద్దతు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టబడతాయి. పీడబ్ల్యూసీ ఇండియా మరియు IBCA కలిసి వచ్చే ఏడాదిలో మూడు ప్రధాన సంరక్షణ కార్యక్రమాలు - అంతర్జాతీయ సమావేశం, జాతీయ వర్క్‌షాప్, వెబినార్ - నిర్వహించగా, శాస్త్రవేత్తలు, పాలసీ మేకర్లు, కమ్యూనిటీ గ్రూప్‌లు పాల్గొని సమస్యలను పంచుకుంటారు. ఈ భాగస్వామ్యం భారతదేశంలోని విజయవంతమైన పెద్ద పులుల సంరక్షణ విధానాలను ఆఫ్రికా, దక్షిణ అమెరికా మరియు సౌత్ ఆసియా వంటి ప్రాంతాలకు మోడల్గా మార్చడానికి, వన్యప్రాణుల వాసస్థలాలను మెరుగుపరచడానికి, మనుషులు-వన్యప్రాణుల మధ్య సంకర్షణ తగ్గించడానికి దోహదపడుతుంది.

## హెల్తియం మెడ్టెక్ సర్జికల్ విస్తరణ

గ్లోబల్ మెడికల్ టెక్నాలజీ కంపెనీ హెల్తియం మెడ్టెక్, పారామౌంట్ సర్జిమెడ్ లిమిటెడ్‌లో నియంత్రణ వాటా కొనుగోలు చేసి, భారతదేశంలో అత్యాధునిక సర్జికల్ కన్స్యూమబుల్స్ వ్యాపారాన్ని విస్తరించింది. ఈ సముపార్జన ద్వారా, హెల్తియం సర్జికల్ బ్లేడ్స్, డర్మల్ బయోప్సీ ఉత్పత్తుల విభాగంలో తన ప్రావీణ్యాన్ని పెంచుతోంది. పారామౌంట్ యొక్క మోసిన ఉత్పత్తి సామర్థ్యం, 100క్రోకుల కస్టమర్లు, 100కంటే ఎక్కువ దేశాల్లో ఎగుమతులు, ఇయు ఎండిఆర్ యుఎస్ఎఫ్డిఎ వంటి అంతర్జాతీయ నిబంధనలు హెల్తియం తో కలసి గ్లోబల్ మార్కెట్‌లో సేవా నాణ్యత, నూతన ఆవిష్కరణలను వేగవంతం చేస్తాయి. ఈ భాగస్వామ్యం భారత మెడ్టెక్ పరిశ్రమలో స్థిరమైన వృద్ధి, విస్తృత సర్జికల్ పరిష్కారాలను అందించడానికి దోహదపడుతుంది.

## చలికాలంలో చర్మ సంరక్షణ అవసరం



చలికాలంలో ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువగా ఏర్పడుతాయి, కేవలం మోన్సూన్ సమస్యగా కాదు. చలికాలంలో పొడి వాతావరణం చర్మాన్ని హల్చల్ చేస్తుంది, చిన్న రాకాలు ఏర్పడి ఫంగల్ కణాలకు అవకాశం ఇస్తాయి. మల్టీ-లేయర్డ్ లేదా ఘనమైన బట్టలు స్వెట్‌ను కుదించడంతో గోళం, మోచేతులు, కాళ్లలో తేమ పెరుగుతుంది, ఫంగల్ వృద్ధికి అనుకూలం అవుతుంది. చలికాలంలో సురక్షితమైన శరీర శుభ్రత, పూర్తి పొడి చేసుకోవడం, మాయిశ్చరైజర్ ఉపయోగించడం, ఆంటీఫంగల్ క్రీములు లేదా పౌడర్ స్ప్రేలు వాడడం కీలకం. జిమ్, ఆఫీసులు, షేర్ చేసే స్థలాల్లో ఇన్డోర్ వాతావరణం కారణంగా వ్యాప్తి సులభం. కాబట్టి, శీతాకాలంలో ఫంగల్ ఇన్ఫెక్షన్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, ప్రివెంటివ్ కేర్ పాటించడం అత్యంత అవసరం.




# భారత్ ఆర్థికంగా పురోగమిస్తోంది



● ఒమన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. ● ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం
● భారత్-ఒమన్ వ్యాపార సదస్సులో ప్రధాని మోదీ ● ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో సరదాగా గడిపిన ప్రధాని ●ప్రధానికి ఒమెన్ అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీః ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇది దేశ ప్రజలకు,భవిష్యత్తుకు పెద్ద సానుకూల సంకేతం అని ఆయన అన్నారు. ఒమన్ పర్యటనలో భారతీయ విద్యార్థులకు ప్రసంగిస్తున్న సందర్భంలో మోదీ ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు.

మస్కట్లోని మైత్రి పర్వ్ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విభిన్న సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో కూడా, భారత్ ఈ వేగవంతమైన అభివృద్ధిని సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న మైత్రి సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని కూడా ఆయన తెలిపారు.

అంతకుముందు మస్కట్లో భారత్-ఒమన్ వ్యాపార సదస్సులో మోదీ ప్రసంగించారు. "మన దేశాల మధ్య సంబంధాలు విశ్వాస పునాదిపై స్థిరపడినవి. స్నేహ బలంపై మనం ముందుకు సాగాము. కాలక్రమేణా ఈ బంధం మరింత బలపడింది.నేడు మన దౌత్య సంబంధాలు 70సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి.ఇది కేవలం వేడుక మాత్రమే కాదు,ఇది ఒక మైలురాయి. మన శతాబ్దాల వారసత్వాన్ని ఒక సుసంపన్నమైన భవిష్యత్తు వైపు తీసుకువెళ్లాలి."అని మోదీ ఆకాంక్షించారు. సముద్రం రెండు చివర్ల చాలా దూరంలో ఉంటాయని.. అయితే అరేబియా సముద్రం మాండవి.. మస్కట్ల మధ్య ఒక బలమైన వారధిగా నిలిచింది.ఈ వంతెన ద్వారా మన సంబంధాలు, సాంస్కృతిక,ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అయ్యాయి.సముద్రపు అలలు మారినప్పటికీ, భారతదేశం-ఒమన్ స్నేహం ప్రతి అలతో మరింత బలపడుతోంది,"అని మోదీ చెప్పారు.

అమెరికా, చైనా తర్వాత ఇది మూడో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో సోమవారం జోర్డాన్ చేరారు.అక్కడ ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఇథియోపియాకు వెళ్లిన ఆయనకు అక్కడ కూడా గౌరవ మర్యాదలు దక్కాయి. ప్రస్తుతం ఒమన్లో ఉన్న మోదీ,మూడు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందాలను కుదిరాయని ఆయన తెలిపారు. అమెరికా, చైనా తర్వాత ఇది మూడో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం కావడం విశేషం. బుధవారం ఒమన్ చేరుకున్న వెంటనే,ఉప ప్రధాని సయ్యిద్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సయిద్తో మోదీ సమావేశమై, ద్వైపాక్షిక,ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ల్ఫ్ ప్రాంతంలో భారత్ తన ఆర్థిక ఉనికిని చాటుకోవడానికి, వాణిజ్య మార్గాలను విస్తరించుకోవడానికి ఈ ఒప్పందం ఎంతో కీలకంగా మారుతుంది. ముఖ్యంగా ఇంధన భద్రత, రవాణా సౌకర్యాలు, విదేశీ నిధుల ప్రవాహం వంటి అంశాల్లో ఒమన్తో స్నేహం భారత్కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ చారిత్రాత్మక ఒప్పందం వల్ల భారతీయ వస్తువులు, సేవలకు ఒమన్ మార్కెట్లో అడ్డంకులు తొలగిపోతాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 10.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. సుమారు 6,000 పైగా ఉమ్మడి వ్యాపార సంస్థలు ఒమన్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ కొత్త ఒప్పందంతో భారతీయ ఉత్పత్తులపై ఉన్న సుంకాలు దాదాపు పూర్తిగా తొలగిపోయే అవకాశం ఉంది. దీనివల్ల ఇంధనం, సాంకేతికత, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు భారీగా పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. టెక్ మహీంద్రా వంటి దిగ్గజ సంస్థలు ఇప్పటికే అక్కడ కృత్రిమ మేధ , 5 వంటి రంగాల్లో తమ సేవలను విస్తరిస్తున్నాయి. ఇరు దేశాల మైత్రి సంబంధాలను మరింత బలోపేతం చేసేదిశగా సమాలోచనలు జరిపారు. 70ఏళ్ల భారత్-ఒమన్ దౌత్య సంబంధాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్ను మోదీ తిలకించారు.

**ప్రధానికి ఒమెన్ అత్యున్నత పురస్కారం** : భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మరుసటి రోజే ఒమన్ దేశం కూడా తన



అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరి విడతగా ఒమన్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ మోదీకి'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు.'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్ దేశం విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం. బుధవారం ఇథియోపియా దేశం తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో మోదీని గౌరవించగా, 24 గంటలు గడవకముందే ఒమన్ నుంచి కూడా అటువంటి గౌరవమే లభించింది. భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంలో ఈ పర్యటన జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది.

## ఛత్తీస్ గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు హతం



రాయ్పూర్ : ఛత్తీస్గఢ్లోని మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే సుక్మా జిల్లాలో మరోసారి కాల్పులు జరిగాయి. గోలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతం, కొండల మధ్య మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న పక్కా సమాచారంతో భద్రతా దళాలు వ్యూహాత్మకంగా రంగంలోకి దిగాయి. గురువారం తెల్లవారుజామున జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, ఒక్కసారిగా మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి.పోలీసుల హెచ్చరికలను లెక్కచేయకుండా మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, భద్రతా దళాలు ధీటుగా సమాధానమిచ్చాయి. ఈ ఘర్షణలో ముగ్గురు మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు మావోయిస్టుల మృతదేహాలతో పాటు, వారి వద్ద నుంచి అత్యాధునిక ఆయుధాలు, భారీగా పేలుడు పదార్థాలు, కొన్ని అత్యంత విలువైన అంతర్గత పత్రాలు లభ్యమయ్యాయి.ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఇంకా మరికొందరు మావోయిస్టులు నక్కి ఉండే అవకాశం ఉందన్న అనుమానంతో పోలీసులు గాలింపు చర్యలను మరింత ఉధృతం చేశారు. అడవిపై పూర్తి పట్టున్న డీఆర్జీ బలగాలు కొండ కోనలను జల్లెడ పడుతున్నాయి. కాల్పుల సమయంలో కొందరు మావోయిస్టులు తప్పించుకుని అడవిలోకి పారిపోయినట్లు గుర్తించిన అధికారులు, అదనపు బలగాలను రప్పించి సరిహద్దు ప్రాంతాలను దిగ్బంధించారు. ఎవరూ తప్పించుకోకుండా నిఘా వర్గాలను అప్రమత్తం చేశారు.

# వీబీ జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



● ఉసపాధి పేరును మార్చటం తగదు ● ప్రతులను చించేసిన విపక్షాలు ● ఆమోద సమయంలో వెల్‌లోకి వచ్చి గందరగోళం
● ఉపాధి హామీ పథకంలో అనేక లోపాలు సరిదిద్దామన్న సర్కారు ● మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని విపక్షం ప్రతిన

న్యూఢిల్లీ 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొస్తున్న 'వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్' బిల్లుకు లోక్సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనల మధ్యే వీబీ జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం లభించింది. ఆమోద సమయంలో వెల్లోకి వచ్చిన విపక్ష సభ్యులు బిల్లు ప్రతులు చించి విసిరేశారు. బిల్లు ఆమోదం తర్వాత సభ శుక్రవారానికి వాయిదా పడింది.బిల్లుపై చర్చలో భాగంగా మాట్లాడిన కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అనేక లోపాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రాలు కార్మికులపై ఎక్కువగా ఖర్చు చేసి అభివృద్ధి పనులకు తక్కువగా ఖర్చుచేశాయని తెలిపారు. యూపీఏ కన్నా ముందు ఉన్న ప్రభుత్వాలు కూడా నరేగా మాదిరి ఉపాధి గ్యారంటీ పథకాలను ప్రారంభించాయని తెలిపారు. 2009 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నరేగా పథకానికి మహాత్మా గాంధీ పేరును అప్పటి యూపీఏ ప్రభుత్వం పెట్టిందని శివరాజ్సింగ్ ఆరోపించారు. భారత్-పాకిస్థాన్ విభజనకు ఒప్పుకొని గాంధీ ఆదర్శాలకు కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడించిందని విమర్శించారు.

మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతాం : ఖర్గే అంతకు ముందు వీబీ జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలు నిరసన తెలిపాయి. వెంటనే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని రాసి ఉన్న పెద్ద బ్యానర్తో గాంధీ విగ్రహం నుంచి మకర ద్వారం వరకు విపక్ష ఎంపీలు ర్యాలీ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఎంపీలు కేసీ వేణుగోపాల్, కనిమ్మొళి, టీఆర్ బాలు, ఏ. రాజా తదితర పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ద్వారా కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేస్తోందని ఎంపీ కేసీ వేణుగోపాల్ అన్నారు. వీబీ జీ రామ్ బీ బిల్లును పార్లమెంటు స్థాయి సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానించడమే కాకుండా, గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరివర్తన తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన పని హక్కును కూడా అణచివేసిందని మల్లికార్జు ఖర్గే ఉన్నారు. ప్రభుత్వ ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని ఎక్స్లో పోస్ట్ చేశారు.ఈ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ జై ప్రకాష్ మాట్లాడుతూ.. జాతిపిత పేరును చట్టం నుండి తొలగించడం అతిపెద్ద నేరంగా వర్ణించారు. ఈ చట్టం రాష్ట్రాలకు కొత్త ఆర్థికభారం అవుతుందన్నారు. గ్రామసభలు ఈ పథకం కింద పనులపై నిర్ణయం తీసుకునే హక్కును కోల్పోతుందన్నారు. ఈ బిల్లు ముమ్మాటికీ పేదలు-దళితులకు వ్యతిరేకంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా దీనిపై నోరు విప్పారు. గాంధీ వారసత్వాన్ని మోదీ సర్కార్ అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. నరేగా ను రద్దు చేయడం, పథకం పేరు మార్చడం ద్వారా రామరాజ్య ఆలోచనను అక్షరాలా నాశనం చేస్తోందన్నారు. గ్రామీణ ఉపాధి చట్టం నుండి గాంధీ పేరును తొలగించడం ద్వారా మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్లను కేంద్రం అగౌరవ పరిచిందని విమర్శించారు.పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం 2025లో అప్పటి యూపీఏ ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. ఇక ఈ కొత్త బిల్లు ప్రకారం, పేరు మార్చడంతోపాటు ఉపాధి హామీ పథకం అమలులో గుణాత్మకమైన మార్పులను కేంద్రం తీసుకురానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పర్యవేక్షణకే కేంద్రానికే పరిమితం కానుంది. నిర్వహణ, జవాబుదారీతనం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. రైతులకు కూలీల లభ్యత పెరిగి కూలీరేట్లు నియంత్రణలో ఉండేందుకు వీలుగా వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని ప్రతిపాదించారు. ఉపాధి కల్పించడంతోపాటు నాలుగు ప్రాధాన్య రంగాల్లో చిరకాలం మన్నే మౌలికవసతుల కల్పనకు కొత్త చట్టం వీలు కల్పిస్తుంది. ప్రతిపనినీ వ్యూహాత్మక దృష్టితో చేపడతారు. జలభద్రత, మౌలికవసతుల కల్పన, జీవనోపాధి సృష్టి, వాతావరణ మార్పులను తట్టుకొని నిలిచే నిర్మాణ పనులపై దృష్టి సారించి వాటిద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే ఆస్తులను కల్పిస్తారు. కూలీల డిజిటల్ హాజరు, డిజిటల్ చెల్లింపులతోపాటు డేటా ఆధారిత ప్రణాళికలకు ప్రాధాన్యమిస్తారు.

## జనవరి 1 నుంచి భారత్ ట్యాక్సీ యాప్

ఓలా, ఉబర్, రాపిడోలకు దీటుగా కేంద్ర నిర్వహణ




న్యూఢిల్లీ : జనవరి 1 నుంచి దిల్లీలో భారతదేశపు మొట్టమొదటి ట్యాక్సీ సర్వీస్ 'భారత్ ట్యాక్సీ' యాప్ కేంద్రం ప్రారంభించనున్నారు. ఉబర్, ఓలా, రాపిడో ప్రైవేట్ క్యాబ్స్ కు దీటుగా భారత్ ట్యాక్సీ యాప్ ను కేంద్రం తీసుకొస్తుంది. భారత్ ట్యాక్సీ సర్వీ కేంద్రం సన్నాహాలు చేస్తుంది. జీరో కమిషన్ మోడల్ లో ఈ యాప్ను సహకార్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ నిర్వహిస్తుంది.

యూజర్ ఫ్రెండ్లీ బుకింగ్ : కార్లు, ఆటోలు, బైక్లు ఇలా అన్ని వాహనాలు ఈ సేవ ద్వారా అందుబాటులో ఉంటాయి. ఈ యాప్ ఆండ్రాయిడ్, రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు తమ మొబైల్ నంబర్తో రిజిస్టర్ చేసుకోవచ్చు. పికప్, డ్రాప్-ఆఫ్ స్థానాలను నమోదు చేసుకుని, రైడ్ను ఎంచుకోవచ్చు. లైవ్ ట్రాకింగ్ కూడా అందుబాటులో ఉంది. ఈ యాప్ లో యూజర్ ఫ్రెండ్లీ మొబైల్ బుకింగ్, పారదర్శక ఛార్జీలు, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్, పలు భాషల ఇంటర్ఫేస్, 24ఐ7 కస్టమర్ సపోర్ట్ అందుబాటులో ఉంటుంది. సెక్యూరిటీ పరంగా దిల్లీ పోలీసులు, ఇతర ఏజెన్సీలతో సర్టిఫైడ్ డ్రైవర్ ఆన్బోర్డింగ్, రైడ్ వివరాలు ట్రాక్ చేయవచ్చు.

రద్దీ సమయాల్లో ధరల కట్టడి : భారత్ ట్యాక్సీ యాప్ ద్వారా రద్దీ సమయాల్లో ధరల పెరుగుదలను అరికట్టాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. డ్రైవర్లు రైడ్లను క్యాన్సిల్ చేయండి, బుకింగ్ల రద్దు వంటి ఫిర్యాదులను పరిష్కరించడానికి నిబంధనలు రూపొందించింది. ఈ యాప్ డ్రైవర్లకు అధిక ఆదాయం, మెరుగైన పనిని అందిస్తుందని కేంద్రం తెలిపింది. డ్రైవర్లు ఛార్జీలో 80 శాతం వరకు నేరుగా పొందుతారు. ఇందుకోసం నెలవారీ క్రెడిట్ సిస్టమ్ రూపొందించినట్లు కేంద్ర వర్గాలు తెలిపాయి. ఈ ప్లాట్ఫామ్ తో డ్రైవర్లు ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని పేర్కొంది.

త్వరలో 20 నగరాలకు : ప్రభుత్వ సమాచారం మేరకు ఇప్పటి వరకు భారత్ టాక్సీ యాప్లో 56,000 మంది డ్రైవర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. మొదటి దిల్లీలో ఈ యాప్ ను ప్రవేశపెడుతున్నారు. అలాగే గుజరాత్లోని రాజ్కోట్ లో ట్రయల్ వేస్తున్నారు. రాజ్ కోట్ లో ఫిబ్రవరి 1న ప్రారంభం కానుంది. ఆపై దేశంలోని 20కి పైగా నగరాలలో ఈ యాప్ ను విస్తరించనున్నారు.

# ఇండిగో సంక్షోభం ముగిసింది



●సంక్షోభ సమయంలో అండగా నిలిచిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన ఇండిగో సీఈఓ
●ఉద్యోగులనుద్దేశిస్తూ వీడియో రిలీజ్

న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభం ముగిసిన అనంతరం ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్వీసులు పునరుద్ధణ తర్వాత ఇండిగోను పునర్నిర్మించడంపైనే దృష్టి సారించామని అన్నారు. ఇండిగో దృష్టి ఇప్పుడు మూడు అంశాలపై ఉందన్నారు. ఇటీవలే ఇండిగోకు చెందిన వేలాది విమానాలను రద్దు కావడం, విమానాశ్రయాలలో లక్షలాది మంది ప్రయాణికులకు ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభ సమయంలో తనకు అండగా నిలిచిన సిబ్బందికి ఆ సంస్థ సీఈఓ ధన్యవాదాలు తెలియజేశారు. ఇండిగో ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఓ వీడియోను రిలీజ్ చేశారు.

'ఏవియేషన్ కన్సల్టింగ్ నిపుణుడి నియామకం'

"కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత విమానయాన సంస్థ ఇండిగోకు పునర్నిర్మించడంపైనే దృష్టి సారించాం. ఇటీవలి విమాన సర్వీసుల భారీ అంతరాయాలకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు ఇండిగో బోర్డు ఒక విమానయాన నిపుణుడిని నియమించింది. డిసెంబర్ 9న నేను ఇండిగో కార్యకలాపాల స్థిరీకరణ గురించి తెలియజేశాను. ఇప్పుడు (గురువారం) మేము మా సంస్థకు చెందిన 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించాం. ప్రస్తుతం మేము మూడు విషయాలపై దృష్టి సారిస్తున్నాం. స్థిరత్వం, మూల కారణాల విశ్లేషణ, విమానయాన సంస్థను పునర్నిర్మించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం" అని పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. "నేను, నాయకత్వ బృందంతో కలిసి ఇండిగో ఉద్యోగులను కలుస్తాను. అంతరాయాల సమయంలో వారు ఎదుర్కొన్న సవాళ్లను తెలుసుకుంటాను. ఎయిర్ లైన్స్ ఒక సవాలుతో కూడిన కాలం తర్వాత బలంగా ఉద్భవించింది. మళ్లీ సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఇటీవలి ఇండిగో సంక్షోభం సమయంలో ఐక్యంగా ఉన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు. ప్రియమైన ఇండిగో సహోద్యోగులారా గత రెండు వారాలు మనందరికీ చాలా సవాళ్గా మారాయి. ఆ సమయంలో మద్దతుగా ఉన్న పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, విమానాశ్రయ సిబ్బంది, కంట్రోల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ బృందాలకు ధన్యవాదాలు. ఇండిగో సంక్షోభం నుంచి త్వరగా బయటపడి తమ కార్యకలాపాలను వేగంగా ప్రారం భించింది. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలి. వారు తమ బాధ్యతలపై దృష్టి సారించాలి. సంక్షోభానికి సంబంధించి వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలి. అంతరాయాల సమయంలో ఉద్యోగులు ఎదుర్కొన్న సవాళ్లు, ఇబ్బందుల గురించి తెలుసుకునేందుకు నాతో సహా నాయకత్వ బృందం పనిచేస్తోంది" అని పీటర్ వెల్లడించారు.

ఇండిగో ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న సీఈఓ : అలాగే ఇండిగో 19 సంవత్సరాల ప్రయాణాన్ని సైతం పీటర్ ఎల్బర్స్ గుర్తుచేసుకున్నారు. "2006లో అంటే 19 ఏళ్ల క్రితం ఒక విమానంతో ఇండిగో ప్రయాణం ప్రారంభమైంది. ఇప్పుడు ఇండిగో సిబ్బంది ఏకంగా 65,000 మంది. ఈ 19 ఏళ్లలో 850 మిలియన్లకు పైగా కస్టమర్లు ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో ఆ విధంగానే భారత్ లో సేవలు అందిస్తున్నాం. ఇండిగో విశ్వసనీయత, నమ్మకం, క్రమశిక్షణ, కస్టమర్ల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని దేశానికి సేవ చేస్తూనే ఉంటుంది." అని పీటర్ స్పష్టం చేశారు. మరోవైపు, విమానాల రద్దు, ప్రయాణీకుల ఇబ్బందులపై ఇండిగోపై దాఖలు చేసిన కొత్త ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్ )ను దిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ లో లేవనెత్తిన సమస్యలు కోర్టు ముందు పెండింగ్ లో ఉన్న రిట్ పిటిషన్ లో ఇప్పటికే పరిశీలనలో ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు దిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఇండిగో సంక్షోభండిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం ఉంది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

## గాంధీ, నెహ్రూ, అంబేద్కర్లంటే అక్కసు ఎందుకు?

బీజేపీ పై జైరాం రమేష్ ఫైర్



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ల పేర్లన్నా, వారి భావజాలమన్నా బీజేపీ, ఆర్ఎస్ఎస్లకు ఎక్కడలేని చికాకు, ద్వేషమని.. ఇదే వారి సిద్ధాంతానికి కేంద్రబిందువని ఆయన విమర్శించారు. ఈ ద్వేషం ఏదో ఒక రూపంలో ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉందని ఆరోపించారు.గతేడాది సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి పార్లమెంటు వేదికగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల తనకున్న చిన్నచూపును, ధిక్కారాన్ని దాచుకోలేకపోయారని జైరాం రమేష్ గుర్తుచేశారు. "అంబేద్కర్ పేరును ఉపయోగించడం ఒక ఫ్యాషన్గా మారింది" అంటూ హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు వారి మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. నేడు అదే అజెండాను మరింత ముందుకు తీసుకువెళుతూ.. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు పార్లమెంట్లో నెహ్రూ పేరును తగ్గించి చూపించే ప్రయత్నాలు, వందేమాతరం విషయంలో అపఖ్యాతి పాలు చేసే ప్రయత్నాలు నిరంతరం జరుగుతున్నాయని అన్నారు.గాంధీ, అంబేద్కర్, నెహ్రూల ఉమ్మడి వారసత్వంపై ఆధారపడిన భారతదేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంప్రదాయాలను బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూటమి నెమ్మదిగా క్షీణింపజేయాలని చూస్తోందని జైరాం రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, వారి పేర్లను చెరిపివేయడానికి, కించపరచడానికి పాలకులు ఎంతగా ప్రయత్నించినా.. భారతదేశ ఆత్మ నుంచి ఈ మహనీయులను వేరు చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. కేవలం పేర్లను తొలగించడం ద్వారా 'కొత్త భారతదేశాన్ని' నిర్మించలేరని, ఎందుకంటే ఈ దేశం, ఈ ప్రజాస్వామ్యం వారి వారసత్వం పునాదులపైనే నిలబడి ఉంద.

## రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తే

రూ. 25 వేల నగదు ప్రోత్సాహం : గడ్కరీ



న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం అందించి ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడేవారికి రూ. 25 వేలు ప్రోత్సహకం కొనసాగిస్తున్నామని కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేస్తే పోలీసులు కేసులు, కోర్టు ఇబ్బందులు తప్పవని చాలా మంది సహాయం చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. కానీ సకాలంలో బాధితులను ఆసుపత్రిలో చేరిస్తే చాలా మంది ప్రాణాలు నిలుస్తాయని వైద్యులు చెబుతున్నారని అందువల్ల ప్రమాద బాధితులకు సహాయం అందించే వారిని 'రాహ్ వీర్' గా గుర్తించి వారికి రూ. 25 వేలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చే వారికి పోలీసులు, కోర్టులతో ఇబ్బందులు ఉండకుండా చూస్తామన్నారు. ఇవాళ లోక్సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన గడ్కరీ పలు కీలక అంశాలపై వివరణలు ఇచ్చారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల్లో గాయపడిన వారికి మొదటి ఏడు రోజులు చికిత్స అందించేందుకు అయ్యే ఖర్చును రూ.1.5 లక్షల వరకు ప్రభుత్వం భరించనున్నట్టు ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

# సిడ్నీ ఉగ్ర దాడిపై దర్యాప్తు



విచారణకు సహకరించనున్న భారత బృందం..!

న్యూఢిల్లీ :ఆస్ట్రేలియాలో మారణహోమం సృష్టించిన ఉగ్రవాది సాజిద్ అక్రమ్ (50)ను హైదరాబాదీగా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఉగ్రదాడి దర్యాప్తులో ఆస్ట్రేలియా అధికారులకు సాయం చేసేందుకు ఓ బృందాన్ని అక్కడికి పంపించాలని నిర్ణయిం చుకున్నట్లు తెలుస్తోంది ఈ మేరకు మీడియాలో కథనాలు వస్తున్నాయి.ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన సాజిద్ భారత పాస్పోర్టును కలిగి ఉండటంతో పాటు నాలుగేళ్ల క్రితం అతడు ఇక్కడికి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ కార్యాలయం పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దర్యాప్తులో భాగం కావాలని భారత్ భావిస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ దర్యాప్తు బృందంలో రాష్ట్ర పోలీసు విభాగాలు, కేంద్ర నిఘా సంస్థలకు చెందిన అధికారులు ఉంటారని వెల్లడించాయి. యూదులను లక్ష్యంగా చేసుకొని హింసకు పాల్పడిన వ్యక్తి నేపథ్యం, చేసిన ప్రయాణాల గురించి తెలుసుకునేందుకు ఆస్ట్రేలియా అధికారులతో కలిసి పని చేయనున్నట్లు తెలిపాయి. నాలుగేళ్ల క్రితం నిందితుడు తన తల్లిని కలిసేందుకు చేసిన భారత పర్యటనపై కూడా దృష్టిసారించనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్కు వచ్చిన ఉద్దేశం, వెళ్లిన ప్రదేశాలు, కలిసిన వ్యక్తుల గురించి దర్యాప్తు బృందం తెలుసుకోనుందట. నిందితుడికి ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే దానిపైనా దృష్టి సారించినట్లు సమాచారం. భారత్లో అతడికున్న పరిచయాలు, స్లీపర్ సెల్స్ ఎవరినైనా నియమించాడా అనే కోణంలో కూడా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. అక్రమ్కు సంబంధించిన ఆన్లైన్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలపై భారత దర్యాప్తు ఏజెన్సీలు ఇప్పటికే దృష్టిపెట్టాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ దర్యాప్తులో పాల్గొనడం అవసరమని అధికార వర్గాలు తెలిపాయి.

బోండీ బీచ్ నిందితుడిపై 59 అభియోగాలు

సిడ్నీలోని బోండీ బీచ్లో ఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు నవీద్ అక్రమ్లు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఈ సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవగా.. నవీద్ను అదుపులోకి తీసుకున్నారు.యూదులను లక్ష్యంగా చేసుకొని హింసకు పాల్పడిన వ్యక్తి నేపథ్యం, చేసిన ప్రయాణాల గురించి తెలుసుకునేందుకు ఆస్ట్రేలియా అధికారులతో కలిసి పని చేయనున్నట్లు తెలిపాయి. నాలుగేళ్ల క్రితం నిందితుడువీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.




వందేమాతరం కోసం మేము సైతం

## దేశభక్తిని పెంపొందిద్దాం రండీ

**పౌరులకు నిత్యజనగణమన పిలుపు**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో అన్ని సామాజిక వర్గాల వారు వారి దైవ భక్తిని చాటుకుంటూనే ఉన్నారు. అయితే ప్రతీ ఒక్కరు దేశభక్తిని సైతం చాటుకోవాల్సిన అవసరం ఉంది. భరతమాత గడ్డలో పుట్టిన ప్రతీ ఒక్కరూ భారతీయులే. దేశం రక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సైనికులే కానక్కరలేదు. దేశభక్తిని చాటుకునే ప్రతీ పౌరుడూ ముందుకు సాగాలన్నదే వందేమాతరం దీక్ష సంకల్పం. ఈ నేపథ్యంలో దేశభక్తులు వందేమాతరం దీక్ష ఆచరించి దేశ భక్తిని చాటుకోవాలని వందేమాతరం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు చెన్నూరి నాగ శ్రీధర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలోని నల్లకుంట్లలోని నిత్య జనగనమన కేంద్రంలో గురువారం జెండా విష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నేలంటి మధు,మిర్చి డెవలపర్స్ డైరెక్టర్ ఓంకారేశ్వర్, వందేమాతరం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు చెన్నూరి నాగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ సంవత్సరం జనవరి 26,ఆగస్టు 15 పవిత్ర దినాలను పురస్కరించుకుని వందేమాతరం దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశంలోనే తొలిసారిగా వందేమాతరం దీక్షను నగరంలోని నల్లకుంట్ల నిత్యజనగనమన వేదికగా ప్రారంభిస్తున్నామని వివరించారు. నిత్యజనగనమన సభ్యులు, ఆసక్తిగల పౌరులను సమీకరించి నెల 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 11 రోజుల ముందు వందేమాతరం దీక్షను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ దీక్షను ఆచరించువారు 11 రోజుల పాటు నిత్యజనగనమన కార్యక్రమంలో జెండావిష్కరణలో పాల్గొనాలని, ఇందులో దీక్షకు సంబంధించిన నియమావళిని తెలియజేస్తామన్నారు. ఇటీవల దేశ ప్రధాని నరేంద్రమోది ఇచ్చిన వందేమాతరం పిలుపు మేరకు యువకులు, ఉత్సాహ వంతులు ఈ దీక్షను పాటించాలని వారు కోరారు. దేశం మనకేమి ఇచ్చిందని కాదు...దేశానికి మనమేమి ఇచ్చామన్నది ముఖ్యమని, భరతమాత బిడ్డలుగా బాధ్యతగల పౌరులు వందేమాతరం దీక్షను ఆచరించాలని వారు విన్నవించారు.

## క్యాంపస్‌లోనే ఇన్నోవేషన్ అప్ గ్రేడ్

**స్కూల్ ఆఫ్ టెక్నాలజీతో కర్ణాటక సిద్ధార్థ అకాడమీ ఎంఓయూ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పరిశ్రమలకు అనుగుణమైన స్కూల్ ఆఫ్ టెక్నాలజీని ఏకీకృతం చేయడానికి కర్ణాటక లోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ముందుకు వచ్చింది. తన ప్రస్తుత ఇంజినీరింగ్ కార్యక్రమాల్లో భాగంగా తదుపరి తరం లెర్నింగ్ వేదిక అయిన అప్ గ్రాడ్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. సీఈఓ విశ్వ మోహన్ చీఫ్ రెవెన్యూ ఔట్‌కం ఆఫీసర్ మెహుల్ ఖాంధేడియా నేతృత్వంలో అప్ గ్రేడ్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, విద్యా అంశాలకు సహకారం అందిస్తూ ముందుకు వెళ్లనుంది. ఇందులో పరిశోధనా కార్యక్రమాలు ఉంటాయి. ఇవన్నీ ఏఐ ఫస్ట్ లెర్నింగ్ టెక్నాలజీల మద్దతుతో అభ్యాస మార్గాలు, రియల్-టైమ్ నైపుణ్య పురోగతి ట్రాకింగ్, విద్యా సహాయం అందిస్తాయి. ఈ సందర్భంగా సీఈఓ విశ్వ మోహన్ మాట్లాడుతూ "ఈ భాగస్వామ్యం గ్లోబల్ విద్య ప్రపంచ స్థాయి టెక్నాలజీ లెర్నింగ్‌ను మా క్యాంపస్‌లకు తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 40 వేలకు పైగా ఇంజినీర్లను తయారు చేసిన ఎస్ఎస్ఏహెచ్ ఇప్పుడు ఇన్నోవేషన్-ఆధారిత, పరిశ్రమలతో అనుసంధానమైన విద్య యుగంలోకి అడుగుపెడుతోంది" అని తెలిపారు. "భారతదేశ ఇంజినీరింగ్ విద్యకు విశ్వవిద్యాలయాలే ఎప్పటినుంచో వెన్నెముక. టెక్నాలజీ వేగంగా మారుతున్న వేళ, యూనివర్సిటీ ప్రధాన పాఠ్యక్రమాన్ని అప్లికేషన్-ఫస్ట్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులలో సంసిద్ధతను మరింత పెంచుతుంది. " అని విశ్వ మోహన్ మరియు మెహుల్ ఖాంధేడియా సంయుక్త ప్రకటనలో తెలిపారు. అప్ గ్రాడ్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ దక్షిణ భారతదేశం అంతటా విశ్వవిద్యాలయ సంస్థాగత భాగస్వామ్యాలపై దృష్టి సారించి, తదుపరి దశలో జాతీయ స్థాయికి విస్తరిస్తుందని తెలిపారు. విద్యారంగంలో యువత కు ప్రపంచంలో అవసరమైన పునాదులను అందిస్తామన్నారు. అదే భారతదేశానికి అతిపెద్ద ప్రయోజనం కూడా అని వారు పేర్కొన్నారు. విద్యారంగంలో యావత్ ప్రపంచం నేర్చుకునేలా ఒక ప్రమాణాన్ని నెలకొల్పుతున్నాం" అని రోనీ స్క్రూవాలా అన్నారు. డిసెంబర్ 20న బెంగళూరులో సాహి కులపతి కర్ణాటక హోంమంత్రి డా. జి. పరమేశ్వరతో పాటు అకాడెమిక్, పరిశ్రమ నేతలను సమీకరించి అప్ గ్రాడ్ ఆఫ్ టెక్నాలజీ ప్రారంభోత్సవాన్ని నిర్వహింపజేస్తామని, ఇది భారత ఇంజినీరింగ్ యువత 'విక్సిత్ భారత్' ప్రయాణాన్ని ఎలా రూపుదిద్దుతుందో తెలియజేస్తామన్నారు.

### పత్తి చేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

## 30 మందికి గాయాలు



కెరమెరి: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ ఆర్టీసీ బస్సు పత్తిచేనులోకి దూసుకెళ్లింది. కెరమెరి మండలం పరందోలి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 30 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఆదిలాబాద్ వైపు వెళ్తుండగా పరందోలి ఘాట్ వద్ద బస్సు అదుపుతప్పి పత్తిచేనులోకి వెళ్లింది. గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

# ఓబీసీలకు న్యాయం చేయాలి

- ఓబీసీ విద్యార్థులకు ఫీజు సమానత్వాన్ని నిర్ధారించాలి
- కొన్ని కేంద్ర సంస్థలలో ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ట్యూషన్ నుండి మినహాయింపు
- ఓబీసీ విద్యార్థుల రూ.5 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.27,500 ఫీజు
- అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.55,000 ఫీజు
- ఈ అసమానత ఆర్టికల్ 15 ప్రకారం సమానత్వం యొక్క రాజ్యాంగ సూత్రాన్ని బలహీనపరుస్తుంది
- ఇది సామాజిక, ఆర్థిక ప్రతికూలత రెండింటికీ నిశ్చయాత్మక చర్యను తెలియ చేస్తుంది
- పార్లమెంటులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఓబీసీ విద్యార్థులకు ఫీజు సమానత్వాన్ని నిర్ధారించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన పార్లమెంటులో ప్రసంగించారు. ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థలలో కొన్ని కేంద్ర సంస్థలలో ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ట్యూషన్ నుండి మినహాయింపు ఇవ్వగా, ఓబీసీ విద్యార్థులు రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.27,500 ,అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు రూ.55,000 గణనీయమైన రుసుము చెల్లిస్తారు, ఈ అసమానత ఆర్టికల్ 15 ప్రకారం సమానత్వం యొక్క రాజ్యాంగ సూత్రాన్ని బలహీనపరుస్తుందని విమర్శలను రేకెత్తిస్తోంది, ఇది సామాజిక, ఆర్థిక ప్రతికూలత రెండింటికీ నిశ్చయాత్మక చర్యను మంజూరు చేస్తుంది. ఓబీసీ విద్యార్థులు ద్వంద్వ భారాన్ని ఎదుర్కొంటున్నారని హైలైట్ చేయడానికి, వారు ఆర్థిక ఒత్తిడితో కూడిన చారిత్రక సామాజిక అట్టడుగున బాధపడుతున్నారు, అయితే సామాజికంగా ప్రయోజనకరమైన నేపథ్యాల నుండి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు పూర్తిగా ఉపశమనం పొందుతారు. భారతదేశం అంతటా, జాతీయ పోస్ట్ మెట్రిక్ రీయింబర్స్ మెంట్ పథకాలు తక్కువ ఆదాయ కుటుంబాల నుండి ఓబీసీ విద్యార్థులకు ట్యూషన్ రిలీఫ్‌ను అందిస్తాయి, అయితే ఆదాయ పరిమితి మరియు ప్రాంతాన్ని బట్టి ప్రయోజనాలు మారుతూ ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో, ప్రభుత్వ పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ / ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం జ్ఞానభూమి పోర్టల్ ద్వారా అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ మరియు వికలాంగ విద్యార్థులకు సంతృప్త ప్రాతిపదికన పూర్తి ట్యూషన్, ప్రత్యేక మరియు పరీక్ష ఫీజు కవరేజీని అందిస్తుంది. చాలా తక్కువ ఆదాయం ఉన్న ఓబీసీ విద్యార్థులు నిర్మాణాత్మక ఉపశమనం పొందినప్పటికీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు ప్రధానంగా సమానమైన ట్యూషన్ రిమిషన్ లేకుండా రిజర్వేషన్ నుండి మాత్రమే ప్రయోజనం పొందుతారు, ఇది విధాన అంతరాన్ని వెల్లడిస్తుంది. మొత్తంమీద, ఈ ఉదాహరణలు భారతదేశం అంతటా ఓబీసీ విద్యార్థులు సమానమైన లేదా ఎక్కువ అవసరాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, ఈడబ్ల్యూఎస్ సహచరుల కంటే భారీ ఆర్థిక బాధ్యతలను భరించే ఒక వ్యవస్థాగత ధోరణిని వెల్లడిస్తున్నాయని ఆర్.కృష్ణయ్య తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# తెలంగాణలో బీజేపీ కార్యాలయాల వద్ద ఉద్రిక్తత



- బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య వ్యతిరేక నినాదాలు
- గాంధీ భవన్ వద్ద హై టెన్షన్.. బీజేపీ కార్యాలయ ముట్టడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు..కార్యకర్తలు పోలీసుల మధ్య తోపులాట

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బీజేపీ కార్యాలయాల వద్ద ఉ?ద్రిక్తత చోటుచేసుకుంది. బీజేపీ ఆఫీసుల ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. గాంధీభవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. బీజేపీ ఆఫీస్ ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. బీజేపీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆందోళన చేపట్టారు. దీంతో గాంధీభవన్ మెట్రో స్టేషన్ దగ్గర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ఇన్నో వాలో వచ్చారు.. బీజేపీ కార్యకర్తలు కూడా అక్కడికి వచ్చారు.. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. బారికేడ్ లకు ఇటువైపు బీజేపీ కార్యకర్తలు నిలబడ్డారు.. బీజేపీ నేతల చేతిలో కర్రలు ఉండటం ఉద్రిక్తతకు దారి తీసింది.ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని.. నేషనల్ హెరాల్డ్ పేపర్ కేసు విషయంలోనూ అదే జరిగిందని తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. బీజేపీ పెడుతున్న అక్రమ కేసుల గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తామన్నారు. తాజాగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది. గాంధీ పేరుని సైతం తొలిగిస్తుందన్నారు. న్యాయం గెలవడానికి సమయం పట్టొచ్చు.. కానీ చివరికి గెలిచేది న్యాయమే.. నేషనల్ హెరాల్డ్ పేపర్ గురించి బీజేపీకి ఏమి తెలియదు.. మా మార్గమే అహింస మార్గం.. అలాగే శాంతుయుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామని వెల్లడించారు. మరోవైపు.. ఇదే అంశంపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు.. "రాహుల్, సోనియా గాంధీ పై బీజేపీ అక్రమ కేసు లు పెడుతుంది. ఢిల్లీ కోర్టు లో ఈడీ వేసిన ఛార్జిషీట్ ని కొట్టివేసింది. స్వాతంత్ర్యం నుంచి ఉన్న పేపర్ నేషనల్ హెరాల్డ్. దేశ కోసం ఆస్తులు త్యాగం చేసింది గాంధీ కుటుంబం. అలాంటి కుటుంబంపై కావాలనే బీజేపీ వేధింపులకు గురి చేస్తుంది. ఇదే అంశాన్ని మేము ప్రజలోకి తీసుకెళ్తాం." అని వ్యాఖ్యానించారు.

# నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

**పోలీసులు అలర్ట్.. బాంబ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు గుర్తుతెలియని వ్యక్తి పంపిన బాంబు బెదిరింపు మెయిల్ తీవ్ర కలకలం రేపింది. మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో బాంబు పేలుతుందని మెయిల్‌లో పేర్కొనడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాంబ్ స్క్వాడ్‌ను హుటాహుటిన కోర్టుకు పంపించారు అధికారులు. న్యాయస్థానం చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా చర్యలలో భాగంగా కోర్టు పరిసరాల్లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు తరలించారు. కోర్టు ప్రాంగణమంతా ఖాళీ చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అనుమానాస్పద వస్తువుల కోసం ప్రతి మూలను పరిశీలిస్తూ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు కొనసాగిస్తోంది. పోలీసు అధికారులు మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు గుర్తించేందుకు సైబర్ నిపుణులతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, భద్రతా చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవల వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి ఈ కాల్స్ , మెయిల్స్ పంపిస్తున్నారనే అంశాలపై సైబర్ నిపుణుల సహకారంతో సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఒకే తరహాలో వరుసగా జరుగుతున్న ఇలాంటి బెదిరింపు ఘటనలు ప్రజల్లో తీవ్ర భయాందోళనకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా న్యాయస్థానాలు, విమానాశ్రయాల వంటి కీలక ప్రాంతాలు లక్ష్యంగా మారడంతో భద్రతా పరమైన ఆందోళనలు మరింత పెరిగాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ, ఇలాంటి బెదిరింపులకు చెక్ పెట్టేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పోలీసులు వెల్లడించారు.



# బీసీల తీర్పు స్పష్టం

- పాలకులకైనా, ప్రత్యర్థులకైనా ప్రజల చెంపపెట్టు
- ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ సర్కార్
- అధికారంలో ఉన్నా..50శాతం మంది సర్పంచ్ అభ్యర్థుల గెలుపు
- ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు 40 శాతం సర్పంచ్ అభ్యర్థుల గెలుపు
- పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి నామమాత్రపు విజయమే
- ప్రతిపక్షానికి రాజకీయ పరాభవమే
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పంచాయతీ ఎన్నికల్లో బీసీల తీర్పు స్పష్టమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ రెండేళ్ల పాలన పై ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా నిరసన తెలిపారన్నారు. ముఖ్యంగా బీసీలకు స్థానిక సంస్థల కోటాలో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేసి గవర్నర్ వద్దకు పంపి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఢిల్లీలో ధర్నాలు చేయడం రాజకీయ జిమ్మిక్కు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటులో 200పైగా ఉన్న ఎంపీలు ఎందుకు బీసీ బిల్లు పై ప్రశ్నించడం లేదని అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టించేలా అధికార ఎన్డీయే కూటమి సర్కార్ పై ఒత్తిడి పెంచాలని సూచించారు. ఇక తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలకు గట్టి హెచ్చరికగా మారాయన్నారు అధికారంలో ఉన్నామన్న అహంకారంతో ప్రజా సమస్యలను పక్కనపెట్టిన పాలకులకు ఈ ఎన్నికల్లో నామమాత్రపు విజయమే దక్కింది. ఆశించిన స్థాయిలో ప్రజా మద్దతు లేకపోవడంతో అధికార పార్టీకి 'పాస్ మార్కులే గాని గెలుపు కాదు' అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. గ్రామాల్లో బలంగా ఉన్నామంటూ ఊదరగొట్టుకున్న ప్రతిపక్షం పంచాయతీ ఎన్నికల్లో చతికిలపడింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయలేక, కేవలం మాటలకే పరిమితమైన రాజకీయంతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలు ప్రతిపక్షానికి పరాజయమే అన్నారు. ఈ ఎన్నికల్లో అసలైన విజేత బీసీ వర్గాలే అని. ప్రభుత్వ పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసిన ధోరణిపై బీసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు, సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత వంటి కీలక అంశాలను పట్టించుకోని రెండు ప్రధాన పార్టీలపై ప్రజలు బహిరంగంగా తిరస్కరణ ముద్ర వేశారని గవ్వల భరత్ పేర్కొన్నారు. పార్టీల గుర్తులకన్నా కులాల, సామాజిక వర్గాల ఆత్మగౌరవమే ముందని నిరూపిస్తూ గ్రామస్థాయిలో బీసీ అభ్యర్థులను భారీగా గెలిపించారు. ఇది అధికార పార్టీకే కాదు, ప్రతిపక్షానికీ రాజకీయ చెంపపెట్టు అనే చెప్పాలి. ఇప్పటికైనా బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే, రానున్న ఎన్నికల్లో మరింత తీవ్ర పరిణామాలు తప్పవన్న హెచ్చరిక ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఒక్క స్థానిక సంస్థలకే పరిమితం కాదని, రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసే ప్రజా తీర్పేనని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై కేఏ పాల్ ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తాజా నిర్ణయంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్, 'ఫిరాయింపు ఆధారాలు లేవు'అనడం విడ్డూరంగా ఉందని పాల్ వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయించిన వారిని బిఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగిస్తున్నట్టు స్పీకర్ రూలింగ్ ఇవ్వడం ఆందోళన కలిగించిందని కేఏ పాల్ అన్నారు.'బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బహిరంగంగా కాంగ్రెస్‌లో చేరి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా స్పీకర్ ఫిరాయింపు జరగలేదంటున్నారా? అని పాల్ ప్రశ్నించారు. 'ఇది సిగ్గుచేటు! స్పీకర్‌కు చట్టం తెలుసా? సుప్రీంకోర్టు మీద గౌరవం లేదా?' అని పాల్ ప్రశ్నించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది తానేనని.. ఈ అంశంపై పోరాటం కొనసాగిస్తానని పాల్ ఢిల్లీలో చెప్పారు.



## సీఎం రేవంత్ రెడ్డితో ఆర్‌బీఐ గవర్నర్ భేటీ

**ప్రభుత్వ ఆర్థిక విధానాలను ప్రశంసించిన సంజయ్ మల్హోత్రా**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆర్‌బీఐ బోర్డ్ మీటింగ్ కు హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా ఆయన కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను సంజయ్ మల్హోత్రా ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలను ఆర్‌బీఐ గవర్నర్ కు సీఎం వివరించారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటుపై ఆర్‌బీఐ గవర్నర్ కు సీఎం వివరించారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంచే దిశగా చర్యలు చేపట్టినట్లు సీఎం వెల్లడించారు. బీయూడీఎస్ యాక్ట్ ను నోటిఫై చేయాలని ముఖ్యమంత్రిని ఆర్‌బీఐ గవర్నర్ కోరారు. మరిన్ని సంస్కరణలు, ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్ ఫేజ్ విషయం ఆర్బీఐ తీసుకుంటున్న చొరవను సిఎం కు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్స్ క్లెయిమ్ క్యాంపెయినింగ్ పై సిఎం కు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్‌బీఐ హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, జనరల్ మేనేజర్స్ మేజర్ యశ్పాల్ చరణ్, పాణిగ్రాహి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఈసీ రాష్ట్రానికి రాక

- 20న శ్రీశైలం వెళ్లనున్న జ్ఞానేష్ కుమార్
- పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం సందర్శన
- 21న రవీంద్రభారతిలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్లతో సమావేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేడు డిసెంబర్ 19న హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు. డిసెంబర్ 20న ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా ఆరతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు.

ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటివి కూడా సందర్శించే అవకాశం ఉంది. అనంతరం డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల తో సమావేశమై.. జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని చెబుతున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని భావిస్తున్నారు.

# గుట్టు విప్పేనా..?

- మూడోసారి కస్టడీలోకి ఐబొమ్మ రవి
- మరోసారి కస్టడీలోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- 12 రోజుల పాటు రవిని విచారించనున్న పోలీసులు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మంది రవిని పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. దీంతో అతణ్ని సైబర్ క్రైమ్ పోలీసులు మూడోసారి కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మూడు కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఒక్కో కేసులో నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది న్యాయస్థానం. కోర్టు అనుమతి మేరకు గురువారం చంచల్‌గూడా జైలు నుంచి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు ఇప్పటికే ఎనిమిది రోజుల పాటు రెండుసార్లు కస్టడీలో తీసుకుని విచారించారు. రవిపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. పైరసీ లింకులు, బెట్టింగ్ యాప్స్ నుంచి పొందిన డబ్బులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. కాగా.. రెండు సంవత్సరాల క్రితం 'పట్టుకోండి చూద్దాం' అంటూ ఏకంగా పోలీసులకే సవాల్ విసిరాడతడు. ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు రవిని అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. రవితోనే ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్లను బ్లాక్ చేయించారు. ఈకేసులకు సంబంధించి రవిని మరింతగా విచారించాలని పోలీసులు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. రవిని మరోసారి పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మూడు కేసుల్లో 12 రోజుల పాటు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు విచారించనున్నారు.

## రోడ్డు దాటాలంటే భయం..

**హైదరాబాద్-విజయవాడ హైవేపై నిత్యం ప్రమాదాలు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి : బైక్, కారు, బస్సు, రైలు, విమానం.. ఇలా ఎందులో ప్రయాణించినా ప్రమాదాలు తప్పడం లేదు. ఆఖరికి రోడ్డు దాటుతున్నా ఏదో ఒక వాహన రూపంలో మృత్యువు వెంటాడుతోంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై వైద్య విద్యార్థి, ఇంజనీరింగ్ స్టూడెంట్, పాఠశాల పిల్లలు ఇలా నెల రోజుల వ్యవధిలో ఐదుగురు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఏటా ఇదే పరిస్థితి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుండగా వందల మందికి గాయాలు అవుతున్నాయి.

# హైదరాబాద్ బుక్ ఫెయిర్

## భాగ్యనగరానికి
# పుస్తకాల పండగొచ్చింది




**"చినిగిన చొక్కా అయిన వేసుకో..కానీ, ఒక మంచి పుస్తకం కొనుక్కో' అన్నారు పెద్దలు. అయితే నేటి ఆధునిక కాలంలో పుస్తకం కొనడం అటుంచితే, కనీసం చదివేవారు కూడా కరువవుతున్నారు. నేటి డిజిటల్ యుగంలో అక్షరానికి ఆదరణ తగ్గలేదని నిరూపిస్తున్నాయి పుస్తక ప్రదర్శనలు. కొత్త పుస్తకం పరిచయం కావడానికి ఒక వేదిక కావాలి. ఆ వేదిక ప్రముఖ రచయితలు, పబ్లిషర్లను కలుసుకునేలా చేయాలి. సాహిత్య ప్రియులు కోరుకునేది ఇదే. ఇలాంటి వారికోసం 'పుస్తకాల ప్రదర్శన'లు ఏర్పటవుతున్నాయి. ఏడాది కొకసారి సాగే ఈ ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ఉన్న పుస్తక ప్రియులకు స్వాగతం పలుకుతూ ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలోనైనా పుస్తక ప్రదర్శనలను ఏటా ఒకే చోట నిర్వహిస్తుంటారు. ఈ నెల 19 నుంచి హైదరాబాద్, పుస్తక ప్రదర్శన ప్రారంభం కానుంది పూర్తి వివరాలలోకి వెళితే...**

**నేటి నుంచి హైదరాబాద్ లో**
**నేషనల్ బుక్ ఫెయిర్**
**ప్రారంభించనున్న**
**సిఎం రేవంత్ రెడ్డి**
**విద్యార్థులకు ఉచిత ప్రవేశం**



***హైదరాబాద్ నగరంలోని పుస్తక ప్రియులకు గుడ్న్యూస్. ప్రతి ఏడాది సాహితీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ (38వ ఎడిషన్) ఈసారి మరింత వైభవంగా ప్రారంభం కానుంది. ఈ నెల డిసెంబర్ 19 నుంచి 29 వరకు ఎన్టీఆర్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ పుస్తకాల జాతరకు సంబంధించిన వివరాలను బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకూబ్ షేక్, సెక్రటరీ ఆర్. వాసు వెల్లడించారు. ఈ ఏడాది బుక్ ఫెయిర్ ప్రాంగణానికి ప్రకృతి కవి అందెశ్రీ పేరును నామకరణం చేయడం విశేషం.***

### సీఎం చేతులమీదగా ప్రారంభం
తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక ప్రియుల కోసం 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన డిసెంబర్ 19, 2025 నుండి డిసెంబర్ 29, 2025 వరకు 11 రోజుల పాటు తెలంగాణ కళాభారతి,ఎన్.టి.ఆర్. స్టేడియం (ఇందిరాపార్క్ వద్ద)లో జరగనుంది. ఈ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనను ఈ నెల 19న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్రెడ్డి చేతులమీదగా ప్రారంభమవుతుంది. 300కుపైగా స్టాళ్లతో డిసెంబరు 29 దాకా రోజూ మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది. కాగా ఈ 38వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రాంగణానికి లోకకవి అందెశ్రీ పేరు పెట్టారు.
ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకు బుక్ ఫెయిర్లో సందర్శకులకు ప్రవేశం ఉంటుంది. గతేడాది 10 లక్షల మంది సందర్శించగా.. ఈసారి సుమారు 12 నుంచి 15 లక్షల మంది వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా మొత్తం 365 స్టాల్స్ను ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలకు ప్రవేశ రుసుము రూ.10 కాగా.. విద్యార్థులకు, వారితో వచ్చే ఉపాధ్యాయులకు ఐడీ కార్డులు చూపిస్తే ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.

### పుస్తక ఆవిష్కరణలకు ప్రత్యేక వేదిక
సాహిత్య చర్చలు, పుస్తక ఆవిష్కరణల కోసం ప్రత్యేక వేదికలను సిద్ధం చేశారు. ప్రధాన వేదికకు అనిశెట్టి రజిత పేరును, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు కొంపల్లి వెంకట్ గౌడ్ పేరును పెట్టారు. ఈ పది రోజుల్లో సుమారు 50 కొత్త పుస్తకాలు ఈ వేదికల మీద నుంచి ఆవిష్కరించనున్నారు. ప్రముఖ రచయితలతో ముఖాముఖి కార్యక్రమాలు, వారిని ప్రభావితం చేసిన పుస్తకాలపై చర్చలు పాఠకులకు కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి.

### 14వ శతాబ్ధం నుంచే..
పుస్తక ప్రదర్శన అనేది కొత్తదేమి కాదు. తొలిసారి14వ శతాబ్దంలోనే పుస్తక ప్రదర్శన ఏర్పాటైంది. జర్మనీలో 'ఫ్రాంక్ఫర్ట్ బుక్ ఫెయిర్'ను 1462లో మొదటిసారి నిర్వహించినట్టు పలు శాస్త్రీయ ఆధారలున్నాయి. ఈ బుక్ఫెయిర్కు ప్రపంచంలోనే 'అతి పెద్ద పుస్తక ప్రదర్శన'గా గుర్తింపు వచ్చింది. నేటికి ఈ ప్రదర్శన సాగుతోంది. ఎక్కువమంది ఎగ్జిబిటర్లు పాల్గొనే పుస్తక ప్రదర్శన కూడా ఇదే. ఏటా అక్టోబర్ నెలలో దీన్ని నిర్వహిస్తారు. గూటెన్బర్గ్ ఆధునిక బుక్ ప్రింటింగ్ను కనుగొన్న తరువాత 1462లో మొదటిసారి బుక్ ఫెయిర్ను నిర్వహించారు. తరువాత 1949లో ఆధునిక విభాగం ప్రారంభమయింది. అప్పటి నుంచి ఏటా బుక్ ఫెయిర్ను నిర్వహిస్తున్నారు. సుమారు వంద దేశాలకు చెందిన 7వేల ఎగ్జిబిటర్లు, లక్షా 70వేల మంది ఇండస్ట్రీ ప్రొఫెషనల్స్ ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొంటున్నారు. ప్రపంచ నలుమూలల నుంచి 3 లక్షల మంది పుస్తక ప్రియులు ఈ ప్రదర్శనను సందర్శిస్తున్నారు. వచ్చే ఏడాది 2026 బుక్ ఫెయిర్ అక్టోబర్ 7 నుంచి 11 వరకు జరుగుతుంది.

### ఢిల్లీలో పురాతన పుస్తక ప్రదర్శన
ఇక మనదేశంలో రెండో పురాతన పుస్తక ప్రదర్శనగా 'న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్'కు గుర్తింపు ఉంది. 1972లో మొదటిసారి 200 మంది ఎగ్జిబిటర్లతో ఈ పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ప్రస్తుతం 'నేషనల్ బుక్ ట్రస్ట్' ఏటా న్యూఢిల్లీలోని బుక్ ఫెయిర్ను నిర్వహిస్తోంది. ఈ పుస్తక ప్రదర్శనకు ప్రపంచంలోనే అతి పెద్ద ఇంగ్లీష్ లాంగ్వేజ్ బుక్ ఫెయిర్గా ప్రత్యేక గుర్తింపు ఉండటం గమనార్హం. యూకే, అర్జెంటీనా, స్పెయిన్, ఫ్రాన్స్, టర్కీ వంటి పదుల సంఖ్యలో దేశాలు, వెయ్యికి పైగా పబ్లిషర్లు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. 2026లో జనవరి 10 నుంచి 18 వరకు పుస్తక ప్రదర్శన జరగనుంది.

### అద్భుత ప్రదర్శనగా నిలిచేలా...
హైదరాబాద్ బుక్ ఫెయిర్ గత 38 ఏళ్లుగా పుస్తకప్రదర్శన నిర్వహిస్తోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం ప్రచురణకర్తలకు, సందర్శకులకు సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తూ తన లక్ష్యసాధనలో ముందుకు పోతుంది. గత సంవత్సరం 350 కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేయగా 12 లక్షల మంది సందర్శకులు పాల్గొన్నారు. ఈ సారి అంతకు మించి వస్తారని ఆశీస్తున్నారు. బుక్ ఫెయిర్ నిర్వహణ, పుస్తకాల లభ్యత, అందుబాటులో లేని ధరలే కాకుండా పెరుగుతున్న నగర విస్తీర్ణం కూడా సందర్శకుల తాకిడికి కారణంగా చెప్పవచ్చు. సామాజిక, ఆధ్యాత్మిక, నాస్తిక, అభ్యుదయ, విప్లవ, కాల్పానిక, సినిమా, శృంగార, శాస్త్ర సాంకేతిక, వ్యక్తిత్వ వికాస, విజ్ఞాన, విద్యా సంబంధ, విభిన్న సాహిత్య సాంస్కృతిక మొదలగు అన్ని రకాల వివిధ భాషల పుస్తకాలు ఈ ప్రదర్వనలో లభిస్తుంటాయి.

### పలువురి జ్ఞాపకార్థం
కాగా ఈసారి పుస్తక ప్రదర్శనలో పలువురు దివంగత కవులు, రచయితలను తలచుకునేందుకు వీలుగా ఆయా విభాగాలకు వారి పేర్లు పెట్టినట్లు బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు కవి యాకూబ్ తెలిపారు. ప్రధాన వేదికకు అనిశెట్టి రజిత పేరు, పుస్తకావిష్కరణ వేదికకు కొంపెల్లి వెంకట్ గౌడ్, రచయితల స్టాళ్లకు సాహిత్య విమర్శకుడు ఆచార్య ఎస్వీ రామారావు, మీడియా స్టాళ్లకు జర్నలిస్టు స్వేచ్ఛా వొటార్కర్ పేర్లు పెడుతున్నట్లు వివరించారు. ఈ ఏడాది నుంచి పరిమిత సంఖ్యలోనే రిమైండర్(సెకండ్ హ్యాండ్) పుస్తకాల స్టాళ్లకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు.

### బాలోత్సవ్
కాగా పుస్తక ప్రదర్శనలో ప్రతి రోజు రెండు నుండి ఐదు గంటల వరకు 'బాలోత్సవం' కార్యక్రమం ప్రతిరోజు ఉంటుంది. బాల బాలికలకు సాహిత్య సాంస్కృతిక రంగాలపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. విద్యార్థుల్లోని ఆసక్తిని గ్రహించి వారి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు బాలసాహితీవేత్తలు ఈ కార్యక్రమం ద్వారా కృషి చేస్తుంటారు. తదుపరి ఐదు నుంచి ఆరు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 6 నుంచి 7 గంటల వరకు పుస్తక ప్రదర్శనకు విచ్చేసిన ప్రముఖులు పుస్తకాలతో, హైదరాబాద్ బుక్ ఫెయిర్తో వారికి ఉన్న అనుబంధాన్ని సందర్శకులతో పంచుకునే కార్యక్రమం ఉంటుంది.



## సందర్శకుల్ని ఆకట్టుకునేలా స్టాల్స్
ఈసారి సందర్శకులను ఆకట్టుకోవడానికి ప్రధాన వేదిక ఎదురుగా చార్మినార్ మోడల్ సెల్ఫీ స్పాట్ను ఏర్పాటు చేశారు. పుస్తక పఠనంతో పాటు తెలంగాణ రుచులను ఆస్వాదించేందుకు నాణ్యమైన ఆహారంతో ఫుడ్ కోర్టులను సిద్ధం చేశారు. పిల్లల కోసం 'కిడ్స్ ప్లే ఏరియా', తల్లిదండ్రులు కూర్చోవడానికి సిట్టింగ్ గ్యాలరీలు కూడా ఉన్నాయి. కేవలం పుస్తకాలే కాకుండా.. ప్రతిరోజూ మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు బాలోత్సవ్ పేరుతో చిన్నారుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేటి తరం ఎదుర్కొంటున్న సమస్యలైన డ్రగ్స్ నివారణ, మొబైల్ ఫోన్ అతిగా వాడటం వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా స్కిట్స్ ప్రదర్శించనున్నారు. 38 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ హైదరాబాద్ బుక్ ఫెయిర్ను జయప్రదం చేయాలని, సాహితీ ప్రియులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

### నచ్చిన పుస్తకంపై చర్చ
ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 9 గంటల వరకు 'పుస్తక స్ఫూర్తి' కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, దర్శకులు, విమర్శకులు, గాయకులు, గ్రంథపాలకులు, చిత్రకారులు, సినీ, పత్రిక, ప్రచురణ రంగానికి చెందిన వారిని ఎంపిక చేసుకొని పుస్తకం వారిని ఏ విధంగా ప్రభావితం చేసింది, వారికి ఏ పుస్తకం ఎందుకు నచ్చింది %–% అనే అంశాలపై సందర్శకులతో పంచుకుంటారు. ఈ సంవత్సరం కూడా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పుస్తకంతో వారికున్న స్నేహాన్ని సందర్శకులతో పంచుకుంటారు.

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో – 93916 18181**




## 17 రాష్ట్రాల నుంచి 13 భాషల్లో పుస్తకాలు
దాదాపు 17 రాష్ట్రాల నుంచి 13 భాషల్లో పుస్తకాల లభ్యం అవుతాయని తెలిపారు. పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్ జాతీయ స్థాయిలో వచ్చిన పుస్తకాలపై ప్రత్యేక సెషన్, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిపై ప్రత్యేక సెషన్ ఉంటుందని తెలిపారు. సాహిత్య రంగానికి విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను కమిటీ చర్చించి విజ్ఞాపణల తరువాత నిర్ణయించింది. అనిశెట్టి రజిత, కొంపల్లి వెంకట్ గౌడ్ పేర్లతో వేదికలు ఏర్పాటు చేశారు. మీడియా పాయింట్ (జర్నలిస్ట్ స్టాల్స్) లతో పాటుగా పబ్లిక్ టాయిలెట్ సౌకర్యాలు కూడా పెంచినట్లు నిర్వాహకులు తెలిపారు.



# పల్లె నుంచి ఐపీఎల్‌కి విశాల్



ఒకప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లోని పల్లె వీధుల్లో, సరిగా లేని మైదానాల్లో క్రికెట్ ఆడిన విశాల్ నిషాద్, ఇప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో తన ప్రతిభను ప్రదర్శించనున్నాడు. సాధారణ కుటుంబానికి చెందిన 21 ఏళ్ల విశాల్‌ను ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు రూ. 30 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది. లీగ్‌లో అతడి ఎంపిక అతని కుటుంబానికే కాకుండా, యావత్ గ్రామానికి కూడా అపారమైన ఆనందాన్ని తెచ్చింది. ఒక చిన్న గ్రామం నుండి ఐపీఎల్ వరకు అతని ప్రయాణం ఒక సినిమా కథకు ఏ మాత్రం తీసిపోదు.విశాల్ జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖోరబార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగల్ అయోధ్య ప్రసాద్ గ్రామానికి చెందినవాడు. అతని తండ్రి ఉమేష్ కుమార్ నిషాద్ ఒక మేస్త్రీ, అతని తల్లి సునీత గృహిణి.విశాల్‌ను ఈ స్థాయికి తీసుకురావడానికి ఉమేష్ కుమార్ చాలా కష్టపడ్డాడు. విశాల్ చిన్నతనంలో గ్రామ పొలాల్లో క్రికెట్ ఆడేవాడని, తన పనుల్లో కూడా సహాయం చేసేవాడని ఆయన చెప్పారు. "గత నాలుగు సంవత్సరాలుగా విశాల్ చేసిన కృషి అతనికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. అతని స్నేహితులు, పొరుగువారి ప్రోత్సాహం మరియు అతని కోచ్ నిస్వార్థమైన, ఉచిత శిక్షణ వల్లే ఇది సాధ్యమైంది" అని ఉమేష్ అన్నారు.విశాల్ విజయంలో కోచ్ పాత్ర కోచ్ కళ్యాణ్ సింగ్ నగరంలోని ఒక పబ్లిక్ స్కూల్ క్రికెట్ అకాడమీలో ఉచితంగా శిక్షణ ఇచ్చేవారు, అదే విధంగా విశాల్‌కు కూడా ఉచిత శిక్షణ అందించారు. ఎడమచేతి వాటం స్పిన్నర్ అయిన విశాల్, అక్కడ తన బౌలింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, అంతర్జాతీయ క్రికెటర్ల వికెట్లు తీయాలని కలలు కనేవాడని ఉమేష్ చెప్పారు."మాజీ అండర్-19 ఆటగాడైన కళ్యాణ్, తన స్థాయిలో శిక్షణ ఇచ్చిన తర్వాత, మెరుగైన శిక్షణ కోసం విశాల్‌ను కాన్పూర్‌కు పంపాడు. కాన్పూర్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందిన తర్వాత, విశాల్ యూపీ టీ20 ప్రీమియర్ లీగ్‌లో భాగమయ్యాడు" అని అతని తండ్రి చెప్పారు.విశాల్ తన తల్లిదండ్రుల నలుగురు పిల్లలలో చిన్నవాడు. అతనికి ఇద్దరు అన్నలు మరియు ఒక సోదరి ఉన్నారు.

'దేవుడు మాకు ప్రతిఫలం ఇచ్చాడు': విశాల్ తల్లి విశాల్ తల్లి సునీతా దేవి మాట్లాడుతూ, తన కొడుకు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నానని, అతనికి పాలు, పెరుగు మరియు తాను కొనగలిగినవన్నీ తినిపించానని చెప్పారు. "విశాల్ మాంసాహారాన్ని ఇష్టపడతాడు. "మా పేదరికం ఉన్నప్పటికీ, అతని విజయం ద్వారా మాకు ఇంతటి అపారమైన ఆనందాన్ని ప్రసాదించడం దేవుడిచ్చిన గొప్ప వరం," అని ఆమె అన్నారు. అతనితో కలిసి క్రికెట్ ఆడిన స్నేహితుడు బలిరామ్, విశాల్ విజయం పట్ల తాను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పాడు. "విశాల్ బాగా ఆడినప్పుడు, మేము అతన్ని ప్రోత్సహించేవాళ్ళం. విశాల్ భారత క్రికెట్ జట్టుకు ఆడితే మేము మరింత సంతోషిస్తాము. పేదరికంలో జీవిస్తున్నప్పటికీ, విశాల్ తల్లిదండ్రులు దానిని అతనికి అడ్డురానివ్వకుండా పూర్తి మద్దతు ఇచ్చారు," అని అతను చెప్పాడు.యూపీ టీ20లో అద్భుత ప్రదర్శన విశాల్ కోచ్ కళ్యాణ్ ప్రకారం, అతను ఇటీవల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ తరపున ఆడి, నితీష్ రానాతో సహా నాలుగు మ్యాచ్‌లలో ఎనిమిది వికెట్లు తీశాడు. "విశాల్ అద్భుతమైన బౌలింగ్ నిపుణుల దృష్టిని ఆకర్షించింది. అప్పటి నుండి, అతను త్వరలోనే ఐపీఎల్ జట్టులో భాగమవుతాడని అనిపించింది," అని అతను చెప్పాడు.విశాల్‌కు సోషల్ మీడియాలో కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు, అతనికి 9,000 కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. పంజాబ్ కింగ్స్‌కు ఎంపికైనందుకు తన సంతోషాన్ని తన సోషల్ మీడియా ఖాతాలలో పంచుకున్నాడు మరియు ఆ ఫ్రాంచైజీకి ధన్యవాదాలు కూడా తెలిపాడు.

# యాషెస్‌లో ఆసీస్ దండయాత్ర

యాషెస్ మూడో టెస్టులో ఇంగ్లండ్పై ఆస్ట్రేలియా రెండోరోజూ ఆధిపత్యం కొనసాగించింది. అడిలైడ్ వేదికగా గురువారం ఆట పూర్తయ్యే సరికి.. ఇంగ్లండ్ ఎనిమిది వికెట్ల నష్టానికి కేవలం 213 పరుగులే చేసింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్ కంటే ఇంకా 158 పరుగులు వెనుకబడింది. ఆసీస్ బౌలర్ల ధాటికి ఇంగ్లిష్ జట్టు బ్యాటర్లు పెవిలియన్కు వరుస కట్టారు. ఓపెనర్లు జాక్ క్రాలీ (9), బెన్ డకెట్ (29) నిరాశపరచగా.. ఓలీ పోప్ (3), జో రూట్ (19) కూడా విఫలం అయ్యారు. ఇలాంటి దశలో హ్యారీ బ్రూక్ (45), కెప్టెన్ బెన్ స్టోక్స్ (45 నాటౌట్) మెరుగైన ఆటతో జట్టు పరువు కాపాడే ప్రయత్నం చేశారు. మిగిలిన వారిలో జేమీ స్మిత్ 22 పరుగులు చేయగా.. విల్ జాక్స్ (6), బ్రైడన్ కార్స్ (0) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆఖర్లో టెయిలెండర్ జోఫ్రా ఆర్చర్ 30 పరుగులతో అజేయంగా నిలవడంతో.. స్కోరు 200 అయినా దాటగలిగింది.ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లతో చెలరేగగా.. స్కాట్ బోలాండ్ రెండు, నాథన్ లియోన్ రెండు, కామెరాన్ గ్రీన్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

స్టార్క్ అర్ధ శతకం ఇదిలా ఉంటే.. అంతకు ముందు 326/8తో రెండో రోజు ఆట మొదలుపెట్టిన ఆసీస్ 371 పరుగులకు ఆలౌట్ అయింది. టెయిలెండర్ మిచెల్ స్టార్క్ అర్ధ శతకం(54)తో అదరగొట్టడంతో కంగారూలకు ఈ మేర స్కోరు సాధ్యమైంది.ఇంగ్లండ్ బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారిన స్టార్క్ వరుస విరామాల్లో ఫోర్లు బాదుతూ యాభై పరుగుల మార్కు అందుకున్నాడు. అయితే, అతడిని నిలువరించేందుకు ఇంగ్లండ్ సారథి స్టోక్స్ తన వ్యూహాలన్నీ అమలు చేసి విఫలమయ్యాడు. ఈ క్రమంలోనే తమ జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పై అసహనం ప్రదర్శించాడు.ఇందుకు ఆర్చర్ తన ఆటతోనే సమాధానం ఇచ్చాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో 86వ ఓవర్లో బంతితో రంగంలో దిగిన ఆర్చర్.. స్టార్క్‌ను అద్భుత రీతిలో బౌల్డ్ చేశాడు. దెబ్బకు లెగ్ స్టంప్ కూడా ఎగిరిపోయింది.

చెంప చెళ్లుమనిపించేలా రిప్లై!

ఈ క్రమంలో ఆర్చర్ను సహచరులు అభినందిస్తుండగా.. స్టోక్స్ మాత్రం.. "నువ్వు ప్రతిసారి ఫీల్డింగ్ ప్లేస్మెంట్ల గురించి ఫిర్యాదు చేయకు. సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌల్ చేయి" అని చెప్పినట్లుగా




ఉంది. ఈ విషయమై ఇద్దరి మధ్య వాగ్వాదం ముదిరే వేళ సహచరులు వారిని విడదీశారు. ఈ నేపథ్యంలో ఆర్చర్.. "నాకే సలహా ఇస్తున్నాడు చూడు" అన్నట్లుగా ఇచ్చిన ఎక్స్ప్రెషన్ వైరల్గా మారింది. కాగా ఈ మ్యాచ్లో ఆర్చర్లో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేయడం విశేషం. కాగా స్టోక్స్- ఆర్చర్ వాగ్వాదం గురించి కామెంటేటర్, ఆసీస్ దిగ్గజ కెప్టెన్ రిక్కీ పాంటింగ్ స్పందిస్తూ.."ఇది మరింత ముదిరే అవకాశం లేకపోలేదు. స్టోక్స్ నేరుగా అతడి దగ్గరికి వెళ్లి క్లాస్ తీసుకున్నాడు. అయితే, ఇందుకు ఆర్చర్ చెంప మీద కొట్టినట్లుగా వికెట్తో సమాధానం ఇచ్చాడు" అని పాంటింగ్ పేర్కొన్నాడు. కాగా సొంతగడ్డపై ఇంగ్లండ్తో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్లో ఆసీస్ 2-0తో ఆధిక్యంలో ఉంది. రెండు మ్యాచ్లలోనూ అద్భుత ప్రదర్శనతో పేసర్ స్టార్క్ 'ప్లేయర్ ఆఫ్‌ది విశేషం.

# హకీమి ఫిట్‌నెస్‌పై ఉత్కంఠ



ఈ వారం రబాత్ లో అచ్రాఫ్ హకీమి సోషల్ మీడియా చిత్రం ప్రతి మొరాకో ఫుట్బాల్ మద్దతుదారుడిని సంతోషపరిచింది, ఆదివారం నుండి 2025 ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ ఆఫ్కాన్కు ఆతిథ్యం ఇవ్వడానికి రాజ్యం సిద్ధమవుతుండగా. 27 ఏళ్ల పారిస్ సెయింట్-జర్మైన్ స్టార్ సన్ గ్లాసెస్, ఎరుపు, తెలుపు మరియు నలుపు స్వెటర్, బ్యాగీ బ్లూ జీన్స్ మరియు డార్క్ సూడ్ స్నీకర్లను ధరించాడు. అయితే, అతను ధరించనిది చాలా ముఖ్యమైనది. గత నెలలో మొరాకోలో ఆఫ్రికన్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నప్పుడు అతని ఎడమ పాదం మీద సర్జికల్ బూట్ పోయింది. ఈ వారం 2025 %ఖీ×ఖీూ% బెస్ట్ %శ×%లో చేర్చబడిన హకీమి, నవంబర్లో పారిస్లో బేయర్న్ మ్యూనిచ్తో జరిగిన %ఖజుఖీూ% ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్లో లూయిస్ డియాజ్ చేసిన నిర్లక్ష్యపు టాకిల్కు బాధితుడు. డయాజ్ రెడ్ కార్డ్ పొందినప్పటికీ, హకీమి ఎడమ చీలమండ బెణుకుతో మైదానం విడిచాడు, అతను ఆఫ్కాన్కి అందుబాటులో ఉంటాడా లేదా అనే సందేహాన్ని వెంటనే వ్యక్తం చేశాడు.రాబాట్లో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆఫ్రికన్ ఫుట్బాల్ (%జూఖీ%) వేడుక సందర్భంగా తన అవార్డును తీసుకోవడానికి అతను చాలా కష్టపడి వెళ్ళినప్పుడు, గాయం యొక్క తీవ్రత స్పష్టంగా కనిపించింది.ప్రపంచంలోని అత్యుత్తమ రైట్-బ్యాక్లలో ఒకరిగా పరిగణించబడుతున్న అతను, ఐదు దశాబ్దాల నిరీక్షణను ముగించి రెండవసారి ఆఫ్కాన్ ట్రోఫీని ఎత్తివేసే మొరాకో ప్రణాళికలలో కీలక వ్యక్తి.కానీ అతను అట్లాస్ లయన్స్ యొక్క ఎరుపు మరియు ఆకుపచ్చ రంగులను ఎప్పుడు ధరించగలడనే దానిపై అనిశ్చితి ఉంది, ఇది ఖతార్లో 2022 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్కు చేరుకున్నప్పటి నుండి ఆఫ్రికాలో నంబర్ 1 స్థానంలో ఉంది.హకీమి %ఖూ+% నుండి ఒక వైద్యుడు మరియు ఫిజియోథెరపిస్ట్తో మొరాకోకు చేరుకున్నట్లు సమాచారం మరియు అతని పునరావాసం కొనసాగిస్తోంది. ఈ వారం చివరిలో అతను శిక్షణ ప్రారంభించగలడని ఆశ ఉంది.2021లో పారిస్కు వెళ్లే ముందు రియల్ మాడ్రిడ్, బోరుస్సియా డార్ట్మండ్ మరియు ఇంటర్ మిలన్లతో పనిచేసిన ఒక స్టార్ తిరిగి వచ్చే తేదీ గురించి అంతులేని ఊహాగానాలు ఉన్నాయి.తన కెప్టెన్తో ఎలాంటి రిస్క్ తీసుకోవాలనుకోవడం లేదని మొరాకో కోచ్ వాలిద్ రెగ్రాగుయ్ అన్నారు, దీని వల్ల మూడు మ్యాచ్ల గ్రూప్ దశకు దూరమయ్యే అవకాశం ఉంది.ఆదివారం జరిగే ప్రారంభ మ్యాచ్లో ఆతిథ్య జట్టు కొమొరోస్తో, డిసెంబర్ 26న మాలితో, మూడు రోజుల తర్వాత జాంబియాతో తలపడుతుంది. అన్ని మ్యాచ్లు రబాత్లోని 68,000 సీట్ల ప్రిన్స్ మౌలే అబ్దెల్లా స్టేడియంలో జరుగుతాయి.- అత్యంత ముప్పు మాలి జట్టు అత్యంత ముప్పుగా మారే అవకాశం ఉంది, కానీ మొరాకో మొదటి రెండు జట్లలో స్థానం పొందించకపోవడాన్ని మరియు నాకౌట్ దశకు స్వయంచాలకంగా అర్హత సాధించకపోవడాన్ని ఊహించడం కష్టం.జనవరి 3 నుండి నాలుగు రోజుల పాటు 16వ రౌండ్ జరగనుంది మరియు అప్పుడే మాడ్రిడ్లో జన్మించిన హకీమి అందుబాటులో ఉంటాడని మొరాకో ఆశిస్తుంది."అతను మా నాయకుడు, మా కెప్టెన్" అని ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్కు చేరుకున్న ఆఫ్రికన్ జట్టుకు మొదటి కోచ్ రెగ్రాగుయ్ అన్నారు.మొరాకో తిరుగులేని ఆఫ్రికన్ పవర్హౌస్, కానీ 1976లో ఇథియోపియాలో జరిగిన ఎనిమిది జట్ల టోర్నమెంట్ను గెలిచినప్పటి నుండి వారి ఆఫ్కాన్ రికార్డు ఆకట్టుకోలేనిది.అడిస్ అబాబాలో ఆ విజయం తర్వాత, వారు ఒకే ఒక్క ఫైనల్కు చేరుకున్నారు, 2024లో ఆతిథ్య ట్యునీషియా చేతిలో 2-1 తేడాతో రెగ్రాగుయ్ కుడి-వెనుక జట్టుతో ఓడిపోయారు.వారు గత సంవత్సరం ఖతార్ ప్రదర్శనతో టైటిల్ ఫేవరెట్లుగా ఐవరీ కోస్ట్కు చేరుకున్నారు, కానీ చివరి-16 మ్యాచ్లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయారు.అయితే, మొరాకో ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్లో ఉంది, వరుసగా 18 పోటీ మరియు స్నేహపూర్వక మ్యాచ్లను గెలిచి ఆఫ్కాన్ లోకి అడుగుపెట్టింది.2026 ప్రపంచ కప్ క్వాలిఫైయర్లో కాంగో బ్రాజావిల్లెను ఓడించడం ద్వారా వారు అక్టోబర్లో మునుపటి రికార్డు హోల్డర్లు అయిన స్పెయిన్ను అధిగమించారు మరియు అప్పటి నుండి ఆఫ్కాన్వార్మప్ మ్యాచ్లలో మొజాంబిక్ మరియు ఉగాండాను ఓడించారు.మొరాకో మద్దతుదారులు ఖండంలో అత్యంత మక్కువ మరియు పక్షపాతంతో ఉన్నవారిలో ఉన్నారు మరియు అట్లాస్ లయన్స్ మళ్లీ టైటిల్ ఫేవరెట్లుగా ఎందుకు ఉన్నారో అర్థం చేసుకోవడం సులభం.కానీ ఆతిథ్య జట్టుగా ఉండటం ప్రీమియర్ ఆఫ్రికన్ ఫుట్బాల్ టోర్నమెంట్లో విజయానికి హామీ ఇవ్వదు, ఇది 1957లో కేవలం మూడు జట్లతో ప్రారంభమైంది మరియు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా టీవీ ప్రేక్షకులతో 24 దేశాల ప్రదర్శనగా ఉంది.2000 నుండి 13 ఆఫ్కాన్టోర్నమెంట్లు జరిగాయి మరియు కేవలం మూడు ఆతిథ్య జట్టులు - ట్యునీషియా, 2006లో ఈజిప్ట్ మరియు గత సంవత్సరం ఐవరీ కోస్ట్ - టైటిల్ను కైవసం చేసుకున్నాయి.హకీమి ఫిట్గా ఉండి అట్లాస్ లయన్స్ను యుద్ధానికి నడిపిస్తే ఈ శతాబ్దంలో మొరాకో నాల్గవ విజయవంతమైన హోస్ట్గా మారే అవకాశాలు బాగా పెరుగుతాయి.

# త్యాగాల ఫలితం కార్తీక్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఎంతో మంది ప్రతిభావంతులైన క్రికెటర్లను వెలుగులోకి తెచ్చింది. క్యాష్ రిచ్ లీగ్లోని ఫ్రాంచైజీలు తమ జట్లను పటిష్ట పరచుకునే క్రమంలో మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి.. ఒక రకంగా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశాయి. ఐపీఎల్-2026 మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అలాంటి నిర్ణయమే తీసుకుంది. రూ. 14.20 కోట్లు అన్క్యాప్డ్ ఆటగాళ్లు అయిన కార్తిక్ శర్మ , ప్రశాంత్ వీర్ లపై చెరో రూ. 14.20 కోట్లు కుమ్మరించి మరీ కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ప్రపంచంలోని టాప్ టీ20 లీగ్లో వీరిద్దరు నయా సెన్సేషన్లుగా నిలిచారు. ఇద్దరిదీ మధ్య తరగతి కుటుంబమే. తల్లిదండ్రుల త్యాగాలతోనే ఆటగాళ్లుగా ఎదిగిన కార్తిక్, ప్రశాంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన అన్క్యాప్డ్ ప్లేయర్లుగా చరిత్ర సృష్టించారు.వీరిద్దరిలో కార్తిక్ శర్మ కుటుంబం ఒకానొక దశలో దయనీయ పరిస్థితులు ఎదుర్కొంది. ఈ విషయాన్ని అతడి కుటుంబమే స్వయంగా కు తెలిపింది. పందొమ్మిదేళ్ల కార్తిక్ స్వస్థలం రాజస్తాన్లోని భరత్పూర్. అతడి తల్లిదండ్రులు మనోజ్ శర్మ, రాధ. వారిది సాధారణ మధ్యతరగతి కుటుంబం.అయితే, కుమారుడిని క్రికెటర్ చేయాలన్నది కార్తిక్ తల్లిదండ్రుల కల. ముఖ్యంగా అతడి తల్లి రాధ కొడుకు ఏదో ఒకరోజు కచ్చితంగా ఆటగాడిగా ఎదుగుతాడని బలంగా నమ్మేవారు. అందుకోసం భర్తతో కలిసి ఆమె ఎన్నో త్యాగాలు చేశారు. ఈ విషయం గురించి కార్తిక్ తండ్రి మనోజ్ శర్మ మాటల్లోనే..నగలు, ప్లాట్లు, పొలం అమ్మేశారు "మా ఆదాయం అంతంతమాత్రమే. అయితే, నా భార్య రాధకు మాత్రం ఓ కల ఉండేది. ఎట్టిపరిస్థితుల్లోనైనా కార్తిక్ను క్రికెటర్ చేయాలని ఆమె అంటూ ఉండేది. ఎంత ఖర్చు అయినా పర్లేదు.. మా కుమారుడు క్రికెటర్ అయితే చాలు అనుకునేది.కార్తిక్ శిక్షణ కోసం మేము మాకున్న చిన్నపాటి ప్లాట్లు, బరేనా గ్రామంలో మాకున్న పొలం అమ్మేశాము. రాధ తన నగలు కూడా అమ్మేసింది. మా జీవితాల్లో అదొక అత్యంత కఠినమైన దశ. అయితే, ఆర్థిక ఇబ్బందుల ప్రభావం కార్తిక్పై పడకుండా మేము చూసుకున్నాము.గ్వాలియర్లో టోర్నమెంట్ ఆడేందుకు కార్తిక్ను నేను అక్కడికి తీసుకువెళ్లాను. నాలుగైదు మ్యాచ్లలోనే జట్టు ఇంటిబాట పడుతుందని అనుకున్నాము. అయితే, కార్తిక్ ప్రదర్శన కారణంగా జట్టు ఫైనల్ చేరింది. అయితే, ఆ మ్యాచ్ అయ్యేంత వరకు గ్వాలియర్లోనే ఉండేందుకు మా దగ్గర సరిపడా డబ్బు లేదు.ఖాళీ కడుపుతోనే అప్పుడు మేము ఓ నైట్ షెల్టర్లో ఉన్నాము. తినడానికి ఏమీ లేదు. ఖాళీ కడుపుతోనే ఆరోజు నిద్రపోయాము. తర్వాత ఫైనల్లో మ్యాచ్ గెలిచిన తర్వాత కార్తిక్కు వచ్చిన ప్రైజ్మనీతోనే మేము తిరిగి ఇంటికి చేరుకోగలిగాము" అని తాము పడిన కష్టాలను గుర్తు చేసుకున్నారు.అదే విధంగా.. "రెండున్నరేళ్ల వయసులోనే నా కుమారుడు బ్యాట్తో బంతిని బాది రెండు ఫొటోఫ్రేములను పగులగొట్టాడు. అది మాకెంతో ప్రత్యేకం. ఆరోజే మేము తన భవిష్యత్తు గురించి ఓ అంచనాకు వచ్చేశాము. నిజానికి క్రికెటర్ కావాలని నేనూ కలగన్నాను. అయితే, నా కోరిక తీరలేదు. నా కుమారుడి రూపంలో ఇప్పుడు ఆ కల నెరవేరింది" అని మనోజ్ శర్మ తెలిపారు.చదువునూ కొనసాగిస్తా కాగా దేశీ క్రికెట్లో సత్తా చాటిన వికెట్ కీపర్ బ్యాటర్ కార్తిక్ శర్మ కోసం వేలంలో గట్టి పోటీ ఎదురైనా చెన్నై మాత్రం అతడిని వదల్లేదు. భారీ ధరకు అతడిని సొంతం చేసుకుంది. పన్నెండో తరగతి పూర్తి చేసిన కార్తిక్.. క్రికెట్తో పాటు చదువునూ కొనసాగిస్తానని చెబుతున్నాడు. ఇక కార్తిక్ పెద్ద తమ్ముడు చదువుపైనే ఎక్కువగా దృష్టి పెట్టగా.. చిన్న తమ్ముడు మాత్రం క్రికెట్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు.సంకల్పం బలంగా ఉంటే.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని చేరవచ్చని ఇప్పటికే ఎంతో మంది యువ క్రీడాకారులు నిరూపించారు. ఇప్పుడీ జాబితాలో కార్తిక్ శర్మ కూడా చేరాడు. తల్లిదండ్రుల త్యాగాలకు ప్రతిఫలంగా.. టీమిండియా అరంగేట్రానికి బాటలు వేసే ఐపీఎల్కు అతడు సెలక్ట్ అయ్యాడు. చెన్నై వంటి చాంపియన్ జట్టు అతడిని ఏరికోరి కొనుక్కోవడం అతడి ప్రతిభకు నిదర్శనం.

# భారత్‌కు మళ్లీ వస్తా: మెస్సీ



భారత్లో ఫుట్బాల్కు ఉజ్వల భవిష్యత్తు ఉందని అర్జెంటీనా ఫుట్బాల్ దిగ్గజం లయోనల్ మెస్సీ అన్నాడు. 'మీ ఆదరణ, మీరు పంచిన ప్రేమాభిమానాలను నాతోపాటు తీసుకెళ్తున్నా. మ్యాచ్ ఆడేందుకైనా... మరో కార్యక్రమానికైనా ఇంకోసారి భారత్కు రావాలని గట్టిగా కోరుకుంటున్నాను. కచ్చితంగా తిరిగి వచ్చే ఆలోచనైతే నాకుంది' అని మెస్సీ అన్నాడు. తను సందర్శించిన ప్రాంతాల్ని, కలుసుకున్న భారత దిగ్గజాలతో ఉన్న ఒక నిమిషం నిడివిగల వీడియోను మెస్సీ తన సోషల్ మీడియా అకౌంట్లో పంచుకున్నాడు. ఈ వీడియోలో భారత ప్రముఖ క్రీడాకారులు, సినీ స్టార్లు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తదితరులెందరో ఉన్నారు. కానీ... హైదరాబాద్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలతో ఉన్న ఫుటేజీ మాత్రం క్షణమైనా కనిపించలేదు. భారత్లో తన ఐదు రోజుల పర్యటన అద్భుతంగా సాగిందన్నాడు. బుధవారం ముంబై నుంచే మయామికి బయలుదేరాడు. 38 ఏళ్ల అర్జెంటీనా స్ట్రయికర్ తన మయామి క్లబ్ జట్టు సహచరులు స్వారెజ్, రోడ్రిగో డి పాల్లతో కలిసి 13, 14, 15 తేదీల్లో మూడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చాడు. అయితే మరో రెండు రోజులు పొడిగించాడు. భారత్లోని వివిధ రంగాల ప్రముఖులను, క్రికెట్, ఫుట్బాల్, సినీ స్టార్లను కలుసుకున్నాడు. ముంబైలో సచిన్, మెస్సీల భేటీ వాంఖడే మైదానానికే వన్నె తెచ్చింది. బాలీవుడ్ స్టార్లు షారుక్ ఖాన్, కరీనా కపూర్, భారత ఫుట్బాల్ మాజీ కెప్టెన్ సునీల్ ఛెత్రి తదితరులు మెస్సీని కలిసిన వారిలో ఉన్నారు. మంగళవారం దేశీ కార్పోరేట్ సంస్థ రిలయన్స్ యాజమాన్యం వంతారాలో అచ్చెరువొందే సదుపాయాలతో ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షిత ప్రాంతాన్ని సందర్శించాడు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ... మెస్సీకి ఆత్మీయ స్వాగతం పలికి ఆతిథ్యమిచ్చాడు.

ప్రముఖ క్రీడా ఉపకరణాల సంస్థ అడిడాస్ నిర్వహించిన ఫొటో షూట్లోనూ పాల్గొన్నాడు. ఈ ఫొటో షూట్లో మెస్సీతోపాటు తెలంగాణ స్టార్ బాక్సర్, ప్రపంచ మాజీ చాంపియన్ నిఖత్ జరీన్, క్రికెటర్లు కుల్దీప్ యాదవ్, రేణుక సింగ్, పారాథ్లెట్స్ నిశాద్ కుమార్, సుమింత్ అంటిల్ పాల్గొన్నారు.

# సాత్విక్ చిరాగ్ శుభారంభం




బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ ప్రతిష్టాత్మక వరల్డ్ టూర్ ఫైనల్స్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) జోడీ శుభారంభం చేసింది. బుధవారం మొదలైన ఈ టోర్నీలో ప్రపంచ ర్యాంకింగ్స్లో టాప్-8లో ఉన్న వాళ్లమాత్రమే పాల్గొనేందుకు అర్హులు. పురుషుల సింగిల్స్, డబుల్స్, మహిళల సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో మ్యాచ్లను లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. భారత్ నుంచి పురుషుల డబుల్స్లో సాత్విక్-చిరాగ్ ద్వయం మాత్రమే ఈ టోర్నీకి అర్హత సాధించింది. గ్రూప్ 'బి' తొలి లీగ్ మ్యాచ్లో ప్రపంచ మూడో ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 12-21, 22-20, 21-14తో ప్రపంచ ఐదో ర్యాంక్ జోడీ లియాంగ్ వె కెంగ్-వాంగ్ చాంగ్ (చైనా)పై విజయం సాధించింది. గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో రజత పతకం గెలిచిన లియాంగ్-వాంగ్ చాంగ్ ద్వయం ఈ మ్యాచ్లో తొలి గేమ్ను అలవోకగా నెగ్గింది.అయితే రెండో గేమ్లో భారత జోడీ పుంజుకుంది. 18-12తో ఆధిక్యంలోకి వెళ్లింది.

# సూర్య సినిమా

## "రాజా సాబ్" నుంచి 'సహన సహన..' సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "రాజా సాబ్" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లోని ఓ మాల్ లో ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్ రెబల్ ఫ్యాన్స్, ప్రేక్షకుల సందడి మధ్య గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ – "రాజా సాబ్" మూవీలో సాంగ్స్ సూపర్బ్‌గా వచ్చాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు బ్యూటిఫుల్ మెలొడీ సాంగ్ సహన సహన మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఇంకా రెండు సాంగ్స్ కూడా అదిరిపోతాయి. ముగ్గురు హీరోయిన్స్ కాంబినేషన్‌లో ప్రభాస్ చేసిన సాంగ్, ఆ పాటలో ఆయన చేసిన డ్యాన్సులు అదిరిపోతాయి. జనవరి 8న "రాజా సాబ్" ప్రీమియర్స్‌లో మనమంతా కలుద్దాం. మా మూవీకి మీ సపోర్ట్ ఇలాగే అందిస్తూ ఉండండి. అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ – ప్రభాస్ అభిమానులకు నేనొక స్పెషల్ న్యూస్ షేర్ చేయాలనుకుంటున్నా. "రాజా సాబ్" రిలీజ్ డేట్‌ను త్వరలో అనౌన్స్ చేస్తాం. అలాగే హైదరాబాద్‌లోని పబ్లిక్ గ్రౌండ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నాం. ప్రభాస్ మూవీ రేంజ్‌ను "రాజా సాబ్"తో చూడబోతున్నారు. మీరంతా కోరుకున్నట్లే జనవరి 8న ప్రీమియర్స్ లో కలుద్దాం అన్నారు.

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ TFTDDA ప్రెసిడెంట్‌గా శ్రీమతి. వి. వి. సుమలతా దేవి

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ TFTDDA ప్రెసిడెంట్‌గా ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శ్రీమతి, వి. వి. సుమలతా దేవి ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం యాదవ్, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ .. "ఈ యూనియన్‌కు మొట్టమొదటి సారిగా మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికవ్వడం ఆనందంగా ఉంది. సుమలత విజయం యూనియన్‌కు కొత్త రూపుని తీసుకు వస్తుందని నమ్ముతున్నాను. జానీ మాస్టర్ దేశ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకున్నారు. చిన్న స్థాయి నుంచి ఎంతో ఎత్తుకు ఎదిగిన జానీ మాస్టర్, ఆయన సతీమణి సుమలత మీద నమ్మకంతో వారిని ఎన్నుకున్నారు. మా ఫ్యామిలీని తమ ఫ్యామిలీగా చూసుకునే సినీ కార్మికులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. నేను ఈ యూనియన్‌కు ఎప్పుడూ అండగా ఉంటాను" అని అన్నారు.



## డైరెక్టర్ బుచ్చిబాబు సానా చేతులమీదుగా బ్యాడ్ గాళ్స్



ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, మొయిన్, రోహన్ సూర్య ముఖ్య తారాగణంతో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ చిత్రం క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. అయితే రామ్ చరణ్ పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చి బాబు సానా ఈ చిత్రం యొక్క టీజర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా... పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చి బాబు సానా మాట్లాడుతూ "ఈ బ్యాడ్ గాళ్స్ చిత్ర కథ నాకు మున్నా గారు చెప్పారు, కథ చాలా బాగుంది. క్లైమాక్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. దర్శకుడు సుకుమార్ గారి దగ్గర నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నప్పుడు మున్నా సుకుమార్ దగ్గరకు వచ్చేవాడు, సుకుమార్ గారికి తాను రాసుకున్న కథలు చెప్పి ఆయనతో ఓకే చేయించుకునేవారు. మున్నా డైరెక్టర్ అయిపోతున్నాడు మనం కూడా డైరెక్టర్ అవ్వాలి అనుకునేవాడిని. ఉప్పెన చిత్రంలో 'నీ కన్ను నీలి సముద్రం' పాట ఎంత హిట్ అయిందో దానికి డబుల్ హిట్ అయింది 'నీలి నీలి ఆకాశం' పాట. సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి కూడా అద్భుతమైన పాటలు ఇచ్చారు. 'మనం' సినిమా పాటల కి నేను పెద్ద ఫ్యాన్ ని. ఈ చిత్రంలో రేణు దేశాయ్ గారు ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నారు. రేణు దేశాయ్ ఈ సినిమా ఒప్పుకున్నారు అంటే సినిమా ఎంత బాగుంటుందో తెలుస్తుంది.

## వాయిదా పడ్డ "సఃకుటుంబానాం"

హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందిం చగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాం క్ మలి చేశారు.



ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. అయితే డిసెంబర్ 19వ తేదీన అనగా రేపు ప్రేక్షకుల ముందుకు రానున్న "సఃకుటుంబానాం" చిత్రం కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్ర విడుదల వాయిదా వేయడం జరిగింది.

## ఒక డిఫరెంట్ డార్క్ కామెడీ "గుర్రం పాపిరెడ్డి"



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబో తోంది. ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరోయిన్ ఫరియా అబ్దుల్లా.

– "గుర్రం పాపిరెడ్డి" సినిమాలో నేను సౌధామిని అనే క్యారెక్టర్ లో నటిస్తున్నాను. సౌధామిని నర్సుగా పనిచేస్తుంటుంది. డాక్టర్ చదువుకోవాలని అనుకుంటుంది. ఈ క్రమంలో గుర్రం పాపిరెడ్డి పరిచయమై తన కథంతా మార్చేస్తాడు. ఆయన గ్యాంగ్‌తో కలిసి సౌధామిని ఒక దోపిడీలో భాగం కావాల్సివస్తుంది. తెలివైన వారు, తెలివి తక్కువ వారి మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. నేను తెలివైన వారిలో ఉన్నానా, లేక తెలివి తక్కువ వారిలో ఉన్నానా అనేది సినిమాలో చూడాలి. బ్రహ్మానందంగారు జడ్జి క్యారెక్టర్ లో నటించారు. ఆయన ముందు మేము కోర్టులో ఉంటాం. డిఫరెంట్ గెటప్స్‌లో కోర్టుకు వెళ్తాం. వరుసగా ఎంటర్ టైనింగ్ మూవీస్‌లోనే నటించే అవకాశాలు వస్తున్నాయి. ఈ జానర్ సినిమాలంటే నాకు ఇష్టం. అందుకే వాటిని రిజెక్ట్ చేయ కుండా నటిస్తున్నా. నాకు ఇంటెన్స్ క్యారెక్టర్స్ కూడా చేయాలని ఉంది. భగవంతుడు అనే మూవీలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నా. ఆ సినిమా షూటింగ్ ప్రస్తుతం హోల్డ్ లో ఉంది. ఆ సినిమాలో విలేజ్ గర్ల్ గా డిఫరెంట్ గా కనిపిస్తా.

– "గుర్రం పాపిరెడ్డి" సినిమాలో వైవిధ్యమైన గెటప్స్‌లో కనిపిస్తా. సమ్మర్ లో ఆ గెటప్స్‌తో షూటింగ్ చేశాం. మేకప్‌తో రెడీ అయ్యేందుకు చాలా టైమ్ పట్టేది. అయితే యాక్టర్స్‌కు ఇలా విభిన్న మైన మేకోవర్స్‌లో కనిపించే అవకాశం తక్కువసార్లు వస్తుంది. జాతిరత్నాలు సినిమాలోని చిట్టి పాత్రతో సౌధామినిని పోల్చలేం. రెండూ వేర్వేరు తరహా పాత్రలు. చిట్టి అమాయకురాలు, కానీ సౌధామిని ఇంటెలిజెంట్‌గా ఉంటుంది. నాకు ఫ్యూచర్ లో డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. కాబట్టి ఈ సినిమా సెట్ లో టైమ్ దొరికినప్పుడు కొత్త కాన్సెప్ట్ స్క్రిప్ట్, క్యారెక్టర్స్ ఆలోచిం చేదాన్ని. నరేష్ అగస్త్య కూడా రైటర్ కాబట్టి అతనూ నా స్క్రిప్ట్ తయారీలో సపోర్ట్ చేసేవాడు.

– ఈ మూవీకి కొత్త ప్రొడ్యూసర్స్ అయినా ఎంతో ప్యాషనేట్‌గా మూవీ చేశారు. మా యాక్టర్స్ అందరినీ కో ఆర్డినేట్ చేసుకుంటూ సినిమాకు ఏం కావాలో అవన్నీ సమకూర్చారు. సినిమాను కూడా ప్రచారం, డిస్ట్రిబ్యూషన్ పరంగా ఆడియెన్స్ కు బాగా రీచ్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం నేనొక స్పెషల్ ప్రమోషనల్ సాంగ్ చేశాను. ఆ పాటను రిలీజ్ చేస్తున్నాం. మ్యూజిక్ డైరెక్టర్ కృష్ణ సౌరభ్ మంచి పాటల్ని, బీజీఎం అందించారు. నేను ప్రమోషనల్ సాంగ్ కోసం ఆయన స్టూడియోకు వెళ్లాను. ప్యాషనేట్ టెక్నీషియన్ తాను.

– ఈ చిత్రంలో బ్రహ్మానందం గారితో నాకు కాంబినేషన్ సీన్స్ లేవుగానీ ఒక పెద్ద యాక్షన్ సీక్వెన్స్‌లో యోగి బాబు గారితో కలిసి చేశాం. నరేష్ అగస్త్యతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయన మంచి కోస్టార్. స్క్రిప్ట్ విన్నప్పుడే "గుర్రం పాపిరెడ్డి" సినిమాలోని ఫన్, ఎంటర్ టైన్ మెంట్ ఎలా ఉంటుందో ఊహించగలిగాను. మా డైరెక్టర్ అంతే బాగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు. డైరెక్టర్ మురళీ మనోహర్ విదేశాల్లో చదువుకున్నారు, వర్క్ చేశారు.

## ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో 'డెకాయిట్'



వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న అడివిశేష్ తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'డెకాయిట్'తో అలరించబోతున్నారు. షానియల్ డియో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ లవ్, యాక్షన్ డ్రామాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. శేష్ పుట్టినరోజు సందర్భంగా నిన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేసిన తర్వాత, మేకర్స్ అద్భుతమైన టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ లవ్ స్టొరీ, రూత్ లెస్ జర్నీ, ఒక పెద్ద లక్ష్యంతో నడిచే హీరోని ప్రజెంట్ చేస్తోంది. ప్రేమ, దోపిడీ ఈ రెండు ప్రధాన అంశాల చుట్టూ కథనం అద్భుతంగా వుంది. మొదటిసారిగా మాస్-ఓరియెంటెడ్ పాత్రలో కనిపించిన అడివి శేష్ అదరగొట్టారు. క్యారెక్టర్ మల్టీ షేడ్స్‌తో ఆకట్టుకుంది. శేష్ రగ్గడ్ అవతార్‌లో కనిపించిన తీరు అదిరిపోయింది. మదనపల్లె యాసలో మాట్లాడిన తీరు ఆకట్టుకుంది. మృణాల్ ఠాకూర్ పాత్ర శేష్ పాత్రలతో పాటు ప్రయాణిస్తుంది, అమాయకత్వం, ఎమోషన్ మధ్య ఊగిసలాడుతూ కథనానికి డెప్త్‌ని జోడిస్తుంది. టీజర్ అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, సునీల్‌లను కీలక పాత్రలలో పరిచయం చేస్తుంది. అడివిశేష్ మాట్లాడుతూ.. టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశి స్తున్నాను. ట్విట్టర్లో చాలా కాలంగా చదువుతున్నాను. కుర్రాడు ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అని అంటున్నారు. ఇక్కడే ఉన్నాను. ఈ సినిమానే చేస్తు న్నాను. ఈ సినిమా విషయంలో మేము చాలా ప్రౌడ్‌గా ఉన్నాము. ఇది చాలా బిగ్ ఫిలిం.రెండు భాషల్లో తీశాం.ఇది ప్రాపర్ తెలుగు, హిందీ సినిమా. ఒక తెలుగోడు ఒక హిందీ వోడు కలిసి చేసిన సినిమా. నేను షానియల్ కలిసి రాశాము. తను నా బెస్ట్ ఫ్రెండ్. మేమిద్దరం యూఎస్‌లో పెరిగాం. తను మన కల్చర్ అర్థం చేసుకొని నేను తన కల్చర్ అర్థం చేసుకుని ఒక హైబ్రిడ్ సినిమా చేశాం. తను టెక్నికల్ ఒక అమెరికన్ స్టైల్ లో తీశాడు. అనురాగ్ సార్ లాంటి వరల్డ్ క్లాసు ఫిలిం మేకర్‌తో పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. ఆయన మాకు ఎంతో మంచి గైడెన్స్ ఇచ్చారు. నిజంగా అది మా అదృష్టం.

## 'జిన్' మంచి వినోదాత్మక చిత్రం

సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్‌ల మీద నిఖిల్ ఎం. గౌడ నిర్మాతగా చిన్మయ్ రామ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జిన్'. ఈ మూవీలో అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాష్ తుమినాద్, రవి భట్, సంగీత వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రం డిసెంబర్ 19న భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్లు అందరినీ మెప్పించాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో దర్శకుడు చిన్మయ్ రామ్ మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏం చెప్పారంటే.. మాది కర్ణాటక. కన్నడ ఇండస్ట్రీలో నేను 17 ఏళ్ల నుంచి ఉన్నాను. ఇప్పటికే నేను కన్నడ భాషలో రెండు చిత్రాలు తీశాను. తెలుగులో 'జిన్' నా మొదటి చిత్రం. 'జిన్'తో తెలుగులో నా ప్రయాణం ప్రారంభం అవుతుండటం ఆనందంగా ఉంది. పర్వేజ్ సింబా నాకు మంచి మిత్రుడు. పర్వేజ్‌తో కలిసి నేను ఓ మూవీని ప్రారంభించాను. కానీ కొన్ని కారణాల వల్ల ఆ చిత్రం ఆగిపోయింది. ఆ తరువాత పర్వేజ్ తన కలలో వచ్చిన ఈ 'జిన్' కథ గురించి చెప్పాడు. అలా ఈ 'జిన్' జర్నీ ప్రారంభమైంది. మా ఫ్రెండ్స్ గ్యాంగ్‌కు సంబంధించిన వ్యక్తికి మా నిర్మాత నిఖిల్ గారు పరిచయం. అలా ఆయన వద్దకు ఈ 'జిన్' కథ వెళ్లింది. ఆయనకు కథ చాలా నచ్చింది. డిఫరెంట్‌గా ఉంది.. కొత్త కాన్సెప్ట్‌లా ఉంది అని ఆయన వెంటనే సినిమాను నిర్మించేందుకు ఒప్పుకున్నారు. నిఖిల్ లాంటి నిర్మాత అందరికీ దొరకాలి. ఆయన సినిమా కోసం ప్రాణం పెడతారు. మూవీ బాగా రావాలని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మాకు చాలా సపోర్ట్ చేశారు.



## 'శంబాల'ని థియేటర్‌లో చూస్తేనే సౌండింగ్‌ను ఎంజాయ్ చేస్తారు



వెర్సటైల్ యాక్టర్ ఆది హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'శంబాల'. ఈ మూవీకి యగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా సంగీత దర్శ కుడు శ్రీ చరణ్ పాకాల చిత్ర విశేషాల్ని మీడియాతో పంచుకున్నారు. ఆయన చెప్పిన విశేషాలివే..'శంబాల'లో చాలా థీమ్స్ ఉంటాయి. దర్శకుడు కథ చెప్పిన నెక్స్ట్ డే నుంచి వర్క్ స్టార్ట్ చేశాను. డైరెక్టర్ యుగంధర్‌కి సౌండింగ్ మీద మంచి నాలెడ్జ్ ఉంది. ఆయన డైరెక్షన్ టీం కూడా ఎంతో ప్యాషనేట్‌గా ఉంటుంది. ప్రతీ విషయంలో వారు ఎంతో పర్టి క్యులర్‌గా ఉంటుంది. నేను ఎన్నో థ్రిల్లర్‌కు పని చేశాను. కానీ 'శంబాల' లాంటి సైంటిఫిక్, మైథలాజికల్ థ్రిల్లర్‌కు పని చేయడం కొత్తగా అనిపించింది.

ప్రతీ ఒక్కరి దగ్గర అన్ని రకాల ఇన్‌స్ట్రుమెంట్స్ ఉంటాయి. నేను మాత్రం కొత్తగా, వెరైటీగా సౌండ్‌ను క్రియేట్ చేయాలని చూస్తుంటాను. ఇలాంటి చిత్రాలకు సీట్ ఎడ్జ్‌లో కూర్చో పెట్టాలంటే సౌండ్ మరింత గొప్పగా ఉండాలి. సౌండ్‌తో ఆడియెన్స్‌ని ఎక్కువగా మిస్ లీడ్ చేయాల్సి ఉంటుంది. కథలో భాగంగా వచ్చే నాలుగు పాటలు అద్భుతంగా ఉంటాయి.

నేను చిన్నప్పటి నుంచి మన మైథలాజికల్ స్టోరీస్ వింటూనే పెరిగాను. ఇప్పుడు ఆ జానర్‌లో వచ్చిన కథకు మ్యూజిక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ఈ మూవీ కోసం నేను రకరకాల ఇన్ స్ట్రుమెంట్స్‌ను వాడాను. నేను నా సొంత పని కోసం కొన్ని ఓ పరికరాన్ని కూడా ఈ మూవీ కోసం వాడాను. నిర్మాతలు ఎక్కడా కూడా ఎవ్వరినీ కంగారు పెట్టలేదు. కావాల్సినంత టైం ఇచ్చారు. మంచి అవుట్ పుట్ కోసం వారు కూడా చాలా ఖర్చు పెట్టారు.

## "SVC59" నుంచి డైరెక్టర్స్ నోట్ ప్రోమో రిలీజ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌లో నటిస్తున్న క్రేజీ మూవీ SVC59. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ఈ నెల 22న సాయంత్రం 7.29 నిమిషాలకు రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో తన మదిలో రూపుదిద్దుకున్న హీరో పాత్రను పరిచయం చేశారు డైరెక్టర్ రవికిరణ్ కోలా. 'ఒక మనిషి గురించి ఎప్పటినుంచో ఈ కథ చెప్పాలనుకుంటున్నా, నా జ్ఞాపకాల్లో అతను ఉన్నాడు, చిన్నప్పటి నుంచి అతన్ని చూస్తూ పెరిగా, అతన్ని ఎంత ప్రేమించానో అంతే ద్వేషించాను. అతనిది అందరికీ చెప్పాల్సిన కథ. మీకు కూడా అతన్ని పరిచయం చేస్తాను..' అంటూ రిలీజ్ చేసిన డైరెక్టర్స్ నోట్ ప్రోమో ఆకట్టుకుంటోంది.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044